మహిళ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

31-3-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 58 పేజీలు: 16 వెల: 6.50

పట్టాలు తప్పిన కామాఖ్య ఎక్స్‌ప్రెస్

పుతిన్ లగ్జరీ కారులో భారీ పేలుడు 5లో

# ఎండ మంటల్లో జనం విలవిల



### ఒంటిమిట్ట, కొల్మిపాడు తదితర ప్రాంతాల్లో 42° దాటిన ఉష్ణోగ్రతలు

### 89 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎండలు భయపడేతున్నాయి. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఆదివారం ఉగాదిరోజున జనాన్ని ఎండలు భయపెట్టాయి, అనేక మంది ఎండల దెబ్బకి రక్తపోటు, చక్కెర తగ్గి ఆస్పత్రి పాలవుతున్నారు. గతమూడు రోజుల్లో ప్రకాశం జిల్లా నందనటమార్రెళ్లలో 42.4, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 42.2, కడపజిల్లా ఒంటిమిట్టలో 42.1, కర్నూలులో 41.7, మన్యం జిల్లా సీతంపేటలో 41.4, తిరుపతి జిల్లా రేణిగుంటలో 41.3, చిత్తూరు జిల్లా కొత్తపల్లి, నంద్యాల జిల్లా రుద్రవరంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఇవ్వాళ శీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని 89 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచాయి. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు 208 మండలాల్లో మోస్తరు వడగాడ్పులు వీచాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రేపటికి 230 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఎండ, వడగాల్పుల తీవ్రత కొనసాగింది.

మార్చిలోనే సాధారణ ఉష్ణోగ్రతకు మించి ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక వేసవిలో ఎక్కువగా దాహం వేస్తుంటుంది. ఎన్ని నీళ్ల తాగినా.. దాహం తీరినట్లు అనిపించదు. పైగా శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుంది. ఇలాంటి సమ్యలకు చెక్ పెట్టడం కోసం వేసవిలో చాలా మంది జ్యూసులకు పెద్ద పీట వేస్తారు. ప్రతి రోజు ఏదో ఒక జ్యూసు తాగుతుంటారు. అయితే ఇలా నిత్యం పండ్ల రసాలు సేవించడం ఆరోగ్యానికి మంచిది కాదట. వేసవిలో >>2


# ఇక 'బంగారు కుటుంబాలు'

### రాష్ట్రంలో ఆగస్టు నాటికి పి-4 కార్యక్రమంలో 5 లక్షల మంది

### పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్‌షిప్‌గా పి-4 విధానం

### మంగళగిరికి చెందిన నరసింహ తొలి బంగారు కుటుంబంగా ఎంపిక

### పి-4 లోగోను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్



ఆదివారం పి-4 లోగోను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తదితరులు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది వేళ ఆంధ్రప్రదేశ్‌లో పి4 జీరో పావర్టీ అనే కార్యక్రమానికి శ్రీకారంచుడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పి4 కార్యక్రమాన్ని రాజధాని అమరావతి వేదికగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో కలిసి పి4 లోగోను ఆవిష్కరించారు. అదేవిధంగా స్వర్ణాంధ్రా పి4 ఎట్‌దా రేట్ ఆఫ్ ఏపీ.గౌవ్. ఐనుమెయిల్ ఐడీగాను, 8008944791 ఫోన్ నంబర్‌తో ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్‌నర్‌షిప్‌గా ఈ విధానం ఉండనుంది. తొలి దశలో దాదాపు 20 లక్షల మందికి లబ్ధి చేకూరేలా ప్రణాళికలు రూపొందించారు. వెలగపూడిలోని సచివాలయానికి సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. మార్గదర్శి బంగారు కుటుంబం నినాదంతో పి4 కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంగళగిరికి చెందిన నరసింహ కుటుంబాన్ని తొలి బంగారు కుటుంబంగా, భవన నిర్మాణ కార్మికుడు ఇమ్మాన్యుయెల్ కుటుంబాన్ని రెండో బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాలను సత్కరించి, మార్గదర్శులకు చంద్రబాబు ప్రశంసా పత్రాలు అందించారు. పి4 >>2

# 50 మంది మావోయిస్టుల లొంగుబాటు

### వరస ఎన్ కౌంటర్లు.. లొంగుబాట్లతో సతమతం

### మావోయిస్టు ఉద్యమానికి భారీ నష్టం

**చర్ల,మార్చి 30, ప్రభాతవార్త :** రెండు దశాబ్దాల పాటు బస్తర్ దండకారణ్యాన్ని ఎదురు లేకుండా తమ కనుసన్నల్లో పాలించిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డ పరిస్థితులను ఎదుర్కొంటుంది. వరుస ఎన్ కౌంటర్లు లొంగుబాట్లతో వందల మంది పార్టీ సభ్యులను మీలీషియా సభ్యులను గ్రామ కమిటీలను కొల్పోతుంది. ఇటువంటి పరిస్థితిలో ఉద్యమాన్ని దండకారణ్యం నుండి నడిపించాలా లేక ఇతర ప్రాంతాలకు వలస( సేఫ్‌జోన్) కి కొంతకాలం తలదాచుకోవాలి అన్న ఆలోచనలో మావోయిస్టు పార్టీ ఇన్నట్లు తెలుస్తుంది. వలస వెళ్లడమా ఇక్కడే ఉండి ఉద్యమాన్ని ఎదుర్కోవడమా మావోల దారెదు అన్న ఆలోచన సానుభూతిపరుల్లో అభిమానుల్లో అలోచన రేకెత్తిస్తుంది..

దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమం తగ్గుముఖం పట్టే సంకేతాల మధ్య ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. 50 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి భద్రతా దళాలకు లొంగిపోయిన ఘటన సంచలనం గా మారింది. వీరిలో ప్రధానంగా ఏరియా కమిటీ సభ్యులు పిఎల్‌జిఎ ( పిపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ) పిఎల్‌జిఎ బెటాలియన్ 01, కంపెనీ 02, 07 సభ్యులు.నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన ఎసిఎం స్థాయి నాయకులు ఉన్నారు.లొంగిపోయిన మావోయిస్టులపై 68 లక్షల రివార్డు ఉంది.లొంగుబాటుకు ప్రధాన కారణాలను చూస్తే భద్రతా దళాల ఒత్తిడి ఒకవైపు ,కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు మరో వైపు.అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాలుమావోయిస్టు పార్టీలో విభేదాలు అవిశ్వాసం పెరుగుతున్న కారణాలు ప్రదానంగా మావోయిస్టు పార్టీకి వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.ప్రధానంగా పోలీసులు ఆదివాసిగ్రామాల్లో ప్రజలను చైతన్యపరిస్థితి ప్రోగ్రాంలాంటి నిర్వహిం >>2

## పేదల సొంతింటికల నెరవేర్చడమే లక్ష్యం

### -మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం మచిలీపట్టణం గో సంఘంలో 1700 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు, డాక్యుమెంట్లను మంత్రి >>2

# పేదల సహాయనిధిపై సిఎం ఉగాది తొలిసంతకం

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది రోజు పేదలకు సాయంపై సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా రూ.38 కోట్ల సహాయ నిధి ఫైలుపై సిఎం ఉగాది రోజు తొలి సంతకం చేసారు. 3,456 మంది పేదలకు లబ్ధి కలుగుతుంది. ఇప్పటివరకు సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.281 కోట్లు విడుదలచేసారు. పేదలకు సాయం అందించేందుకు ఉగాది రోజున తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం సహాయ నిధి ఫైలుపై సంతకం చేశామన్నారు. రూ.38 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపారు. దీంతో 3,456 మందిపేదలకు లబ్ధికలుగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 23,418 మంది పేదలకు రూ.281.38 కోట్లను ప్రభుత్వం అందించింది. ఎవ్వరికి వైద్య సాయం అందక ఇబ్బంది పడకూడదని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.



31-3pg2exHMNWJQE.qxd:31-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1





ఆదివారం ఉగాది సందర్భంగా దేవాదాయ సమాచార దర్శినిని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు



హాస్యబ్రహ్మ శంకరనారాయణకు కళారత్న అందిస్తున్న సిఎం చంద్రబాబు

# ప్రపంచంలో తెలుగువారి పాత్ర కీలకం

## ప్రతి ఒక్కరి జీవితంలో ఉగాది కొత్త ఉత్సాహాన్ని నింపాలి

### పలువురు ప్రముఖులకు కళారత్న, ఉగాది పురస్కారాలను ప్రదానం చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్న,చిన్న ఇబ్బందులకు భయపడకండి అన్నింటిని ఆత్మస్థయిర్యంతో ఎదుర్కొందామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సంకల్పం పట్టుదల ఉండే ఏమైనా సాధిస్తామన్నారు. ప్రపంచంలో మనదేశం, భారతీయులు అగ్రస్థానంలో ఉండాలని, అందులో 30శాతానికి పైగా తెలుగువారే ఉండాలని సిఎం చంద్రబాబు ఆకాంక్షించారు. భారతీయులు అగ్రస్థానంలో ఉంటే నాయకత్వం వహించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రులు ఆనం నారాయణరెడ్డి,కందుల దుర్గేష్,కొలుసు పార్థసారథి, సిఎస్ విజయానంద్, ఎంఎల్ఏలు బొండా ఉమామశ్వరరావు, గద్దెరామ్మోనరావు, సృజనాత్మ, సంస్కృతి సంస్థ చైర్మన్ పొడపాటి తేజస్విని, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, కార్యనిర్వహణాధికారి రేగుండ్ల మల్లిఖార్జునరావు,మాజీ మంత్రి ఉండవల్లి శ్రీదేవి, జనసేన ఎంఎల్ఎ అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు కళా ప్రపూర్ణ జీవి పూర్ణచంద్‌లతో కలిసి వెలిగించి సిఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉగాది పచ్చడిని నేతలు స్వీకరించారు. వేడుకల సందర్భంగా పలువురు కళాకారులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పండితులు మాడుగుల నాగఫణిశర్మ పంచాంగ శ్రవణం చేశారు.ఈ ఏడాది చిన్న,చిన్న కష్టాలు వచ్చిన అంత బాగుంటుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం మంచి ఫలితాలు సాధిస్తోందన్నారు.
తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, ప్రతి ఒక్కరి జీవితంలో ఉగాది పండుగ నూతన ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. నాగరికత, సంస్కృతి మరిచిపోతే మన ఉనికిని కోల్పోతామన్న చంద్రబాబు, వర్షాలు పడితే సగం సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమస్యలను అధిగమించే ఆలోచనలు చేస్తూ ముందుకెళ్లాలని సూచించారు.

**మంచి చెబితే ఎవరూ అర్థం చేసుకోరు**

ఏ కార్యాలయానికి వెళ్లకుండానే పనులు జరిగేలా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చామని చంద్రబాబు తెలిపారు.ఆర్థికకష్టాలు ఉన్నా రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టామని, తాను ఏదైనా మంచి చెబితే ఎవరూ అర్థం చేసుకోరని అన్నారు. జాతీయ రహదారులను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నందున బాగున్నాయన్న చంద్రబాబు, సమాజం వల్ల కొందరు ఉన్నతంగా ఎదిగారని తెలిపారు.

రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం కలిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చనే ఆలోచనలతో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడు తోంది. ఈ ఉగాది సందర్భంగా మిమ్మలను కోరుతున్నాను. రాష్ట్రంలోని స్థితిమంతులు, బయటప్రాంతాల్లో స్థిరపడిన శ్రీమంతులు కలిసి తమ జన్మభూమిలో పేద కుటుంబాలకు ఎలా ఉపయోగపడవచ్చు అనేదే పి4 విధానం. స్థానిక అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం, ఊరికి మేలు చేయాలన్న స్ఫూర్తి రగిలించేలా ప్రభుత్వం వారధిలా ఎలా ఉండాలన్నదే దీని ఉద్దేశం. అట్టడుగున ఉన్న ప్రజలకు సంపన్న కుటుంబాల తోడ్పాటే లక్ష్యంగా పి4 కార్యక్రమం సాగనుంది. పేదలకు మద్దతుగా నిలిచేందుగా స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా పి4 వేదికను వినియోగించుకోవచ్చు. ప్రభుత్వ పాత్ర కేవలం ఇరువర్గాలను ఒక వేదికపైకి తీసుకురావడమే. ప్రభుత్వం తరపున ఎవరికీ అదనపు సాయం ఉండదు. ఉన్నతవర్గాల వాళ్లు సాయానికి ముందుకొచ్చేలా వారిలో స్ఫూర్తి నింపటమే ప్రభుత్వ బాధ్యతగా ఉండనుంది. లబ్ధి పొందేవారిని బంగారు కుటుంబంగా, సాయం చేసే వారిని మార్గదర్శిగా పిలవనున్నారు. బంగారు కుటుంబానికి ఎంపికలో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీల్లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పి4కి, ప్రభుత్వ పథకాల అమలుకు ఎలాంటి సంబంధం ఉండదు. 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియో గిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. ఉగాది పండగ రోజున మార్గదర్శి బంగారు కుటుంబం అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు

**పంచాంగ శ్రవణం అవసరం ఎంతో ఉంది**

ఉగాది రోజున పంచాంగ శ్రవణం అవసరం ఎంతో ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. పంచాంగ శ్రవణంలో పండితులు చెప్పే అంశాలు జీవితగమనానికి ప్రణాళికను ఇస్తాయన్నారు. భవిష్యత్తును ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ఆలోచన పెరుగుతుందన్నారు. ముందుగా విద్యార్థులు, కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జ్యోతిని వెలిగించి సిఎం చంద్రబాబు ఉగాది సంబరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని నిర్వాహకులు అతిథులకు అందచేశారు. అనంతరం పండితులు, శతావధాని మాడుగుల నాగఫణిశర్మ పంచాంగ శ్రవణం చేశారు. తదుపరి సిఎం చేతుల మీదుగా టిటిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల విశ్వావసునామ సంవత్సర పంచాగాలను విడుదలచేశారు. అలాగే సాంస్కృతిక శాఖ వార్షిక ఉత్స వాల కేలండర్ ను సీఎం ఆవిష్కరించారు. ఇక చివరగా సాహిత్యం, కళలు, జర్నలిజం, హాస్యావధానం, బాల సాహిత్యం, పద్యం, సాంస్కృతిక సేవలు, మిమిక్రీ, బుర్రకథ, హారికథ, నాటకం, సామాజిక సేవ, సినిమా ఇలా అనేక రంగాల్లో సేవలందించిన ప్రముఖులు 202 మందికి ఈ అవార్డులను ప్రకటించగా వీరిలో 86 మందికి కళారత్న(హంస), 116 మందికి ఉగాది పురష్కారాలు ప్రతి ఒక్కరికీ సిఎం చంద్రబాబు నాయుడు స్వయంగా అందించారు.

# ఎఐ స్టార్టప్‌ను నెలకొల్పి స్ఫూర్తిగా నిలిచావు

### దివ్యాంగ విద్యార్థి రఘునాథరెడ్డిని అభినందించిన మంత్రి లోకేష్

### మంత్రి చొరవతో గతంలో ఎన్ఐటి కాలికట్‌లో సీటు పొందిన విద్యార్థి

### ఇంటర్ ధృవపత్రంలో తప్పును సరిదిద్ది గతంలో 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో గతంలో ఎన్ఐటి కాలికట్‌లో సీటు పొందిన దివ్యాంగ విద్యార్థి సి.రఘునాథరెడ్డి ఎఐ స్టార్టప్‌ను నెలకొల్పి పలువురికి స్ఫూర్తిగా నిలిచాడు. గతేడాది జులైలో దేశవ్యాప్తంగా వివిధ ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందిన దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు సర్టిఫికెట్ అప్‌లోడ్ విషయంలో సమస్య ఎదురైంది. సదరు సమస్యను వాట్సాప్ ద్వారా మంత్రి లోకేష్ దృష్టికి తీసుకురావడంతో మెరుపు వేగంతో స్పందించారు. దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జిఓ విడుదల చేసి 25 మంది విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడారు. దీంతో వారంతా పేరెన్నికగన్న ఐఐటి, ఎన్ఐటి వంటి జాతీయస్థాయి ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం పొందారు. తమకు అండగానిలిచిన మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి చొరవతో విజయవాడకు చెందిన సి.రఘునాథరెడ్డి ఎన్ఐటీ కాలికట్‌లో సీటు పొందాడు. తన ప్రతిభతో ఇటీవల విద్యార్థులో నైపుణ్యం, నెట్ వర్కింగ్ సామర్థ్యాలపెంపునకు ఎన్ఐటి స్టార్టప్ ఇంక్యుబేటర్ ప్రోత్సాహంతో ఎఐ స్టార్టప్‌ను నెలకొల్పాడు. గతంలో మంత్రి లోకేష్ ఇచ్చిన సహకారం, మార్గదర్శకంవల్లే రాణించగలగుతున్నానని రఘునాథరెడ్డి ఎక్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపాడు. రఘునాథరెడ్డి ట్వీట్‌పై స్పందించిన మంత్రి నారాలోకేష్.. మీ ప్రయాణంనిజంగా స్ఫూర్తిదాయకమన్నారు. మీ విజయంలో నేను చిన్న పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఎఐ స్టార్టప్‌ను నెలకొల్పిన రఘునాథరెడ్డిని, బృందాన్ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.



ఆదివారం ఎఐ స్టార్టప్‌ను నెలకొల్పిన దివ్యాంగ విద్యార్థి రఘునాథరెడ్డిని మంత్రి లోకేష్ అభినందిస్తున్న దృశ్యం

# జనం విలవిల

>> జ్యూసుల స్థానంలో ఆరోగ్యానికి మేలు చేసే ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి అంటున్నారు నిపుణులు. జ్యూసులు తాగడం కన్నా పండ్లను నేరుగా తినడమే ఆరోగ్యానికి మంచిది అంటారు నిపుణులు. అందుకు కారణం జ్యూసులు రుచిగా ఉండటం కోసం వాటిల్లో చక్కెర కలుపుతారు. అయితే నిత్యం ఇలా చక్కెర తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు.జ్యూసులకు బదులుగా కొబ్బరి నీరు, నిమ్మరసం, మజ్జిగ, నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయ వంటి పండ్లను తినడం మంచిదని న్యూట్రిషన్లు అంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-03-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల విదియ ఉ.9.12, తదియ తె.5.42
అశ్వని మ.1.46
వర్జ్యం రా.10.19-రా.11.45
దు.ము.12.37-1.26, 2) మ.3.04-3.53
శుభసమయం : ఉ.9.15-10.10
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** ఎంతో సన్నిహితంగా ఉన్నవారు మీకు విరుద్ధంగా మారి మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**మిథునం:** పిల్లల క్షేమం కోసం, మీ భవిష్యత్తు కోసం ఎక్కువ యోచిస్తారు. విదేశీ పర్యటనలు.

**కర్కాటకం:** చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రలాభం.

**కన్య :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన ఒకానొక విషయంలో ఏ నిర్ణయం తెలుసుకోలేని సందిగ్ధావస్థను ఈ రోజు ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** శరీర ఆరోగ్యం గురించి తగిన జాగ్రత్తలు ముందుగానే తీసుకోవలసి వుంటుంది.

**మకరం:** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదాపడకుండా చూడండి. శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** అకాల భోజనం, శారీరక శ్రమ ఈ రోజు అనివార్యం. సోదరుల కలయిక.

**మీనం:** వ్యాపార లావాదేవీలలో ముఖ్యంగా అమ్మకాలలో నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇక 'బంగారు కుటుంబాలు'

>> కార్యక్రమానికి మార్గదర్శులుగా గ్రీన్ కో ఇంజినీరింగ్ ప్రాజెక్ట్ అధినేత అనిల్ కుమార్ చలమలశెట్టి, ఉక్కు పారిశ్రామిక వేత్త సజ్జన్ కుమార్ గోయంకా, మెఘా ఇంజినీరింగ్ అధినేత పివి కృష్ణారెడ్డి ఉండనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి, డిబివి స్వామి, కూటమి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2047 నాటికి మన ప్రజలు ఆదాయంలో వరల్డ్ నంబర్ 1గా నిలుస్తారని అన్నారు. వారిలో 30 శాతం మంది తెలుగువారే ఉండాలనేది తన ఆకాంక్షని తెలిపారు. పి4 ప్రోగ్రాం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం చేపడుతున్నారు. మొదటగా నాలుగు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపడతారు. ఆయా గ్రామాల్లో 5,869 ఫ్యామిలీలకు లబ్ధి చేకూరుతుంది. సంపద అధికంగా ఉన్న ఫ్యామిలీలు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు సపోర్టుగా నిలబడటమే ఈ కార్యక్రమ ఉద్దేశం. ఈ ప్రోగ్రాంలో భాగంగా లబ్ధిదారులను గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న సమాచారంతో పాటు సర్వే, గ్రామసభల ద్వారా గుర్తిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 40 లక్షల ఫ్యామిలీలు దీనికి అర్హులుగా నిలుస్తుందొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో సర్వే చేశారు. ఈ సర్వే ద్వారా అట్టడుగున ఉన్న వారిని గుర్తిస్తారు.
లబ్ధిదారుల ధ్రువీకరణ అనంతరం వారి వివరాలను సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫాంలో ఉంచుతారు. లబ్ధిపొందాల్సిన ఫ్యామిలీలను సాయం చేసే ఫ్యామిలీలతో అనుసంధానించడమే ఈ పీ4 విధానంలో ప్రభుత్వం పాత్ర. నేరుగా సర్కారు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. ఆయా కుటుంబాలు ఇందులో స్వచ్ఛందంగానే పాల్గొనవచ్చు. ఈఏడాది ఆగస్టు నాటికి ఎపిలో మొత్తం 5 లక్షల కుటుంబాలను భాగస్వామి అయ్యేలా అది. కారులు చర్యలు తీసుకుంటున్నారు.
ఈ విధానం ద్వారా అట్టడుగున ఉన్న 20 మందికి మేలు జరుగుతుంది. ప్రభుత్వం, ప్రైవేటుతో పాటు ప్రజలు భాగస్వాములై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుంది. సంపదలో ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 10 మంది అట్టడుగున ఉన్న వారిలో 20 మంది పేదలను దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా ఆర్థిక అసమానతలు రూపుమాపొచ్చని ప్రభుత్వం భావిస్తోందని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు వివరించారు. తెలుగు ప్రజలు ఆత్యస్థయిర్యం పట్టుదల ఉన్నవారిని ఈ సభలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. కొంచెం అండగా ఉంటే కొంతలబ్దిని సాధిస్తారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు దూర దృష్టితో పి4 కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇది సామాజిక బాధ్యత, ఇతరుపట్ల బాధ్యత,మనకు మనం అభివృద్ధి చెందడానికి వేసే అడుగుగా వర్ణించారు. సమాజానికి సాయం చేసేవాళ్లు చాలా మంది ఉన్నారని వారంతా చంద్రబాబు దూరదృష్టితో చేపట్టిన కార్యక్రమానికి అండగా ఉండాలన్నారు. చాలా మంది ధనికులకు ఎలా సేవ చేయాలో తెలియదని, గ్రామాలను దత్తత తీసుకునేందుకు అనేక మంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం కూడా చాలా మందికి తెలియదన్నారు. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా కష్టపడి పని చేస్తారని భారతీయులకు పేరుందని వివరించారు. తమ కంపెనీల్లో సుమారు 4 లక్షల మంది పని చేస్తున్నట్లు తెలిపారు. భయపడకుండా కష్టపడితే అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. పి4 ద్వారా కృష్ణా జిల్లా ప్రజలకు అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని కృష్ణారెడ్డి స్పష్టంచేశారు.



పి4 కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

# పేదల సొంతింటికల నెరవేర్చడమే లక్ష్యం

>> అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని చక్కగా వర్షాలు కురిసి చక్కగా పంటలు పండాలని, ఉపాధి అవకాశాలు బాగా పొందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టే అబివృద్ధి కార్యక్రమాలకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. 201419లో తమ ప్రభుత్వం మునిసిపల్ ప్రాంతాలలో జి ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు మచిలీపట్నం మున్సిపాలిటీలో 6,400 ఇళ్లు మంజూరు అయితే అందులో 4 వేల ఇల్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈలోగా ఆగిపోయాయన్నారు. అందులో 2,300 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. ఈరోజు 1700 మందికి ఇంటి తాళాలతో పాటు డాక్యుమెంట్లు అందజేశామని, ఉగాది పండుగ కానుకగా ఇచ్చామని, ఇదొక శుభదినం అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇంకా 1800 మంది ఇల్లు ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఇంకా డ్రా తీసినవారు 4,200 మంది ఉన్నారని వారికి కూడా ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. గతంలో సెంటు భూమి ఇచ్చిన వారు ఇల్లు నిర్మించుకుంటున్నారని, కొంతమందికి 2 సెంట్లు భూమి ఇవ్వనున్నామని ఒక్కొక్క ఇల్లు 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీలు అయితే అదనంగా 50 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ ,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు గొర్రెపాటి గోపీచంద్ గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిలో ఇక వారి డొనేషన్ పాసు బుక్కులు రద్దు !

### సేంద్రీయ వ్యవసాయ రైతులకిచ్చిన సౌకర్యాలు నిలుపుదల

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నిత్యకల్యాణ చక్రవర్తి గాక భోజనప్రియుడుగా కూడా ఆలయ అర్చకులు చెబుతారు. నిత్యం మూడుపూటలా ఏడుకొండల స్వామికి రుచిగా శుచిగా ఆలయంలోపల పోటులో పరిచారకులు స్వయంగా తయారుచేసే అన్నప్రసాదాలకు వినియోగించే ఆహారపదార్థాలను పూర్తిగా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులనే సేకరించాలని 2021లో అప్పటి రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలకమండలి నిర్ణయించింది. 2019-2020లో ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ వ్యాప్తి చెందడంతో పౌష్టికాహారాన్ని స్వీకరించాలని అప్పట్లోనే కేంద్ర ఆరోగ్యశాఖ సూచించింది. దీంతో ఆ ఏడాది తిరుమల తిరుపతిదేవస్థానం కూడా దేవునికి తయారుచేసి నివేదించే అన్నప్రసాదాలకు పూర్తిగా సేంద్రీయ వ్యవసాయ పంటలను పండించే ఉత్పత్తులను వాడాలని ఆమోదించింది. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించి,సేంద్రీయ ఉత్పత్తులతో తయారు చేసే నిత్య అన్న ప్రసాదాలనురుచిగా శుచిగా వండి నైవేద్యంగా సమర్పించారు. దీనికోసం కొందరు రైతులను అప్పటి టిటిడి అధికారులు,పాలకమండలి ఎంపిక చేశారు. ఎంపిక చేసిన సేంద్రీయ వ్యవసాయం చేసేరైతులకు దాతల పేరున అన్ని ప్రయోజనాలు కల్పించాలని కూడా ఆమోదించారు. అయితే ఈ సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులతో తయారుచేసిన అన్నప్రసాదాలు రుచిగా లేదనే విమర్శలు, అసంతృప్తి భక్తులువ్యక్తంచేశారు. అంతేగాక ఈ అన్నప్రసాదాలు నివేదించిన మూడునాలుగు గంటల తరువాత తినడానికి కూడా బాగుండటం లేదనేది భక్తుల నుండి వినిపించాయి. అయినా అప్పటి టిటిడి అధికారులు దీన్ని పెద్దగా పట్టించుకోలేదు. టిటిడి పథకాలకు, ట్రస్టులకు లక్షలాది రూపాయలు, కోట్ల రూపాయలు విరాళాలుగా ఇచ్చే దాతలకు కల్పించే సదుపాయాలు సేంద్రీయ వ్యవసాయం చేసే టిటిడికి ఉత్పత్తులు సరఫరా చేసిన రైతులు 85మందివరకు దాతలుగా గుర్తించి, దాతల పాసుపుస్తకాలను జారీచేసింది. ఏడాదిలో మూడుసార్లు వెంకన్న విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకునే వెసలుబాటు కల్పించారు. అయితే ఈ వ్యవహారంలో కొందరు సేంద్రీయ వ్యవసాయ రైతులేకాదని, కొందరు ఏకంగా తమకున్న పలుకుబడి ఉపయోగించి అప్పట్లో టిటిడి పాలకమండలిని, అధికారులను ఒప్పించి ఈ పాసుపుస్తకాలు అందుకున్నారు. వీటిని కొందరు దుర్వినియోగం చేశారనేది గత ఏడాది జూన్‌లో ఏర్పాటైన ఎన్‌డిఎ కూటమిలోని ప్రభుత్వం, టిటిడి పాలకమండలి గుర్తించింది. విజిలెన్స్ అధికారులు కూడా దీనిపై విచారణ చేసి టిటిడి నిబంధనలకు విరుద్ధంగా ఈ రైతులకు ప్రయోజనాలు చేకూర్చారని తేల్చారు. దీంతో మూడునాలుగు నెలల క్రిందటే టిటిడిలో దేవునికి తయారుచేసి నివేదించే అన్నప్రసాదాలకు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల సరఫరాను నిలిపివేసింది. ఈ వ్యవహారంపైప్రస్తుత టిటిడి పాలకమండలి దృష్టి సారించింది. ఎవరి ప్రయోజనాల కోసం సేంద్రీయ ఉత్పత్తులను దేవుని ప్రసాదాల తయారీకోసం వినియోగించారు?సరఫరా చేసిన వాళ్లకు, దాతలుగా అవకాశం కల్పించిన ఆ రైతులకు సమకూర్చిన ప్రయోజనాలపై నివేదిక తెప్పించారు. దీంతో వారంరోజుల క్రిందట తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల రైతులకు ఇచ్చిన దాతల పాసుపుస్తకాలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు .అంతేగాక ఆ వ్యవసాయ ఉత్పత్తులను నిలుపుదలచేసినట్లు తెలిపారు.

# మావోయిస్టుల లొంగుబాటు



భద్రతాదళాల వద్ద లొంగిపోయిన మావోయిస్టులు

>> చడమే కాకుండా మావోయిస్టులకు సహకరించొద్దని జనజీవన స్రవంతిలో మావోయిస్టు కలవాలని ఇంటికి వెనుతిరగాలని ప్రచారం రూపొందుకోవడం ప్రధానంగా ఈ లొంగుబాటులకు కారణంగా కనిపిస్తుంది. ఇప్పటి వరకు ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 656 మంది మావోయిస్టులు అరెస్టు కాగా346 మంది లొంగుబాట్లు జరిగాయి.141 ఎదురు కాల్పుల్లో మృతి చెందారు.ఈ ఏడాది 2025 (జనవరిమార్చి) వరకు 153 మంది అరెస్టు 157మంది లొంగిపోయారు. 83 ఎదురు కాల్పుల్లో మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.మావోలొంగుపోయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బస్తర్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ ఇది ప్రభుత్వ పునర్వాస విధానం మరియు భద్రతా దళాల విజయమని చెప్పారు. మావోయిస్టుల లొంగుబాటుతో ఆ ప్రాంతంలో శాంతి నెలకొనటానికి ఇది మంచి సూచన అని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని భవిష్యత్తులో వీరికి మరిన్ని పునరావాస పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. భద్రతా వ్యూహాలు భవిష్యత్ ప్రణాళికలు చూస్తే ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేస్తూ కొత్త పోలీస్ శిబిరాలను ఏర్పాటు చేస్తోంది. మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించేందుకు, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణంపై దృష్టి పెట్టింది.కాగా మావోయిస్టులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఇటీవల మావోయిస్టు పార్టీ ఛత్తీస్గఢ్ కమిటీ కేంద్ర కమిటీ.జగన్ లో పేరుతో వరుస లేఖలు.. అలాగే పోలీసు వాహనాలు ముఖ్యంగా బీజాపూర్ జిల్లా గొర్ల అడవి ప్రాంతంలో పోలీసు వాహనంపై ఐడి దాడి సంచలనంగా మారింది మరోవైపు లేఖలో మైనర్లు సైతం మావోయిస్టు పార్టీ వైపు చూస్తున్నారని. నవరత్నం మావోయిస్టు పార్టీకి అవసరమని అలాగే రిక్రూట్మెంట్లు సంబంధించి.. ముఖ్యంగా ట్రైనింగ్ చేస్తున్న మావోయిస్టుల వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారటం మావోయిస్టు పార్టీ వ్యూహం ఏంటనేది కొంత అనుమానాలు దారి తీస్తుంది అయితే మావోల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచిస్తూ దండకారణ్యంలోకి భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి. భద్రత బలగాలు 2026 మార్చి 30 కల్లా మావోయిస్టు పార్టీ రూపురేఖలు లేకుండా చేస్తామని మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటనతో భద్రత బలగాలు అడవుల్లో భారీగా సోదాలు నిర్వహిస్తున్నాయి..ఐతే ఐదు ఆరువేల మందికి పైగా అడుగడుగున అడవిని జలవబడుతున్నాయి అంటే భద్రతా బలగాలు ఏ రీతిలో మావోయిస్టులపై విరుసుకు పడుతున్నాయంటే అర్థం అవుతుంది.అందుకు ఈ మధ్యకాలంలో జరిగిన వరస ఎన్ కౌంటర్లే ఉదాహరణ. ఏదైనాప్పటికీ వరుస ఎన్కౌంటర్లు వరుస లొంగుబాట్లు వరుస అరెస్టులతో మావోయిస్టు పార్టీకి భారీ నష్టం వాటిల్లుతుందని చెప్పవచ్చు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న తమిళనాడు ప్రభుత్వ బస్సు

### జాతీయ రహదారిపై తృటిలో తప్పిన పెను ప్రమాదం

**తడ, మార్చి 30 ప్రభాతవార్త:** తడ బస్టాండు వద్ద ఆదివారం ఉదయం ఆర్టీసీ బస్సును తమిళనాడు బస్సు వెనుక నుంచి ఢీకొంది. అయితే అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు కనిగిరి నుంచి చెన్నైకి వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దించి నిలిచి ఉండగా, వెనుక నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళ్లే తమిళనాడు ప్రభుత్వ బస్సు ఢీకొంది. ఆర్టీసీ బస్సులో వెనుక వైపు కూర్చున్న ఆరుగురు స్వల్పంగా గాయపడ్డారు. అయితే అక్కడ రెండుబస్సులు చిక్కుకుపోవడంతో చెన్నై వైపు వెళ్లే పలువాహనాలు జాతీయ రహదారిపై నిలిచిపోయాయి. పోలీసులు క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సులను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం ఆర్టీసీ బస్సులోఉన్న ప్రయాణికులను అటు వైపు వెళ్లే మరికొన్ని బస్సుల్లో ఎక్కించి పంపించారు. తమిళనాడు ప్రభుత్వ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ఆర్టీసీబస్సును ఢీకొన్నట్లు కనిగిరి బస్సు డ్రైవర్ లక్ష్మినారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కొండప్పనాయుడు ఆధ్వర్యంలో బస్సులను పోలీసుస్టేషన్‌లో ఉంచి కేసు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారు అక్కడికక్కడే స్థానిక ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు.

31-3Pg3exHMNWJQE.qxd:31-3Pg3exHMNWJQE.qxd 1/1/02 5:48 AM Page 1



# తిరువూరు ఎమ్మెల్యే వివాదాస్పద వైఖరిపై సిఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వివాదాస్పద వైఖరిపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకో కుంటే నిర్ణయం కఠినంగానే తీసుకొండి అంటూ మండిపట్టారు. ఎక్కడ లేని సమస్యలు తిరువూరు లోనే ఎందుకొస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యకర్తల మనోభావాల మేరకే ఎవ రైనా పనిచేయాలని స్పష్టం చేశారు. తిరువూరు ఎంఎల్ఏ వైఖరిపై నియోజకవర్గ టీడీపీ కార్య కర్తలు పలు ఆరోపణలు చేస్తున్నారు. వ్యవహారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్ళింది. ఈ పరిస్థితుల్లో ఆయన వ్యవహారసరళిపై సీఎం ఆగ్రహంతో ఉన్నారు. వివాదాలు పునరావృతం కాకుండా కార్యకర్తల అభీష్టం మేరకు వేరొకరిని ఇంఛార్జిగా పెట్టడం లేదా సమన్వయ కమిటీని ఏర్పాటు చేసే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలిసింది.

**కొలికపూడి తీరుపై సీఎం అసంతృప్తి:** తిరువూరు నియోజకవర్గంలో ప్రతిసారీ ఏదో ఒక వివాదం తలెత్తడంపై సీఎం చంద్రబాబు అస హనం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి పరిస్థితులు, కార్యకర్తలు లేవనెత్తిన అం శాలు, 10 నెలలుగా జరిగిన సంఘటనల్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘు రామ్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని చంద్రబాబుకు వివరించారు.

అన్ని వర్గాల నుంచి విస్తృత స్థాయిలో సమాచారం సేకరించి, కార్య కర్తలతో మాట్లాడి ఓ నిర్ణయానికి రావాలనే ఆలో చనలో సీఎం ఉన్నట్టు తెలుస్తోంది.

# గురుకులాల్లో ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు పొడిగింపు

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల కళాశాలల్లో ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును ప్రభుత్వం పొడిగించిందని కృష్ణా జిల్లా నిమ్మకూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి.మధుసూదన రావు శనివారం తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని నిమ్మకూరు పులిగడ్డ, విజయవాడ, మచిలీప ట్నం, ముసునూరు గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆయా పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు 6,7,8 తరగతుల్లో మిగిలిన ఖాళీల్లో ప్రవేశాలకు గడువు పొడిగించిందన్నారు. ఏపీఆర్ఎస్ సెట్-2025 నిమ్మకూరు, నాగార్జునసాగర్, తాటిపూడి, గుం టూరు, వెంకటగిరి జూనియర్ గురుకుల కళాశా లల్లో ప్రవేశాలకు ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షలకు ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 6వరకు పొడిగించిందన్నారు.

# చంద్రబాబు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు ఎపి హోటల్స్ అసోసియేషన్ల ప్రతినిధులు

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఎక్కడాలేని సదుపాయాలు రాష్ట్రంలోని టూరిజం రంగానికి కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చినట్లు హోటల్స్ అసోసి యేషన్‌ల ప్రతినిధులు వెల్లడించారు. ఆయనతో 10 నిమిషాలు అనుకున్న సమావేశం 40 నిమిషాలు జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. గత 9 నెలలుగా టూరిజం అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషికి దేశంలోని అన్ని హోటల్స్ సంఘాల తరపున కృతజ్ఞతలు. అరకు లోయ, విశాఖపట్నం అభివృద్ధితో పాటు రాష్ట్రానికి అంతర్జాతీయ విమాన సర్వీసులనూ కోరాం, ఏపీకి ఉన్న తీరం పొడవునా 20 నుంచి 25 ప్రాంతాల్లో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉంది. అంతర్జాతీయ సంస్థలన్నింటినీ ఒకే వేదికపై తీసుకొచ్చి దానిపై ఒక నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం గ్రోత్ రేట్‌ను 8 శాతం నుంచి 22 శాతానికి తీసుకెళ్లాలని ఆయన పట్టుదలతో ఉన్నారు. ఫెడరేషన్స్ ఆఫ్ హోటల్స్, రెస్టారెంట్ అసోసియేషన్ సమావేశాన్ని విజయవాడ లేదా విశాఖపట్నంలోని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం నుంచి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టిన శ్యాంరాజు ఆల్ ఇండియా హోటల్ అసో సియేషన్‌కు అధ్యక్షుడు అయినందుకు ఆయన్ను చంద్రబాబు అభినందించారు. రాత్రి 12 గంటల వరకు హోటల్స్ తెరిచే ఉంచుకునే ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు. మిగతా రాష్ట్రాల్లో టూరిజం డెవలప్‌మెంట్ విధానాలను అడిగి తెలుసుకున్నారు అనిఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్వీ స్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా హోటల్స్ అసోసియేషన్ సౌత్ ఇండియా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాం పలు రాష్ట్రాల అసోసియేషన్‌ల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.





ఒంటిమిట్ట సీతారాములకళ్యాణానికి రావాలని సీఎం చంద్రబాబు నాయుడును ఆహ్వానిస్తున్న టిటిడి చైర్మన్, ఈవో, ముస్తాబవుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయం

# ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి రావాలని సిఎంకు ఆహ్వానం

**రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త:** ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్ట శ్రీకోదండ రామాల యం లో జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రావాలని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థా నం ఆహ్వానించింది. ఆదివారం ఉగాది పర్వది నాన ముఖ్యమంత్రిని తిరుమల తిరుపతి దేవస్థా నం చైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలరావు కలిసి ఆహ్వాన పత్రికను, శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 3న "హరిద్రా ఘటనం"తో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్ధంగా రోలు లో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవు తాయి. పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలం బ్రాల తయారీకి ఉపయోగిస్తారు. ఈ నెల4న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఈనెల 11న జరిగే సీతారాముల కల్యాణంకు సంబం ధించిన ఏర్పాట్లపై సీఎంకు వారు వివరించారు.

# చిన్న కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు: మంత్రి పయ్యావుల

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో ఆదివారంఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. ఆర్థిక శాఖ అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు పయ్యావుల భేటీ కీలక ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులపై కసరత్తు చేశామని తెలి పారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మీడి యాతో మాట్లాడారు. బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. రూ. 2 వేల కోట్ల మేర ఏపీ ఆర్థిక శాఖ బిల్లుల చెల్లింపులు చేపట్టనుందని చెప్పారు. సుమారు 17 వేల మందికి ఏపీ ఆర్థిక శాఖ బిల్లులు చెల్లించనుందని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. 9 వేల మంది చిన్న కాంట్రా క్టర్లు, 8 వేల మంది నీరుచెట్టు లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు చేస్తున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న వివిధ బిల్లుల చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. సాధ్యమైనంత మేరకు



ఫిఫో పద్ధతిని పాటిస్తూ చెల్లింపులు జరపాలని మంత్రి పయ్యావుల కేశవ్ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. మొత్తం విడుదల చేస్తున్న బిల్లుల్లో రూ. 2000 కోట్లల్లో 90 శాతం చిన్న కాంట్రాక్టర్లకు.. కేవలం 10 శాతం మాత్రమే పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరపనున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రూ. కోటి లోపు ఉన్న బిల్లులే ప్రాధాన్యంగా చెల్లింపుల ప్రక్రియ జరుగుతోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. నీరుచెట్టు, పాట్ హోల్ ఫ్రీ రోడ్లు, నాబార్డు పనులకు బిల్లుల చెల్లింపులు చేస్తున్నామని ప్రకటించారు. ఇరిగేషన్ మెయింటనెన్స్ బిల్లులతో పాటు పోలవరం ప్రాజెక్టుకూ కొంత మొత్తం బిల్లులను విడుదల చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించాలన్న సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో పని చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులున్నా పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడడానికి బిల్లుల చెల్లింపులు దోహద పడతాయని చెప్పారు. మూడు, నాలుగేళ్ల నుంచి పెండింగులో ఉన్న బిల్లులను చెల్లిస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొ న్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించాలన్న సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో పని చేస్తున్నాం. ఎన్ని ఇబ్బందులున్నా పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పడడానికి బిల్లుల చెల్లింపులు దోహద పడతాయి. మూడునాలుగేళ్ల నుంచి పెండింగులో ఉన్న బిల్లులను చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు.

# కన్నుల పండువగా మల్లన్న రథోత్సవం

## రమావాణీసేవిత రాజరాజేశ్వరి అలంకారం



ఆలయ పురవీధుల్లో ఊరేగిన రథోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 30, ప్రభాతవార్త:** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవముల సంద ర్భంగా నాల్గవవరోజైన ఆదివారం నాడు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించ బడ్డాయి. ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహిం చబడ్డాయి. అదే విధంగా ఉదయం అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుం కుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపిం చబడ్డాయి. ఉగాదిమహోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంకాలం రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి, కార్యక్ర కమాలు జరిపించబడ్డాయి. రథాంగబలిలో వసం తంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరి కాయ లు, కుంభం(అన్నరాశి)సాత్వికబలిగా సమర్పిం చబడ్డాయి. తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల రథం పైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపిం చబడింది.

ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతా యని చెప్పబడుతోంది. కాగా రథోత్స వం సందర్భంగా రథానికి విశేషంగా పుష్పా లంకరణ చేయడం జరిగింది. రథోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేశాల ప్రదర్శన, కేరళ కథాకేళి, తప్పెట చిందు, కర్ణాటక జాంజ్, వీరగాసీ, కోమ్మువాయిద్యం, కన్నడ జాన పదడోలు, నందికోలుసేవ, మొదలైన కార్యక్ర మాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉగాది ఉత్సవాలల్లో చేయబడే శ్రీఅమ్మవారి అలంకా రంలో భాగంగా ఆదివారంనాడు అమ్మవారి ఉత్సవమూర్తికి రమావాణీ సేవిత రాజరాజేశ్వరీ అలంకారం, అలంకారమూర్తికి విశేషపూజలు జరిపించబడ్డాయి. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి పాశం, అంకుశం, పద్మం, చెరుకుగడను ధరించి దర్శనం ఇచ్చారు.

# డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ విభాగంలో న్యూట్రిఫుల్ యాప్‌కు మొదటి బహుమతి

## హర్షం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, భువనేశ్వరిపై ప్రశంసలు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కు చెందిన న్యూట్రిఫుల్ యాప్, ఈ సంవత్సరం జరిగిన స్కోచ్ అవా ర్డులలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందించారు. నారా భువనేశ్వరి న్యూట్రిఫుల్ బృందానికి అభినందనలు అంటూ చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. అందరికీ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిం చడంలో వారు చేస్తున్న కృషి అభినందనీ యమని, వారికి మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలోని ఈ యాప్‌కు 4 లక్షలకు పైగా ఎన్‌రో ల్‌మెంట్‌లు ఉన్నాయని. ఆరోగ్య సంరక్షణ



స్కోచ్ అవార్డు స్వీకరిస్తున్న సంస్థ ప్రతినిధులు

ముఖ్య ఉద్దేశంగా ఇది పనిచేస్తూ, 4 లక్షలకు పైగా ఉచిత సంప్రదింపులు మరియు ఆహార ప్రణాళికలను అందిస్తోందని చంద్రబాబు వివరించారు. అత్యాధునిక ఫుడ్ స్కానర్‌తో సహా తాజా ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తున్న ఈ యాప్‌కు శిక్షణ పొందిన న్యూట్రిషనిస్టుల బృందం మద్దతు ఇస్తోందని వెల్లడించారు. న్యూట్రిఫుల్ యాప్ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో విశేషమైన ముందడుగు వేస్తోందని వివరించారు.

న్యూట్రిఫుల్ యాప్‌కు స్కోచ్ అవార్డు లభించిన నేపథ్యంలో కంగ్రాచ్యులేషన్స్ అమ్మా అంటూ లోకేశ్ తన తల్లి నారా భువనేశ్వరి అభినందనలు తెలిపారు. తన తల్లి నారా భువనేశ్వరి, ఎన్టీఆర్ ట్రస్ట్ ఘనతల పట్ల గర్విస్తున్నానని పేర్కొ న్నారు. సామాజిక సేవలో, ఆరోగ్యకరమైన భవి ష్యత్తును నిర్మించడంలో ఆమెకున్న అచంచల మైన అంకితభావం తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని స్తుందని తెలిపారు. స్కోచ్ అవార్డు లభించడం ఆమె దార్శనికతకు, కృషికి తగిన గుర్తింపు అని లోకేశ్ స్పష్టం చేశారు.







వెండి రథంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు, పుష్పార్చనలందుకుంటున్న అమ్మవారు,హోంమంత్రి అనితకు దుర్గమ్మ ప్రసాదాలందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మ ఆలయంలో వైభవంగా ఉగాది వేడుకలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 30, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఉగాది వేడుకలు ఆదివారం వైభవంగా జరి గాయి. ఉదయం 9 గంటల వరకు స్నపనా భిషేకం తదితర ప్రత్యేక పూజలను దుర్గమ్మ వారికి నివేదించిన పండితులు అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఉదయం 9 గంటలకు భక్తులను దుర్గమ్మవారి దర్శనానికి అనుమతించారు. అనంతరం ఉగాది సందర్భంగా ఆలయంలో భక్తులు ఉగాది ప్రసాదం అందించారు. వేసవి తాపం నుండి రక్షణకు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

**వేడుకగా రథోత్సవం:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం ఉగాది పర్వదినాన వేడుకగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు వన్‌టౌన్ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అను గ్రహించారు. ఇఓ కె రామచంద్రమోహన్ టెం కాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తుల కోలాటాలు, తాళాలు, తప్పెట్లు, భజనలు నడుమ జై దుర్గా నామస్మరణగావిస్తూ రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఆగమోక్తంగా పుష్పార్చన:** దుర్గమ్మవారి ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభమయ్యే వసంత నవరాత్రుల ఉత్స వాలను ఆదివారం ఆగమోక్తంగా ప్రారంభిం చారు. శ్రీ నటరాజ స్వామివార్ల ఆలయం ప్రక్కనే వున్న పూజామండపంలో పుష్పార్చన జరిగింది. దేవస్థానం ఆస్థాన సిద్దాంతి చల్లా శ్రీనివాసశర్మ పంచాంగ శ్రవణం చేస్తూ శ్రీ దుర్గమ్మవారి అనుగ్రహంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా లభిస్తాయని, ధార్మిక కార్యక్రమాలు విస్తృతంగా జరుగు తాయని తెలిపారు.

**సిఎంకు దుర్గమ్మ ప్రసాదం:** దుర్గమ్మ వారి ప్రసాదాలను ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా ఈఓ కె రామచంద్ర మోహన్, ఆలయ అర్చక పండితులు సిఎం చంద్రబాబు నాయు డుకు దుర్గమ్మవారి ప్రసా దాలను అందించారు. వేదపండితులు ఆశీర్వచ నాలందించారు. అలాగే రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు దుర్గమ్మవారి ప్రసాదాలను అందించారు.

# తిరుమల సమాచారం



## కొండపై ఆసక్తిగా షడ్రుచుల సమ్మేళనం

**తిరుమల,మార్చి 30 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ఉగాది పర్వదినాన ఆదివారం సాయంత్రం తిరు మలలోని నాదనీరాజనం వేదికపై కవిసమ్మేళనం వైభవంగా జరిగింది. షడ్రుచుల సమ్మే ళనం, సప్తపర్వత సమ్మేళనంగాసాగింది. కవులు, అవధానులైన సురభి శంకరశర్మ, అన్నాపంతుల జగన్నాధరావు, డాక్టర్ మైలవరపు మురళీకృష్ణ, ఎస్.సాయిప్రసాద్, పొన్నగంటి సూర్యనారా యణ, సురభి బాలరాఘవ సుహ ర్షిణి, చింతా రామకృష్ణరావు తెలుగు భాషవైభవం, మన సం స్కృతిసాంప్రదాయాలు, టిటిడి భక్తులకు చేస్తు న్న సేవలపై పద్యాల రూపంలో వివరించారు.





## శోభాయమానం వెంకన్న ఆలయం

### ఆకట్టుకున్న ఆలయం పరిసరాలు పుష్పాలంకరణలు

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన ఆది వారం ఉదయం హిందూ పుణ్యక్షేత్రం తిరుమల అంతటామరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో ఫల, పుష్ప అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. 8టన్నుల సాంప్రదాయ పుష్పాలు, కట్‌ఫ్లవర్స్ వినియోగించారు. వివిధ రకాల పండ్ల గుత్తు లతో, అపురూపమైన ఉత్తమజాతి పుష్పాలతో ఆలయాన్ని మరింతగా శోభాయమానంగా తీర్చి దిద్దారు. ఆలయం వెలుపల గోల్లమండపం పక్కన పల్లకిలో శయనిస్తున్న శ్రీనివాసుడి ఇరువైపుల గరుత్మంతుడు, హనుమంతుడి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతిని ఆస్వాదిస్తున్న రాధాకృష్ణులు, వేణుగానం చేస్తున్న చిన్నికృష్ణుడు, తోటలో మిత్రులతో కలసి మామిడిపండ్లను ఆర గిస్తున్న చిన్నికృష్ణుడు, బాలశ్రీరాముడు, ఆంజనే యులు రూపాలువిశేషంగా ఆకట్టుకుంటున్నాయి.






## ఉగాది పర్వదినాన శ్రీవారి దర్శనం సంతోషం

**తిరుమల,మార్చి 30 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన శ్రీవేం కటేశ్వరస్వామిని దర్శించుకుంటే ఆనందంగా ఉందని విఐపిలు అన్నారు. శ్రీవారి ఆశీస్సులతో అంతామంచి జరుగుతుందని, ప్రజలు సుఖసం తోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్ధిం చినట్లు ప్రముఖులు తెలిపారు .ఆదివారం ఉద యం ఎంపి వి.రవిచంద్ర, భారతిప్రది ఇరువురు వేర్వేరుగా విచ్చేశారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు.

టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## బంగారువాకిలిలో పంచాంగశ్రవణం

### వేడుకగా ఉగాది ఆస్థానం

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** "విశ్వా వసు"నామ సంవత్సర తెలుగు ఉగాదిపండుగ ఆస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలోని బంగారువాకిలిలో శాస్త్రోక్తంగా జరి గింది. శ్రీవేంకటేశ్వరస్వామిని తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపారు. అనంతరం ఆలయ శుద్ధి చేసి, 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరిపిం చారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఈ వైదిక కార్యక్రమాలు ముగిసిన తరువాత శ్రీవేం కటేశ్వరస్వామి మూలవిరాట్టుకు, ఉత్సవ మూ ర్తులకు ఆగమోక్తంగా నూతన వస్త్రాలను ధరిం పజేశారు. ఆ తరువాత ఆలయంలోపల బంగారువాకిలిలో తిథి, నక్షత్ర, వార, మాస, సంవత్సర రాశి ఫలాల పంచాంగ శ్రవణం జరిగింది. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. దేశవిదేశాలలో తెలుగుప్రజలు ఉగాది పర్వదినం అంతా శుభాలు కలగాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆకాంక్షించారు. ఆలయ ప్రాకారం అంతటా పచ్చటి తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

ఈ వేడుకల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, శెల్వం, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్ కుమార్, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొ న్నారు. ఆదివారం స్వామివారికి జరిగే ఆర్జిత సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్ర హ్మోత్సవం రద్దయ్యాయి.

## తెలుగు ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు: సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే వన్నీ మంచి రోజులనే సానుకూల దృక్పథంతో కొత్త ఏడాదికి స్వాగతిస్తాం కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వెల్లడి తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాదిశుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతు న్నానని ఆయన అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సం స్కృతి సంప్రదాయాలు, కళలు జాతిని సజీవం గా నిలుపుతాయని ఆయన అన్నారు. మన ముంగిటకు వచ్చిన ఉగాది తెలుగువారి వారస త్వపు పండుగ అని కొనియాడారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభా కాంక్షలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల పూజల్లో పాల్గొన్న ఇఓ తదితరులు

# శివయ్య సన్నిధిలో ఉగాది సంబరాలు

**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలుగుసంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పూల సొబగులు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం దేదీప్యమానంగా మారింది. బెంగుళూరుకు చెందిన ప్రత్యేక పూల డెకరేషన్ కళాకారులచే ఆలయంలో ఏర్పాట్లు చేశారు. గత కొన్నేళ్ళుగా దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి స్వస్తి చెప్పారు. ఆలయాల్లో తెలుగుసంవత్సరాదిని ఘనంగా నిర్వహించాలని సంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇఓ డి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో, ప్రత్యేక శ్రద్ధ వహించారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు అనుబంధ ఆలయాల్ని చక్కగా ముస్తాబు చేశారు. నాలుగు మాడావీధుల్లో తెలుగుతనం ఉట్టిపడే విధంగా నిత్యకళ్యాణం పచ్చతోరణంలా తీర్చి దిద్దారు. వీధుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. తెలుగుతనాన్ని ఉట్టిపడే విధంగా తీర్చి దిద్దారు. ఆలయంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్యగోపురం,స్థుపద మండపం, దక్షిణ గోపురం, కంచుగడప వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ముస్తాబులు చేపట్టారు.ఊరంతా మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి తెలుగుసంవత్సరాది సంబరాలకు సంబంధించి చాటి చెప్పారు. ఇక గోపురాలపై విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

ఆలయంలో పూజలు,అభిషేకాలు:

యుగాది సందర్భంగా ఆలయంలో వేకువ జామునుంచే సందడి చోటు చేసుకుంది. స్వామి వారి గర్భాలయం ఎదురుగా బంగారు ధ్వజస్థంభం ఆలయం వద్ద ప్రత్యేకంగా కలశం ఏర్పాటు చేసి పూజలు జరిపించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ సూచన మేరకు అలంకార గురుకుల్ రాజేష్, వరదా గురుకుల్ పర్యవేక్షణలో వేదపండితులు అర్చకులు పూజా కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో స్వామి అమ్మవార్లను సింహాసనం వాహనంలో ప్రతిష్టించి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. కన్నుల పండువగా సాగిన అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆదివారం కావటంతో స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు కూడా అభిషేక సేవల్లో పాల్గొన్నారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన అధికారులు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద యుగాదిపచ్చడి పంపిణిని ఏర్పాటు చేసారు. ఇక సాయంత్రం స్వామి సన్నిధి వద్ద 'పంచాంగ శ్రవణం'కార్యక్రమాలను మారుతీ ప్రసాద్ శర్మ పఠించి వినిపించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఏర్పాట్లను ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు, లోకేష్‌రెడ్డి,ప్రసాద్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, వెంకటముని, హరి యాదవ్, పిఆర్ఓ రవిలు పర్యవేక్షించారు.



పంచాంగం పఠనం చేస్తున్న సత్యనారాయణ శర్మ

# వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి

## పంచాగపఠనంలో సత్యనారాయణశర్మ

**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** 'విశ్వావసు నామ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉంటారని, పంచాంగం చెబుతుందని ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం, పూజలతో సకల దోష పరిహారం సాధ్యమౌతుందని ఆస్థాన వేదపండితులు,సిద్దాంతి బెంగుళూరుకుచెందిన సత్యనారాయణశర్మ అన్నారు.ఆదివారం రాత్రి ఇక్కడి స్వామి సన్నిధి ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మొదటి సారి రూపొందించిన పంచాంగం పఠనాన్ని సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రహ సంచారాన్ని గురించి వివరిస్తూ సమాజంలో వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. ఆదివారం విశ్వావసునామ సంవత్సర పంచాంగాన్ని పఠించారు. స్వామి వారి గర్భగుడి ఎదురుగా ఉన్న బంగారుధ్వజస్థంభం ఎదుట భవిష్యత్తును గురించి వివరించారు. ఈ ఏడాది వర్షాలు గణనీయంగా ఉంటాయని వివరించారు. జనంలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని వివరించారు. ఈ పంచాగం శ్రవణంలో ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓ లోకేష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి విశేషసంఖ్యలో భక్తు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పంచాంగంలో పేర్కొన్నట్లు రాష్ట్ర దేశ రాజకీయాలకు సంబంధించిన అంశాల్ని ప్రస్తావించారు.

# బిసి సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా మూర్తి

**విజయవాడ, మార్చి 30, ప్రభాతవార్త :** ఏపి బిసి సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంవివిఎస్ఎన్ మూర్తిని నియమిస్తూ ఆదివారం మొగల్రాజపురం కుమ్మరి శాలివాహన సంఘ కార్యాలయంలో బిసి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, బిసి సంఘ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి క్రాంతి కుమార్‌లు నియామక పత్రాన్ని అందచేశారు. ఆ క్రమంలో కేసన శంకరరావు మాట్లాడుతూ మొగల్రాజపురానికి చెందిన ఎంవివిఎస్ఎన్ మూర్తి జిల్లా అటవీ శాఖాధికారిగా రిటైర్ అయిన తరువాత కుమ్మరి శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (ఎంబిసి) ఆల్ ఇండియా ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని, 2005 నుండి 2008 వరకు ఏపి అటవీ శాఖ ఉద్యోగ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. అటు ప్రభుత్వం ఇటు ఉద్యోగులు ఎంబిసిల సమస్యల పరిష్కారంలో కీలక భాగస్వామిగా ఉద్యమాలు పోరాటాలు చేసి సమస్యల పరిష్కారాలకు కృషి చేశారన్నారు. జ్యోతిష శాస్త్రంలో డాక్టర్ పట్టా పొందిన మూర్తి బిసి సంక్షేమ సంఘం అభివృద్ధికి, బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో



నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

పాటు బిసి ఉద్యోగ విభాగ నిర్మాణ విస్తృతి కోసం బిసి సమాజ సాధికారతకు ఇకపై తన వంతు కృషి చేస్తారని ఆకాంక్షించారు. అనంతరం మూర్తి మాట్లాడుతూ శాలివాహన సంఘంతో పాటు, ఎంబిసి ఫెడరేషన్‌లోను ఉద్యోగిగా అటవీ శాఖలోను నా పని విధానంతో ఎన్నో మార్పులు తీసుకొచ్చి అన్నింట అభివృద్ధి చూపించానన్నారు. ఆ అనుభవంతో ఆహారహం కృషి చేస్తానని మూర్తి వాగ్దానం చేశారు.

# మాజీ మంత్రి కాకానికి పోలీసుల తాకీదు

**నెల్లూరు క్రైమ్, మార్చి 30, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు పోలీసులు ఆదివారం పోలీస్ విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు అందజేశారు. పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణానికి సంబంధించి తమ విచారణకు సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ డిఎస్పి కార్యాలయంలో హాజరు కావాలంటూ కాకానికి పొదలకూరు సిఐ శివరామకృష్ణారెడ్డి పేరిట ఈ నోటీసులను పొదలకూరు పోలీసులు నెల్లూరు నగరంలోని కాకాణి నివాసంలో అందజేశారు. ఈ నోటీసులు అందజేసే సమయంలో కాకాని నివాసం వద్ద పోలీసులు మోహరించారు. గత రెండు రోజులుగా మాజీ మంత్రిని అరెస్టు చేస్తారనే ఊహాగానాలు నగరంలో వ్యాపిస్తున్న తరుణంలో ఈ నోటీసుల అంశం చర్చనీయాంశమైంది.

# ఇందిరమ్మ ఇంటి పథకానికి కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇళ్లు లేకుండా జీవనం సాగిస్తున్న పేదవాళ్లు ఏ ఒక్కరు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతిపేదవానికి ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తోంది. అంతేకాకుండా ఇందిరమ్మ ఇంటి పథకంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా తగుజాత్రలు తీసుకుంటోంది. ఇప్పటికి ఈ పథకాన్ని జనవరి 26, రిపబ్లిక్‌డే ఉత్సవాలను పురస్కరించుకుని ప్రారంభించింది. అంతేకాకుండా అదేరోజున ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేసుకుని వారికి మంజూరు పత్రాలను అందించింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా పలు ఇళ్ల నిర్మాణాలను ఇప్పటికే బొగ్గు పోసి ప్రారంభించారు. మరికొద్దిరోజుల్లో బేస్‌మెంట్ స్థాయిని పూర్తి చేసుకోబోతున్నాయి. ఇందులో భాగంగా కొద్దిరోజులు క్రితం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హత కలిగిన వారి నుంచి ప్రజాపాలన, గ్రామ సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించింది.

జిల్లాల వారీగా అర్హులను జాబితాను సిద్ధంచేసి మొదటి విడుతలో సోంత జాగా ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చింది. ఇందులో భాగంగా మొదటి విడుతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 72,045 మంది లబ్దిదారులకు ఇండ్లను మంజరు చేశారు. ప్రస్తుతం అర్హుల లిస్టును ప్రకటించిన గ్రామాలను మినహాయించి మిగిలిన అన్ని గ్రామాల్లో అర్హుల ఎంపికపై అధికారులు దృష్టి సారించారు మొదటి విడుతలో ఇండ్లు కుట్టకోవాలనుకునే పేదలకు ప్రాధాన్యం ఇచ్చారు. పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించారు.

అయితే ఇందిరమ్మ ఇళ్ళపథకంలో భాగంగా ఇల్లు నిర్మించుకున్న లబ్దిదారులకు రూ.5 లక్షల ఆర్దిక సాయం అందించనుంది. ఇంటి నిర్మాణానికి ప్రారంభంలో ( ఫౌండేషన్) రూ.1 లక్ష, బేస్‌మెంట్ లెవల్లో రూ.1.25 లక్షలు, ఇతర నిర్మాణాలు పూర్తవుతుంటే రూ.1లక్ష ఇస్తామని లబ్దిదారుల ఖాతాలోనే నేరుగా నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటిచింది. అయితే తాజగా ఇందిరమ్మ పథకాకిని సంబంధించి ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. వాటి ప్రకారమే నిర్మాణాలు జరగాలని సూచించారు.

ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్మాణాలు జరగాలని సూచించారు. లేదంటే బిల్లులు నిలిపివేస్తామని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 26న మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి.. అయితే రాష్ట్రవ్యాప్తంగా 10000 ఇళ్ళ నిర్మాణాలు బేస్‌మెంట్ లెవల్‌కు రాగానే మొదటి దశలో బిల్లులు విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు. అదే విధంగా బిల్లుల చెల్లింపులకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేవని సరిపడా నిధులు సిద్దంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలూ పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వారు చెబుతున్నారు.

**కొత్త మార్గదర్శకాలు ఇవే..**

ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన తర్వాత బేస్‌మెంట్ పనులు ప్రారంభించే ముందు స్థలం ఫోటో తీయాలి.

ఆ ఫోటోను ఇందిరమ్మ యాప్‌లో మొబైల్ ఫోన్ ద్వారా జియోకో ఆర్డినేట్స్‌లో నమోదు చేయాలి.

ఇంటి నిర్మాణ వైశాల్యం 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఉండాలి.

రెండు గదులు, ఒక వంట గది, బాత్‌రూమ్ ఉండేలా ఇంటి నిర్మాణం చేపట్టాలి.

ప్రతి దశలోనూ ఫోటోలు తీసి మొబైల్ ద్వారా ఇందిరమ్మ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి.

వాటి ఆధారంగానే లబ్దిదారులకు చెల్లింపులు ఉంటాయి.

పాత ఇంటిని ఆనుకొని గాని, ఇప్పటికే ఉన్న ఇంటికి అదనపు గదులుగా కానీ, కొంత వరకు కూల్చివేసిన వాటికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మాణం చేయకూడదు.

గతంలో నిర్మాణం ప్రారంభించి కొంత మేరకు నిర్మించిన ఇళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ పథకం మంజూరు చేయవద్దు.

ఇళ్లను కలిపి కట్టుకోవడానికి అనుమతి లేదు.

ఒక కుటుంబంలోని ఒక సభ్యుడికి ఒక ఇల్లు మాత్రమే ఇవ్వాలి.

# 25 ఏజెన్సీలు.. 700 మంది సిబ్బంది




## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో నిరంతరంగా సహాయక చర్యలు

## ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరంగా నిర్విరామంగా కొనసాగుతున్నాయి. కేంద్ర రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాలతో పాటు ప్రైవేటు సంస్థలన్నీ కలిపి 25 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటునట్లు అధికారులు చెబుతున్నారు. మొత్తం 700 మంది సిబ్బంది ఈ ఆపరేషన్ లో నిమగ్నమైనట్లు చెప్పారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తూ.. ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు.

**పండుగవేళ కొనసాగిన సహాయక చర్యలు..**

ఆదివారం ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ఆఫీసులో సహాయక బృందాల ఉన్నత అధికారులతో ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయక బృందాలకు తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ రోజు సహితం కుటుంబాలకు దూరంగా ఉంటూ సహాయక చర్యలలో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని రక్షించడానికి ప్రభుత్వము, జిల్లా యంత్రాంగం ఏ ఒక్క అవకాశాన్ని వదిలిపెట్టకుండా వివిధ రకాల నిష్ణాతులైన సిబ్బందిని, సాంకేతికతను ఉపయోగించు కుంటున్నట్లు, మొదటి రోజు నుంచే టన్నెల్ లోపల రెస్క్యూ ఆపరేషన్ చేయగల ఆర్మీ సిబ్బంది, ఎన్.డి ఆర్ ఎఫ్, ఎస్ డి.ఆర్.ఎఫ్, సింగరేణి, హైడ్రా, రైల్వే, జి.ఎస్. ఐ., ఎన్ జి.ఆర్.ఐ., ర్యాట్ హోల్ మైనర్స్, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్లు, కేరళ నుంచి ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్, రోబోటిక్ సహా అన్ని రకాల నిష్ణాతులను, సాంకేతికతను ఉపయో గించుకుంటూ టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతి రోజూ నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ,పలు సూచనలు,సలహాలు అందజేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. నిర్విరామంగా డీ వాటరింగ్ ప్రక్రియలను చేపడుతూ, సహాయక పనులకు ఆటంకంగా వున్న సిల్ట్‌ను తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ బయటికి తరలిస్తున్నారు.

# పేలవంగా రోహిత్‌శర్మ ఫాం

## కొత్వాల్ ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

## గౌరవంగా రిటైరయితే మంచిదని సలహా

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ఐపిఎల్‌లో భాగంగా శనివారం ముం బయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబ యి ఇండియన్స్ ఆటగాడు రోహిత్‌శర్మ కేవలం ఎనిమిది పరుగులు మాత్రమే చేసి అవుట్ అవడంపై సిటీకొత్వాల్, అండర్ 19 మాజీ భారత క్రికెటర్ సివి ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోహిత్‌శర్మ ఎప్పుడో కానీ పరుగులు చేస్తే ఎలా, అప్పుడప్పుడు మాత్రమే పరుగులు చేస్తుంటే గౌరవం దక్కు తుందా.. ఆయన ప్రశ్నించారు. రోహిత్‌శర్మ తన స్థాయికి దగ్గ ప్రదర్శన చేయలేకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరుస్తుందని, ఇలాంటి పరిస్థితుల్లో కెరీర్‌ను కొనసాగించేబదులు, గౌరవంగా రిటైర్ అవడంమేలని ఆనంద్ తెలిపారు. ఛాంపియన్ ట్రోఫి ఫైనల్‌వంటి అరుదైన సందర్భాల్లోనే రోహిత్ పరుగులు చేస్తే సరిపోతుందా? ఇతర మ్యాచ్‌ల సంగతి ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. అనుకోకుండా తాను ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను చూడడం జరిగిందని, ఈ సమయంలో రోహిత్‌శర్మ అవుట్ అవడం చూశానని, అతను అవుటైన విధానం తనకు జాలి కలిగించిందని,దీనికి సంబంధించిన విడియోను ఆనంద్ షేర్‌చేశారు. కొత్వాల్ ఆనంద్ షేర్‌చేసిన విడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు సవాల్‌గా రిమోట్ బాంబులు



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ వద్ద రహదారిపై నక్సల్స్ అమర్చిన రిమోట్ బాంబును పేల్చివేసిన పోలీసులు.

## మహబూబాబాద్‌లో కలకలం రేపుతున్న వరుస పేలుళ్లు

## భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉండాలి: నిఘా వర్గాల హెచ్చరిక

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** నక్సల్స్ ఖిల్లా ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పైచేయి సాధించి దూసుకు పోతున్న భద్రతా బలగాలకు ఇప్పుడు కొత్త సవాల్ ఎదురవుతోంది. ఇప్పటి వరకు వున్న మందు పాతరలకు భిన్నంగా అర కిలోమీటర్ నుంచి కిలోమీటర్ దూరం నుంచి రిమోట్‌లతో పేల్చగల కొత్త తరహా మందు పాత ర (ఆర్‌సిఐఈడీ)లను నక్సల్స్ తయారు చేసి వాటిని భారీ సంఖ్యలో రహదారులపై అమర్చినట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఆర్‌సిఐఈడి బాంబుల వల్ల ఇ ప్పటి వరకు 15 మంది పోలీసులతో పాటు మరో నలుగురు పౌరులు మరణించగా పది మంది వరకు గాయపడ్డారు.

ఛత్తీస్‌ఘడ్‌లో అబూజ్‌మడ్‌ను కూల్చి వేసేందుకు వరుసగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని ముందుకు వెళు తున్న భద్రతా బలగాలను నివారిం చేందుకు నక్సలైట్లు అమర్చిన ఆర్‌సి ఐఈడీలను గుర్తించిన నిఘా వర్గాలు దీనిపై అప్రమ త్తంగా వుండాలని పోలీ సులను ఆదేశించాయి. ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణలోని మహబూబాబాద్‌లోని పలుచోట్ల ఆర్‌సిఐఇడి బాం బులు పేలడం కలకలం రేపుతున్నాయి. నక్సల్స్ అమర్చిన ఆర్‌సిఐఈడిలలో కొన్నింటిని భద్రతా బలగాలు గుర్తించి నిర్వీర్యంచేయడంతో పాటు వాటిని పేల్చి వేస్తున్నారు.

వచ్చే ఏడాది (2026) మార్చి నాటికి దేశంలో నక్సలైట్ల ఏరివేత పూర్తిగా జరగాలని, మావోయిస్టు రహిత భారత్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించడం తెలి సిందే. ఇందులో ఆపరేషన్ కగార్ చేబట్టడం విదితమే. ఇందులో భాగంగా వేల సంఖ్యలో పారా మిలటరీ బలగాలను నక్సల్స్ స్థావరాలున్న చోట మొహరించడం, వ రుసగా కూం బీంగ్ జరుగుతోంది. ఈ క్రమంలో వరుసగా జరుగుతున్న ఎదురు కాల్పుల్లో నక్సల్స్ తరపున భారీగా ప్రాణ నష్టం వాటిల్లుతోంది. గడచిన 100 రోజుల్లో 140 మంది నక్సలైట్లు పోలీసు ఎన్‌కౌంటర్లో మరణించారు. అయితే మావోయిస్టులపై పోరులో దూసుకుపోతున్న భద్రతా బలగాలకు ఇప్పుడు నక్సలైట్లు కొత్తగా రూపొందించిన ఆర్ సిఐఈడీలు సవాల్ విసురుతున్నాయి. సాధారణ మందు పాతరలకు భిన్నంగా అర కిలోమీటర్ నుంచి కిలోమీటర్ దూరం నుంచి కూడా రిమోట్‌లతో పేల్చగల ఆర్‌సిఐఈడీలను నక్సల్స్ వందల సంఖ్యలో భద్రతా బలగాలు రాకపోకలు సాగించే రహదారులు, ఇతర మార్గాలలో అమర్చడం పోలీసులను కలవర పరుస్తో ంది. రెండు నెలల క్రితం పది మంది పోలీసులను బలిగొన్నది ఆర్‌సిఐఈడీ కావడం గమనార్హం. దీని తరువాత ఆర్‌సిఐఈడీలపై భద్రతా బలగాలు ఆరా తీస్తున్న క్రమంలో వరుసగా పోలీసులతో పాటు సామాన్యులు వీటికి బలవడం లేదా గాయపడడం జరుగుతోంది. తాజాగా శనివారం నాడు బీజాపూర్‌లో ఇదే బాంబు కారణంగా ఇ ద్దరు చిన్నారులు చనిపోగా వారి తల్లి తీవ్రంగా గాయపడింది. ఆర్‌సిఐఈడీల విషయంలో అప్రమత్తంగా వుండాలని, నిఘా వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఛత్తీస్‌ఘ డ్‌లో 50 మందు పాతరలు పేలిన ఘటనలు జరిగాయి. ఇందులో కొన్ని పోలీసులను బలి తీసుకోగా మరికొన్నింటిని పోలీసులు గుర్తించి పేల్చి వేశారు. మరో 28 మ ందు పాతరలను పోలీసులు గుర్తించి వాటిని నిర్వీర్యం చేశారు. గత ఏడాది విషయం ఇలావుంటే ఈ ఏడాది మూడు నెలల్లోనే వంద వరకు మందు పాతరలను పోలీ సులు గుర్తించగా ఇందులో నాలుగు పేలుళ్లు భద్రతా బలగాలను బలితీసుకున్నాయి. మిగతా వాటిలో కొన్నింటిని నిర్వీర్యం చేయగా ప్ర మాదకరంగా వున్న వాటిని పే ల్చివేశారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఇంతటి స్థాయిలో రిమోట్ మందు పాతరలు వెలుగు చూడడం ఇదే తొలిసారి. గతంలో మందు పాతరలను నక్సలైట్లు పోలీసుల క్యాంపుల కు మూడు నుంచి ఏడు కిలోమీటర్ల దూరం వరకు పేల్చేవారు. ఇప్పుడిది రెండు నుంచి మూడు కిలోమీటర్ల వరకు చేరిందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. పోలీసు బేస్ క్యాంపులు ఎక్కువవుతుండడంతో నక్సలైట్లు ఎదురు దాడికోసం ఆర్‌సిఐఈడీలను భారీగా వాడుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించా యి. పది రోజుల క్రితం ఛత్తీస్‌ఘ డ్ లోని బీజాపూర్‌లో గల సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంపు వద్ద ఐదు కిలోల ఆర్‌సిఐఈడీని నక్సల్స్ అమర్చగా దీనిని పోలీసు జాగిలాలు గుర్తించడంతో పెద్ద ముప్పు తప్పి ంది.

కాగా ఆర్‌సిఐఈడీ బాంబులను ఈ ఏడాది జనవరి నెలలో పోలీసులు గుర్తించారు. ఒకచోట మందు పాతర లభించగా దానికి సంబంధించిన యాంటెన్నా అర కి లోమీటర్ దూరంలో చెట్ల వద్ద వుండడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. ఇటువంటివి మరిన్నింటిని ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లాలో ఈ తరహా బాంబుల కారణంగా పలువురు పౌరులు మరణించగా మరికొందరు గాయపడ్డారు. ఇదే జిల్లాలోని కర్రెగుట్టలో ఈ తరహా మందు పాతరలు అనేకం వున్నా యని భద్రతా బలగాలు గుర్తించాయి.

# ఇక రాజకీయ నేతల విచారణ

## కొత్త మలుపు తిరగనున్న ఫోన్‌ట్యాపింగ్ కేసు

## శ్రవణ్‌రావు తర్వాత నేతలకు నోటీలు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మలిదఫాగా రాజకీయ నేతలను పోలీసులు విచారించే అవకాశాలు కనిపి స్తున్నాయి. ఈ కేసులో ఏడాది తరువాత శనవారం నాడు పోలీసుల విచారణకు హాజరైన మీడియా అధినేత శ్రవణ్ రావు నుంచి రాబట్టిన సమాచారం ఆధారంగా ఈ గోల్‌మాల్‌లో పాలుపంచుకున్న నేతలను విచారంచేందుకు పోలీసులు నిర్ణయించినట్లు సమాచారం. శ్రవణ్ రావును ఏప్రిల్ రెండవ తేదీన మరోసారి విచారించనుండడం తో ఇది పూర్తయిన తరువాత ఫోన్ ట్యాపింగ్‌కు కారకులైన రాజకీయ నేతలు, ఇందులో ప్రమేయం వున్న నాయకులను వరుసగా విచారించే అవకాశాలున్నాయి. దీని తరువాత ఫోన్ ట్యాపింగ్ కొత్త మలుపు తిరిగే వీలుంది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపి, పోలీసు శాఖను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎనిమిది నెలల తరువాత మళ్లీ కదలిక వచ్చింది. గత ఏడాది మార్చి నెలలో వెలుగు చూసిన ఈ కేసులో నాటి సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్న, భూపాలపల్లి అదనపు ఎస్‌పి భుజంగరావు, ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్ రా వు, సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను సిట్ అధికారులు అరెస్టు చేసి జైలుకు తరలించగా వీరంతా పది నెలల తరువాత బెయిలుపై విడుదలవడం తె లిసిందే. కాగా ఈ కేసు వెలుగు చూడడానికి ముందే అమెరికాకు పారిపోయిన ఆరవ ముద్దాయి శ్రవణ్ రావు సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వుల తరువాత శనివారం నాడు పోలీసుల విచారణకు హాజరవడం విదితమే. ఆయనను ఆరు గంటలకు పైగా పోలీసులు విచారించి ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కీలక సమాచారం రాబట్టారు. అయితే ఆయన నుంచి మరింత సమాచారం కోసం ఏప్రిల్ రెండవ తేదీన మరోసారి విచారణకు రావలని ఆదేశించారు. ఆయనను రెండవసారి కూడా విచారించిన తరు వాత ఈ కేసులో వెలుగుచూసే సమాచారం ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాజకీయ నేతలను విచారించేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు. వాస్తవానికి ఫోన్ ట్యాపింగ్ వెలుగుచూసిన మొదట్లోనే రాజకీయ నేతల పేర్లు వెలుగు చూడడం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన నలుగురు నాటి మంత్రులతో పాటు కొందరు నేతల ఒత్తిడి మేరకు, వారి ప్రయోజనాల కోసమే ఇదంతా చేసినట్లు వాంగ్మూలం ఇవ్వడం విదితమే. దీంతో పాటు ఈ గోల్‌మాల్‌లో నాటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావుల పాత్ర వుందని వారు చెప్పడం మరింత సంచలనం రేపింది. దీంతో ఆ సమయంలోనే ఆరోపణలు వచ్చిన నాయకులను విచారించేం దుకు పోలీసులు సిద్ధమయ్యారు. అయితే న్యాయ నిపుణుల సూచనల మేరకు ఈ కేసులో కీలక నిందితులుగా వున్న మొదటి ముద్దాయి ప్రభాకర్ రావు, ఆరవ ముద్దా యి శ్రవణ్ రావులను అరెస్టు చేసి విచారణ చేశాక వెలుగుచూసే సమాచారం ఆధారంగా నేతలను విచారించాలని పోలీసులు నిర్ణయించారు. ఇద్దరు కీలక నిందితుల్లో శ్రవణ్‌రావును అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో ఆయనను కేవలం విచారణకే పరిమితం చేసి కీలక సమాచారం రాబట్టారు. ఆయన ను ఇంకోసారి విచారించిన తరువాత మరింత సమాచారం రాబట్టాలని పోలీసులు భావిస్తున్నారు. దీనిని బట్టి ఫోన్ ట్యాపింగ్‌లో నేతల పాత్ర ఏ మేరకు వుంది...? వీ రితో నాటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావుకు వున్న లింకులేమిటి...? ఇతర పోలీసులకు వున్న సంబంధం ఏమిటీ...? అనే వివరాలు వెల్లడయ్యే వీలుందని పోలీసులు భావిస్తున్నారు. దీని తరువాత నేతలను విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇక ఈ కేసులో అమెరికాలోనే వున్న ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ హైకోర్టులో విచారణలో వుంది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సర్కారు రెండు వారాల గడువు కోరడం తెలిసిందే. ఒకవేళ ప్రభాకర్ రావుకు కూడా ముందస్తు బెయిల్ లభిస్తే ఆయన కూడా అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చి పోలీసుల విచారణకు హాజరయ్యే వీలుంది.

# వేసవి సెలవులు వృథా చేయొద్దు

## నీటి సంరక్షణను మరింత అలవాటుగా మార్చుకోవాలి — మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 30:** వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని, పరీక్షల సమయంలో వాటిగురించి చర్చించానని, త్వరలో వేసవి సెలవులు కూడా వస్తున్నాయని పిల్లలు వాటికోసం వేచి ఉన్నారని, కొత్త అభిరుచులు మెరుగుపరుచుకునేందుకు తగిన సమయం ఇదేనని వేసవి సెలవులకోసం రూపొందించిన మైక్యాలెండర్ చిన్నారులకు ఎంతగానో ఉపకరిస్తుందని ప్రధానిమోడీ అన్నారు. ఆదివారం 120వ ఎపిసోడ్ మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ పలు అంశాలను స్పృశించారు. అంబేద్కర్‌జయంతిరోజు జరిగే పాదయాత్రలో పాల్గొనడం ద్వారా మీరంతా రాజ్యాంగ విలువల గురించిన సమాచారాన్ని అందరికీ తెలియజేయ గలుగుతారని అన్నారు. నీటిని పొదుపు ప్రచారం వేసవిలోనే ముమ్మరంగాజరుగుతుందని, మనకు లభించే సహజవనరులను భావితరానికి అందించడం మనబాధ్యత అన్నారు. ఎడెనిమిదేళ్లలో కొత్తగా నిర్మించిన ట్యాంకులు, చెరువులు ఇతర నీటి నిల్వల నిర్మాణాల ద్వారా నీటిని సంరక్షించారని ఈవిషయంలో అందరూ ఇప్పటి నుంచే ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. మీ ఇంటిముందు ఒక కుండలో చల్లటినీటిని అందరికీ అందుబాటులోఉంచండి అని మోడీ పిలుపునిచ్చారు. ఖేలో ఇండియ ఆపారాగేమ్స్‌లో ఆటగాళ్లు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారని, ఈసారి ఎక్కువమంది పాల్గొన్నారన్న మోడీ వారందరినీ అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులు 18 జాతీయ రికార్డులను కూడా సృష్టించారన్నారు. ఢిల్లీలోజరిగిన ఫిట్ ఇండియా కార్నివాల్‌లో సుమారు 25 వేల మందికిపైగా పాల్గొన్నారని, ఫిట్‌నెస్‌పై అందరికీ అవగాహన కల్పించడం అని అన్నారు. దుస్తుల వ్యర్థాలు సవాల్‌గా మారుతున్నాయని పాతదుస్తులను పారవేసినపుడు వాటిలో ఒకశాతం మాత్రమే రీసైకిల్ అవుతుందన్నారు. ప్రపంచంలో అత్యధిక వస్త్ర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే మూడోదేశం భారత్ అని ఈసవాలు ఎదుర్కొనేందుకు పలు కసరత్తులు జరుగుతున్నాయన్నారు. వివిధ స్టార్టప్‌లు పాతబట్టలు, బూట్లు చెప్పులను రీసైక్లింగ్‌చేసి వినియోగంలోకి తెస్తున్నాయని ప్రధాని ప్రశంసించారు. యోగా దినోత్సవానికి ఇక కొద్దిరోజులుమాత్రమే ఉందని,యోగాను జీవితంలో భాగంగాచేసుకోవాలని ప్రపంచ మానవాళికి భారత్ ఇచ్చిన బహుమతి యోగా అన్నారు. ఇది భవిష్యత్ తరానికి ఉపయోగపడుతుందని, యోగా సాయంతో ప్రపంచాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిద్దామన్నారు. నేడు పెద్దసంఖ్యలో యువ యోగాను అభ్యసిస్తున్నారన్నారు. ఆయుర్వేదం కూడా ఎక్కువమంది వాడుతుండటం పట్ల మోడీ హర్షం ప్రకటించారు.



# పుతిన్ లగ్జరీకారులో భారీ పేలుడు

## హత్యాయత్నంగా అనుమానాలు

**మాస్కో, మార్చి 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన అధికారిక కార్లలో అత్యంత లగ్జరీ కారు అయిన లిమోజిన్‌లో భారీ పేలుడు సంభవించింది. మాస్కో నడిబొడ్డునన జరిగిన ఈ ఘటన రష్యా అధ్యక్షుడి భద్రతపై పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. పుతిన్‌పై హత్యాయత్నం జరిగిందన్న అనుమానాలు పెరిగాయి. ఈ ఘటనతో ప్రపంచ నేతలంతా ఉలిక్కిపడ్డారు. పుతిన్‌కు చెందిన అత్యంత ఖరీదైన కారు లిమోజిన్, లుబియాంకాలోని ఎఫ్‌ఎస్‌బీ ప్రధాన కార్యాలయం సమీపంలో కాలిపోతూ కనిపించింది. కారు ఇంజిన్‌నుంచి మంటలుప్రారంభం అయి వాహనంలోకి వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు అక్కడికి సమీపంలోని రెస్టారెంట్‌లోని సిబ్బంది కారుకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు ముందుకువచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన విడియోఫుటేజిలో వాహనంనుంచి దట్టమైన నల్లటి పొగరావడం కారు వెనుకభాగం దెబ్బతినడాన్ని చూడవచ్చు. ఈ పేలుడుకు గల కారణం ఇంకా తెలియరాలేదని ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని రష్యన్‌మీడియా పేర్కొంది. ఈ కారునను ప్రెసిడెన్షియల్‌ఎస్టేట్ డిపార్టుమెంట్ పర్యవేక్షిస్తుంటుందని తెలిపింది. పేలుడుపై దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటన విడుదలచేసారు. ఇదిలా ఉంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోగ్యం క్షీణిస్తోందని ఆయన త్వరలో చనిపోతారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఇటీవలేప్రకటించారు. ఇపుడు పుతిన్ కారు తగలబడిన ఘటన నేపత్యంలో రష్యా అధ్యక్షుడి మరణాన్ని జెలెన్స్కీ ముందే ఊహించారంటూ కథనాలు వెలువడుతున్నాయి.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

## రూ. 33,700 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, మార్చి 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఛత్తీస్‌గఢ్‌లో రూ. 33,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆదివారం శం కుస్థాపన చేశారు. విద్యుత్, చమురు–సహజ వాయువు, రైల్వేలు, రహదారులు వంటి కీలక రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు అందులో ఉన్నాయి. బిలాస్‌పూర్‌లో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడీ మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు దక్కేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో 3 లక్షల మంది పేద ప్రజలకు కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగు పడనున్నా యని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. నవరాత్రి తొలిరోజునే బిలాసపూర్‌లో వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ‘నవరాత్రుల తొలిరోజు ఇక్కడ ఉండటం నా అదృ ష్టంగా భావిస్తున్నాను. మాతామాయి సొంత గడ్డ ఇది. కౌసల్యాదేవి పుట్టినిల్లు కూడా ఇదే. శక్తిమాతను ఆరాధించే ఈ తొమ్మిది రోజులు ఛత్తీస్‌గడ్ ప్రజలకు చాలా ప్రత్యేకం. ఈ శుభతరుణంలో ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది’ అని మోడీ అన్నారు. కొద్ది నిమిషాల క్రితమే రూ. 33,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు మొదలయ్యాయని, వీటిలో పేదలకు ఇళ్లు, స్కూళ్లు, రోడ్లు, రైల్వేలు, విద్యుత్, గ్యాస్‌పైప్‌లైన్స వంటి ప్రాజెక్టులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఉద్దేశించినవని, ఈ గణనీయమైన అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని అన్నారు.

**ఛత్తీస్‌గఢ్ సిల్వర్ జూబ్లీ ఇయర్:** ఛత్తీస్‌గఢ్ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తవుతున్న ‘సిల్వర్ జూబ్లీ ఇయర్’ ఇదని మోడీ అన్నారు. ఈ యేడాదే అటల్ బిహారీ వాజ్‌పేయి శతాబ్ది సంవత్సరం కూడా అని గుర్తు చేసుకున్నారు. 2000లో వాజ్‌పేయి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.



# పట్టాలు తప్పిన కామాఖ్య ఎక్స్‌ప్రెస్

## 11 బోగీల్లోని ప్రయాణీకులకు గాయాలు

**భువనేశ్వర్, మార్చి 30:** కామాఖ్య ఎక్స్‌ప్రెస్‌రైలు పట్టాలు తప్పి తృటిలోపెనుప్రమాదంనుంచి తప్పించుకుంది. 11 బోగీలు పట్టాలు పక్కకు ఒరిగాయి. ఈ ప్రమాదంలో కొందరుప్రయాణీకులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒడిశాలోని కటక్ జిల్లాలో ఈప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 11.54 గంటల సమయంలో కర్ణాటక రాజధాని బెంగళూరునుంచి అస్సాం రాజధాని గౌహతిలోని కామఖ్య స్టేషన్‌కు వెళుతున్న కామాఖ్య ఎక్స్‌ప్రెస్ నిర్గుండి రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. 11 కోచ్‌లురైలు పట్టాలు తప్పి ఒరిగిపోయాయి. కాగా ఈ విషయం తెలిసినవెంటనే రైల్వే అధికారులు పోలీసులు ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలుచేపట్టారు. ఈ ప్రమాదంలో సుమారు పదిమందిప్రయాణీకులు గాయపడినట్లు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ఏడుగురుప్రయాణీకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు సంఘటనా స్థలానికి సహాయక రైలును పంపించామని ఈస్ట్‌కోస్ట్ సిపిఆర్ఓ అశోక్‌కుమార్ మిశ్రా తెలిపారు. బాధితప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.వీలైనంత త్వరగా రైల్వేలైన్ పునరుద్ధరించడం తమ ప్రాధాన్యత అన్నారు. ధౌలి ఎక్స్‌ప్రెస్, నీలాచల్ ఎక్స్‌ప్రెస్, పురూలియా ఎక్స్‌ప్రెస్‌లను దారిమళ్లించామన్నారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని హెల్ప్ లైన్లను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు సిపిఆర్వో తెలిపారు.



# 12 నిమిషాల వ్యవధిలోనే మైన్మార్ భూప్రళయం

## 334 అణుబాంబులతో సమానమైన శక్తి విడుదల

**బ్యాంకాక్, మార్చి 30:** మైన్మార్‌తోపాటు థాయిలాండ్‌లో 12 నిమిషాల వ్యవధిలోనే సంభవించిన రెండు భారీభూకంపాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ భూకంపం 334 అణుబాంబులతో సమానమైన శక్తిని విడుదలచేసి వినాశనం సృష్టించిందని స్థానిక భూవిజ్ఞాన శాస్త్రవేత్త జెస్ ఫీనిక్స్ అన్నారు. ఈప్రాంతంలో మరిన్ని ప్రకంపనలు వచ్చే ప్రమాదం ఎంతో ఉందని హెచ్చరించారు. భారతటెక్టానిక్ ఫలకాలు యురేషియన్ ప్లేట్స్‌ను వరుసగా ఢీకొంటుండటం వల్ల నెలల తరబడి ఆఫ్టర్‌షాక్స్ వచ్చే అవకాశం ఉందంటున్నారు. దేశంలో కొనసాగుతున్న అంతర్యుద్ధం కారణంగా మైన్మార్ విపత్తు మరింత తీవ్రం అవుతుందని హెచ్చరించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం వల్ల అక్కడ పూర్తిస్థాయిపరిస్థితులు బాహ్యప్రపంచం గుర్తించేందుకు అవకాశం లేదన్నారు. భూ ఉపరితలానికి పదికిలోమీటర్ల లోతలోనే ప్రకంపనల కేంద్రాలున్నాయని యుఎస్ జియాలజికల్‌సర్వే వెల్లడించింది. విపత్తుకారణంగా మృతులు 10వేలు దాటే ప్రమాదం ఉందని అమెరికా ముందే హెచ్చ రించింది.ఇప్పటివరకూ 1647 మందికిపైగా మృతిచెందారు. కష్టసమయంలో మైన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ ఇప్పటికే ముందుకు వచ్చింది. 40 టన్నుల సహాయ సామగ్రిని పంపించింది. తాత్కాలిక నివాసాలకోసం టెంట్లు, స్లీపింగ్ బ్యాగ్స్, వాటర్ ప్యూరిఫయర్లు, సోలార్‌ల్యాంప్ జనరేటర్లు, అత్యవసర వైద్యపరికరాలను మైన్మార్‌కు పంపించారు. అంతేకాకుండా విపత్తులో ఉన్న దేశానికి సాయం చేసేందుకు 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్‌సిబ్బందిని పంపించింది. అమెరికా ఇండోనేసియా, చైనా ఇతర దేశాలుకూడా అవసరమైన సాయం అందిస్తున్నట్లు ప్రకటించాయి.

# చీఫ్ జస్టిస్ అనుమతి ఉంటేనే వర్మపై ఎఫ్‌ఐఆర్ నమోదు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, మార్చి 30:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనుమతి లేకుండా జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేయలేమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. జడ్జి అధికారిక నివాసంలో నోట్లకట్టలు వెలుగుచూసిన వైనంపై యశ్వంత్‌వర్మను సుప్రీం కొల్లిజియం ఆయన స్వస్థలం ఢిల్లీ హైకోర్టుకు బదలీచేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఈ సంఘటనపై ముగ్గురితో కూడిన ప్రత్యేకకమిటీని ఏర్పాటుచేసారు. ముందు ఆకమిటీ నివేదిక రావాలని, ఆ తర్వాత సుప్రీం చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా అనుమతి ఇస్తేనే వర్మపై ఎఫ్‌ఐఆర్‌నమోదుకు వీలవుతుందని హోంమంత్రిప్రకటించారు. ప్రస్తుత సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ చట్టాల బిల్లును ప్రవేశపెడతామని అన్నారు. ముస్లిం మైనార్టీల నిరసనలు, ఇస్లామిక్ సంస్థల వ్యతిరేకతను పట్టించుకోనవసరం లేదని, జెపిసి నివేదికతోనే పార్లమెంటుకు ఈబిల్లు వస్తుందన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఈ వక్ఫ్‌బిల్లును 2013లో ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదించిందని, ఓటుబ్యాంకు బుజ్జగింపు రాజకీయాలకోసం అలాచేసిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో చేసింది కాదన్నారు. జస్టిస్ వర్మకు సంబంధించి సుప్రీం సిజె అనుమతితోనే ఎఫ్‌ఐఆర్‌నమోదుచేస్తారన్నారు. అంతకుముందు సిజె సంజీవ్‌ఖన్నా మాట్లాడుతూ ఢిల్లీపోలీసులు, ఫైర్‌బ్రిగేడ్ అధికారులు ప్రత్యేకమిటీ ఏ డాక్యుమెంట్లు కోరినా అందిస్తున్నారని అన్నారు. వారు విచారణకమిటీకి ఎంతో సహకరిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంపై కమిటీ తన నిర్ణయాన్ని అందిస్తుందని, అంతేకాకుండా పబ్లిక్ డొమైన్‌లో కూడా పెడతామన్నారు. కమిటీ నివేదిక వచ్చేంతవరకూ వేచి ఉండాల్సిందేనని అన్నారు. అయితే జస్టిస్‌వర్మ బదలీపై హోంమంత్రి వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు.

# మయన్మార్‌లో ఇంకా భూప్రకంపనలు

## భయంతో పరుగులు తీసిన ప్రజలు

**నాయ్‌పైథా(మైన్మార్), మార్చి 30:** మైన్మార్‌లోమళ్లీ భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై దీని తీవరవత 5.1గా నమోదయింది. ఇళ్లనుంచి ప్రజలు భయంతోబయటికి పరుగులుతీసారు. ఆదివారం మైన్మార్‌లోని రెండో అతిపెద్ద నగరం అయిన మాండలే సమీపంలో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని యుఎస్ జియాలజికల్‌సర్వే ప్రకటించింది. సహాయకబృందాలు ప్రభావితప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను బయటకు తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే శుక్రవారం సభవించిన భారీ భూకంపం వల్ల రోడ్లు వంతెనలుకమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో సహాయక చర్యలక ఆటంకం కలుగుతున్నట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. తొలుత మైన్మార్‌లో 7.7తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. 1647 మంది మృతిచెందగా 3400 మందికిపైగా గల్లంతయ్యారు. శిథిలాలను తొలగించేకొదీనద మృతుల సంఖ్య పెరుగుతోంది. శనివారం ఉదయం 11.53 గంటలసమయంతో 4.3తీవ్రతతోను, మధ్యాహ్నం మళ్లీ 2.30 గంటలకు 3.8 తీవ్రతతోను 20 నిమిషాల వ్యవధిలో 4.7తీవ్రతతో వరుసగా భూప్రకంపనలు వచ్చాయి. మరోసారి ఆదివారం భూకంపం రావడంతోప్రజలు భయాందోళనలకు గురయ్యారు.థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఆకాశహర్మం కుప్పకూలిన ఘటనలో అక్కడ పనిచేస్తున్న వారిలో 78 మంది కార్మికుల జాడ తెలియరాలేదు. భూకంపంవల్ల నగరంలో చని పోయిన మరో 10 మందిని గుర్తించారు. భారీ స్థాయిలో ఉన్నశిథిలాలు తొలగించేందుకు మరింత శక్తివంతమైన యంత్రాలు వినియోగిస్తున్నారు.

# సంక్షోభంలోకి దేశ బ్యాంకింగ్ రంగం

## విపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన



**న్యూఢిల్లీ,మార్చి 30:** కేంద్రంలోని బిజెపి సర్కారు అనుసరిస్తున్న ఆశ్రిత పక్షపాతం, నియంత్రణ వనయవస్థల దుర్వినియోగం వంటి విధానాలు బ్యాంకింగ్ వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఫలితంగాజూనియర్ ఉద్యోగులు పని ఒత్తిడిని ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తంచేసారు. తన బిలియనీర్ మిత్రకోసం కేంద్ర సర్కారు రూ.16లక్షలకోట్ల రుణాలనురద్దుచేయడం వంటి ఆర్థిక అసమర్థ నిర్ణయాలతో నిజాయితీగా పనిచేసే వేలమంది వృత్తినిపుణులు ఇబ్బందులు డినట్లుగా తెలిపారు. ఐసిఐసిఐబ్యాంకుకు చెందిన మాజీ ఉద్యోగుల ప్రతినిధిబృందం తనను కలిసిన విడియోను రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేసారు. ఆర్థిక విధానాల దుర్వినియోగంతో ఇబ్బందులుపడుతున్న ఇటువంటి శ్రామిక తరగతి నిపుణులకోసం కాంగ్రెస్‌పార్టీ పోరాడుతోందని, పని ప్రదేశంలో వేధింపులు దోపిడీని అంతం చేస్తామని రాసుకొచ్చారు. ప్రైవేటు రంగ బ్యాంకుల్లో ఇటువంటి అన్యాయాలు ఎదుర్కొంటున్న మిగిలిన ఉద్యోగులు కూడా తనను సంప్రదించాలని రాహుల్ కోరారు.

# మా జాబితాలో నెక్ట్స్ నువ్వే..

## సమాజ్‌వాదినేతలకు బిష్ణోయ్ గ్యాంగ్ బెదరింపులు



**న్యూఢిల్లీ, మార్చి 30:** లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తనకు బెదిరింపులు వస్తున్నట్లు సమాజ్‌వాది పార్టీ జాతీయ ప్రతినిధి తారిఖ్‌ఖాన్ అన్నారు. గడచిన రెండునెలలుగా బిష్ణోయ్ గ్యాంగ్‌కుచెందిన వ్యక్తి తనకు ఫోన్‌కాల్స్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నా తాను పట్టించుకోలేదన్నారు. తాజాగా మరోసారి కాల్‌చేసి తాము చంపబోయే వ్యక్తుల జాబితాలో తర్వాత నువ్వే ఉన్నావంటూ బెదిరించారని రెండు రోజులు ఆగితే తాము ఏంచేస్తామో తెలుస్తుందంటున్నారని తెలిపారు. ఈ సమాచారం ఎస్పీకి తమ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌కు తెలియజేసానన్నారు. ఎస్‌ఫి రమానంద్‌ప్రసాద్ మాట్లాడుతూ కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నిజంగానే బిష్ణోయ్ గ్యాంగ్ వ్యక్తులు ఈకాల్‌చేసారా లేక సైబర్ నేరగాళ్లపనా అనే కోణంలో విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఎస్పీనేతకు రక్షణ కల్పిస్తామని హామీఇచ్చారు. ఇప్పటికేపలుసార్లు బిష్ణోయ్‌గ్యాంగ్‌నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. గత ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్టుమెంట్‌వద్ద గానయంగ్‌కు చెందిన వ్యక్తులు కాల్పులుజరిపారు. సల్మాన్‌స్నేహితుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీని వీరు దారుణంగా హత్యయచేయడంతో గతంలో వీరిపేరు తెరపైకి వచ్చింది. ఈ గ్యాంగ్‌నాయకుడయిన లారెన్స్ బిష్ణోయ్‌రపస్తుతం జైలులో ఉన్నాడు. బ్యారక్‌ల్లోకి అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటూ హత్యలకు ప్రణాళికలు వేస్తున్నాడన్న ఆరోపణలున్నాయి. సిద్దూమూసేవాలా, బాబా సిద్ధిఖీలపై దాడులు ఈవిధంగానే చేసాడని పోలీసులు చెపుతున్నారు.



# డిజిటైజేషన్‌కాదు సంస్థాగత దోపిడీ


## ఎటిఎం ఛార్జిల బాదుడుపై ఎంకె స్టాలిన్

**చెన్నై, మార్చి 30:** ఎటిఎం నెలవారి పరిమితులు దాటిన విత్‌డ్రాయల్స్‌కు ఛార్జిలు విధించుకోవచ్చని రిజర్వుబ్యాంకు జాతీయ బ్యాంకులకు అనుమతులివ్వడంచూస్తుంటే సంస్థాగత దోపిడీగా కనిపిస్తోందని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ అన్నారు. ఇది ఎంతమాత్రం డిజిటైజేషన్ కాదని, సంస్థాగత దోపిడీ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు తెరుచుకోవాలని కోరిందని, ఆ తర్వాత పెద్దనోట్ల రద్దు వచ్చిందని, ఇపుడు డిజిటల్ ఇండియా వచ్చిందని గుర్తుచేసారు. తన సోషల్‌మీడియా పోస్టులో డిజిటల్ లావాదేవీలపై ఛార్జిలు వచ్చాయని, తక్కువ నిల్వలకు ఛారజిలు విధిస్తున్నారని, ఇపుడు ఆర్‌బిఐ నేరుగా బ్యాంకులు నెలవారి లిమిట్ దాటితో ఒక్కో విత్‌డ్రాకు రూ.23 చొప్పున ఛార్జిలు విధించుకోవచ్చని అనుమతిస్తోందని విమర్శించారు. పేదలను సమ్మిళిత అభివృద్ధిలోచేర్చడం అంటే ఇదేనా అని మండిపడ్డారు. ఎంఎన్‌రేగా, కెఎంయుటి స్కీంలు ఇపుడు ఈఛార్జిల పెంపునకు లోనవుతున్నాయన్నారు.

అలాగే తమిళనాడుప్రభుత్వం మహిళలక నెలవారీ ఇచ్చే సాయం రూ.1000పైనా ఈ ఛార్జిల మోత ఉంటుందని అన్నారు. ఇది ఎంత మాత్రం డిజిటైజేషన్‌కానేకాదని, సంస్థాగత దోపిడీ అని స్టాలిన్ అన్నారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులంటే ఇదేనా అని ప్రశ్నించారు.


# స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం..

## చెన్నైలో అత్యవసరంగా ల్యాండింగ్



**చెన్నై, మార్చి 30:** స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో చెన్నైలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఆ విమానాన్ని పరిశీలించగా వీల్‌టైర్ పాడైనట్లు గుర్తించారు. ఆదివారం తెల్లవారుజామున జైపూర్ నుంచి చెన్నైకు బయలుదేరిన స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపాన్ని పైలట్లు గుర్తించారు. దీంతో చెన్నై విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున 5.46 గంటలకు చెన్నై విమానాశ్రయంలో ఆ విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తర్వాత ఆ విమానాన్ని సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా విమానం టైర్ పగిలి పాడైనట్లు గుర్తించారు. ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు స్పైస్‌జెట్ సంస్థ పేర్కొంది. మరోవైపు ఐఎటిఎ ఆపరేషనల్ సేఫ్టీ ఆడిట్ సర్టిఫికేషన్‌ను స్పైస్‌జెట్ ఇటీవల విజయవంతంగా పునరుద్ధరించింది. 2027 మార్చి వరకు ఇది చెల్లుబాటులో ఉంటుందని ప్రకటించింది. ఇది వెల్లడించిన రెండు రోజుల తర్వాత తాజాగా ఈ సంఘటన జరిగింది.

## జీబ్లీ వినియోగం తగ్గించండి: ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్




**వాషింగ్టన్, మార్చి 30:** ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ఎక్స్.. ఇలా ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఓపెన్ చేసినా ఫీడ్ మొత్తం జీబ్లీ ఫొటోలతో నిండిపోతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ‘జీబ్లీ స్టయిల్’ ఇమేజ్ జనరేటర్ ట్రెండ్ అవుతోంది. యూజర్లను ఆకట్టుకునేందుకు ఓపెన్ ఎఐ సంస్థ ఇటీవల చాట్‌జిపిటిలో జీబ్లీ స్టూడియోను ప్రవేశపెట్టింది. దాంతో యూజర్లు తమ ఫొటోలను యానిమేషన్ తరహా చిత్రాలుగా మార్చుకుంటున్నారు. అయితే కొత్త ఒక వింత పాత ఒక రోత అన్నట్లుగా ఈ కొత్త సదుపాయాన్ని యూజరు విపరీతంగా వినియోగిస్తున్నారు. దీనిపై ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ స్పందించారు. జీబ్లీ వినియోగం ఎక్కువగా ఉందని, ఈ విషయంలో యూజర్లు కాస్త కూల్‌గా ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ‘మా సిబ్బందికి నిద్ర కూడా అవసరం కదా.. దయచేసి జీబ్లీ వినియోగం కాస్తతగ్గించండి.’ అని కోరారు. ఓపెన్ ఎఐ సంస్థ ఇటీవల చాట్‌జిపిటిలో జీబ్లీ స్టయిల్ జనరేటర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఆప్షన్‌ను విపరీతంగా వినియోగిస్తుండటం వల్ల తమ జిపియు వ్యవస్థపై అధికభారం పడుతోందని, అందుకే దీనికి లిమిట్ పెడుతున్నామని ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ ఇటీవల పేర్కొన్నారు. ఇప్పటికే ఉచిత యూజర్లకు ఫొటోల జనరేషన్‌లో రోజుకు మూడు అనే పరిమితి విధించారు. మరోవైపు గ్రోక్‌లో కూడా ఈ ఫొటో జనరేషన్ ఆప్షన్‌ను యూజర్లు విరివిగా ఉపయోగిస్తున్నారు.

# శ్రీరామనవమిన రామేశ్వరంలో పంబన్ వంతెన ప్రారంభం

## దేశంలోనే మొదటి వర్టికల్‌లిఫ్ట్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

**చెన్నై, మార్చి 30:** శ్రీరామనవమి పర్వదినం రోజు అంటే ఏప్రిల్ ఆరవ తేదీ ప్రధాని నరేంద్రమోడీ తమిళనాడులోని రామేశ్వరంలో కొత్తగా నిర్మించిన పంబన్ వంతెనను ప్రారంభించ నున్నారు. అంతేకాకుండా రామనాథస్వామి దేవాలయంలో ప్రార్థనలు కూడా నిర్వహిస్తారు. 2.5 కిలోమీటర్ల పొడవైన పంబన్ వంతెన రామేశ్వరం నుంచి తమిళనాడుప్రధాన భూభాగానికి చేరువ చేసే విధంగా నిర్మించారు. కేవలం ఐదునిమిషాల్లోనే ఇపుడు గమ్యస్థానానికి ఈ వంతెనమీదుగా చేరతాయి. ఇప్పటివరకూ బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెనపై 25 నుంచి 30 నిమిషాలు తమిళనాడుకు చేరుకునే సమయం పడుతోంది. కొత్తగా రూ.535 కోట్లతో నిర్మించిన పంబన్‌బ్రిడ్జి వర్టికల్ లిఫ్ట్ బ్రిడ్జిగా నిర్మించారు. 1914లో నిర్మించిన పాత వంతెన కాలపరిమితి తీరిపోయింది. దీనికితోడు కొంతమేర దెబ్బతినడంతో 2022లోనే ఈ వం తెనపై రాకపోకలు నిలిపివేసారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గత నవంబరులో భారత్‌లోని మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి అని ఫొటోలు ప్రకటించారు. పాత వం తెన పరంగా సుమారు 105 ఏళ్లపాటు రామేశ్వరాన్ని మెయిన్‌ల్యాండ్‌ను కలుపుతూవచ్చింది. కొత్త పంబన్ బ్రిడ్జితో ఇపుడు కేవలం ఐదు నిమిషాల్లోనే గమ్యస్థానానికి చేరతారు. ఈ బ్రిడ్జిపై గంటకు 75 కిలో మీటర్ల వేగంతో వెళ్ల వచ్చని రైల్వే సేఫ్టీ నిర్ధారించింది. అయి తే వర్టికల్ లిఫ్ట్ పోర్ష న్‌వద్ద మాత్రం స్పీడ్ తగ్గుతుంది. వంతెన డిజైన్ గంటకు 80 కిలో మీటర్ల వేగంగా నిర్మించారు. అయితే అయితే వంతెన మలుపులతో ఉండటంతో వేగం గంటకు 50 కిలో మీటర్లకు మాత్ర మే అనుమతించారు. నౌకలు వచ్చేసమయంలో ఈ వంతెన రెండుగా చీలిపోతుంది. ఒకే ఒక్కరి పర్యవేక్షణలో ఈ లిఫ్ట్‌ను నిర్వహించి నౌక వెళ్లిన తర్వాత మళ్లీ వంతెన యథాతథంగా వస్తుందని రైల్వేశాఖ వెల్లడించారు.



## శ్రీ నూకాంభిక అమ్మవారిని కుటుంబ సమేతంగా

# దర్శించికున్న హోం మంత్రి అనిత

### అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అనిత



**అనకాపల్లి, మార్చి 30, ప్రభాత వార్త :**

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థ, ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజలందిరికి ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. కుటుంబ సమేతంగా శ్రీ నూకంభిక అమ్మవారిని దర్శించికోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలందరు ఆయుర్ ఆరోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి నూకంభిక అమ్మవారి జాతరను రాష్ట్ర పండుగగా జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం, అధికారులు ఏర్పాట్లు చేసారని అన్నారు. అలాగే భక్తులకు అధికారులు అన్ని విధాలగా సహకరిస్తున్నారని అభినందించారు. అనకాపల్లి నూకాంభిక అమ్మవారి జాతరను రాష్ట్ర పండగగా ప్రకటించడంలో కూటమి నాయకుల కృషి ఉందని అన్నారు. రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి మరోసారి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## రాంబిల్లిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఉగాది ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరైన బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి

**రాంబిల్లి (అనకాపల్లి), మార్చి 30, ప్రభాత వార్త :**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ యలమంచిలి ఖండ ఆధ్వర్యంలో రాంబిల్లిలో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి హాజరై, భారతీయ సంస్కృతిలో ఉగాది పండుగకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయాలను పాటించడం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అవలంబించడం వ్యక్తిగత పురోగతికి, సమాజహితం కోసం అనుసరించాల్సిన ముఖ్యమైన లక్షణాలని పేర్కొన్నారు. ఆర్.ఎస్.ఎస్. స్వయం సేవకులు ఏమీ ఆశించకుండా స్వార్థ రహితంగా సమాజ హితం కోసం పని చేసేవారని, ఇందులో భాగస్వాములు కావడం మన అందరి అదృష్టమని అన్నారు. స్వయంగా ఆరోగ్య పరిరక్షణ, క్రమశిక్షణ పాటిస్తూ కుటుంబ విలువలను పరిరక్షించడంబీ పంచభూతాలు, చుట్టూ పర్యావరణం,పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు కృషి జరపడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఉగాది ఉత్సవం ద్వారా భారతీయ సంస్కృతి, సంఘ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, సమాజ సేవను ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా ఆర్.ఎస్.ఎస్. చేస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. దేశం కోసం కుల,మతాలకు అతీతంగా సంఘ పరిరక్షణలో ఆర్.ఎస్.ఎస్.ముందు వరుసలో నిలుస్తోందని, అందుకే ఆర్.ఎస్.ఎస్ ఒక బ్రాండ్ గా గుర్తింపు పొందిందని, అందులో తానూ భాగస్వామ్యం కావడం గొప్ప అదృష్టంగా అభివర్ణించారు.ఈ సందర్భంగా దొరస్వామి తీసుకొచ్చిన రావి, వేప మొక్కలను నాటారు.ప్రకృతిని పరిరక్షిస్తే ..అది మనల్ని కాపాడుతుందనే సూత్రాన్ని అర్థం చేసుకుని,ప్రతీ ఒక్కరూ కార్యాచరణలో అమలు చేయాలని కోరారు. విభాగ్ శారీరక ప్రముఖ్ మంతా సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లక్ష్యాలు, సంఘ విలువలు, సమాజ నిర్మాణంలో స్వయంసేవకుల పాత్ర గురించి వివరించారు. నేటి యువతలో దేశభక్తిని పెంపొందించడం, శారీరక శక్తి, మానసిక స్థైర్యాన్ని ప్రోత్సహించడం ద్వారా సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆద్య సర్ సంఘచాలక్ ప్రణామ్, పథసంచలన్ లో స్వయంసేవకులు గణవేష్ దుస్తులు ధరించి క్రమశిక్షణతో సంఘ నినాదాలతో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా వీక్షించారు.ఆర్.ఎస్.ఎస్. యలమంచిలి ఖండ కార్యవాహ చింతకాయల రాజు మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన సంఘ నాయకులు, కార్యకర్తలు, స్వయంసేవకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ నూకంభిక అమ్మవారిని దర్శించుకున్న

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, శాసనసభ్యులు

## గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు






**అనకాపల్లి, మార్చి 30, ప్రభాత వార్త :**

అనకాపల్లి శ్రీ నూకాంభిక అమ్మవారిని ఆదివారం శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఘన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఎస్. పి. తుహిన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఆర్ డి ఒ షేక్ అయిషా, ఉత్సవ కమిటీ చైర్మన్ పీల నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ వెంపలి రాంబాబు పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి, జిల్లా దేవాదాయశాఖ అధికారి సుధారాణి, దాడి రత్నాకర్, ఆలయ ధర్మకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.

## వెంకన్న సన్నిధిలో పంచాంగ శ్రవణం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ఉపమాక వెంకన్న సన్నిధిలో ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరి గింది. ఆలయ ఆస్థాన మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులను వుంచి ప్రత్యేక పూజలు చేసి, హా రతులిచ్చారు.అనంతరం ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. ద్వాదశ రాశుల ఫలితాల గురించి, దేశ, రాష్ట్ర సామాజిక, వాతావరణ పరిస్థితుల గురించి వివరించారు. నవగ్రహాల సంచారం గురించి తెలియజేశారు. శని ప్రభావం ఏయే రాశులపై వుంటుందో ప్రసాదాచార్యులు వివరించారు. దేవగురువైన బృహస్పతి సంచారం గురించి సమగ్రంగా తెలియజేశా రు. కార్యక్రమంలోఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలలో కనిపించిన నెలవంక

### ఆదివారం గల్ఫ్ దేశాలలో రంజాన్



గల్ఫ్ దేశాలలో షవ్వాల్ నెల వంక దర్శనమిచ్చింది. గల్ఫ్ దేశాలలో ఆదివారం రంజాన్ పండుగ జరుగనుంది. ఇస్లామిక్ ఆచరణల ప్రకారం రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ప్రారంభిస్తారు షవ్వాల్ నెల వంక కనిపించడం తో ఉపవాస దీక్ష ను విరమిస్తారు. రంజాన్ పండుగను వైభవంగా జరుపుకుంటారు. అయితే భారత దేశంలో నెలవంక కనిపించిన అనంతరం ఉపవాస దీక్షలు విరమిస్తారు. ఆదివారం భారత్ లో నెలవంక దర్శనమిస్తే సోమవారం భారత్ లో రంజాన్ పండుగ వేడుకలు ను జరుపు కుంటామని ముస్లిం మత పెద్దలు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బైకుల దగ్ధం కేసులో మహిళ అరెస్ట్

### భరత్ అనే వ్యక్తితో వివాదమే కారణం

### అగ్గిపుల్లతో బండి పై వున్న కవర్ కు నిప్పు పెట్టిన వైనం



**( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగరంలోని ,టూ టౌన్ పరిధి సింగ్ హోటల్ జంక్షసన్ దరిలో ఒక అపార్ట్మెంటు సె ల్లార్ లో జరిగిన బైకుల దగ్ధం కేసులో పోలీసులు ఓ మహిళను అరెస్ట్ చేశారు.. శనివారం తెల్లవారి జామున జరిగిన అగ్ని ప్రమాదంలో 18 బైకులు కాలి బూడిదైన విషయం తెలిసిందే.. అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న భరత్ అనే వ్యక్తి తో ఆమెకి వున్న వివాదం కారణంగా అతనికి నష్టం కలిగించాలనే ఉద్దేశ్యంతో ఆమె ఒక్కరే ఆ సమయంలో వచ్చి ముందుగా సదరు భరత్ మూడు రోజుల క్రితం కొనుక్కున్న క్రొత్త బైక్ ను తాను తెచ్చుకున్న అగ్గిపుల్లతో బండి పై వున్న కవర్ కు నిప్పు పెట్టింది,.ఆ బండి పై రేగిన మంటలు వలన ఆ ప్రక్కనే వున్న మిగతా బైక్ లకు కూడా మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధం అయ్యాయి..ఈ ఘటనకు పాల్పడిన నిందితురాలిని సీసీ కెమెరాలు ఆధారంగా, 12 గంటల వ్యవధిలోనే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.. త్వరితగతిన ఈ కేసులో నిదుతురాలని అరెస్ట్ చేసిన 2 టౌన్ పోలీసులను సీపీ శంఖబ్రత, జోన్-1 డీసీపీ అజిత వేదెండ్ల అభినందించారు..

## ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు



**అనకాపల్లి, మార్చి 30, ప్రభాత వార్త :**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాధి వేడుకలు అనకాపల్లి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి శ్రీ నూకాంబిక ఆలయంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్థానిక జగన్నాధస్వామి ఆలయ పండితులు బంకుపల్లి సత్యనారాయణ పంచాంగ శ్రవణం గావించారు. అనంతరం అర్చకులకు సన్మానం చేసారు. కార్యక్రమంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాధి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు కలుగజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ నూకాంబిక అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందదాయకమని, అమ్మవారి సన్నిధిలోనే ఉగాధి పండుగ కుటుంబ సమేతంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన జిల్లాయంత్రాగానికి మంత్రి అనిత అభినందనలు తెలిపారు.

## అనాథ బాల బాలికలకు క్రికెట్ మ్యాచ్ చూడడానికి

## అవకాశం కల్పించిన సీపీ శంఖబ్రత భాగ్చి



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

విశాఖ నగరంలో ఆదివారం ఏసీఏ- విడిసిఏ స్టేడియంలో ఢిల్లి క్యాపిటల్ , సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ను స్టేడియంలో ప్రత్యక్షంగా చూడడానికి 65 మంద అనాథ బాల బాలికలకు సీపీ శంఖబ్రత భాగ్చి అవకాశం కల్పించారు. భీమిలి ఎస్.ఓ.ఎస్ ఆర్గనైజేషన్ నుండి 45 మంది, గాజువాకకు చెందినటువంటి డిజైర్ ఆర్గనైజేషన్ నుండి 20 మంది మొత్తంగా 65 మంది అనాథ బాలబాలికలు సిపి తో స్టేడియంలో కలిసి క్రికెట్ ను వీక్షించారు ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత భాగ్చి పిల్లల్తో ముచ్చడించారు. ఇటువంటి అరుదైన అవకాశం కల్పించిన సిపి కి పిల్లలు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇంత వరకు తాము ఇటువంటి అవకాశం ఎప్పుడూ పొందలేదని, తమకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సిపి తో ఫోటోలు దిగారు.

## ఢిల్లీ క్యాపిటల్స్ వెర్సెస్ సన్ రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ కు

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

## పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త) :**



విశాఖలో ఏసీఏ - విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్ , సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ కు నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసారు. క్రికెట్ ను వీక్షించడానికి వచ్చే వారికీ ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అన్నీ చర్యలు చేపట్టారు. స్టేడియం పరిసర ప్రాంతాలు మొత్తం డ్రోన్లను వినియోగిస్తూ నిరంతరం అప్రమత్తంగా పర్యవేక్షించారు. ప్రజల సహాయార్థం సిటీ పోలీసులు స్టేడియం చుట్టూ ఎనిమిది చోట్ల కెన్ ఐ హెల్ప్ యూ అనే బోర్డులను ఏర్పాటు చేసి క్రికెట్ అభిమానుల యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ వారికి తగిన సూచనలు ఇచ్చారు. సిపి ఆదేశాలతో క్రికెట్ మ్యాచ్ సందర్భముగా చిన్నారులు తప్పిపోకుండా అధునాతన సాంకేతికత రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్.ఎఫ్.ఐ.డి) ను వినియోగించి, చిన్నారులు తప్పిపోకుండా తల్లి దండ్రులకు భరోసా ఇచ్చారు .

# ముస్లిం జర్నలిస్టులకు రంజాన్ తోఫా

### 13 మందికి 26,000 నగదు కానుక.

### ఉగాది సందర్భంగా శుభాకాంక్షలు.



**అక్కయ్య పాలెం, మార్చి 30 ప్రభాతవార్త**

విశాఖ నగరంలో సుదీర్ఘకాలం నుంచి జర్నలిజంలో సేవలు అందిస్తున్న 13 మంది ముస్లిం జర్నలిస్టులకు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు రంజాన్ తోఫా అందజేశారు.ఈ మేరకు ఆదివారం అక్కయ్య పాలెంలోని తన కార్యాలయము లో ఒక్కొక్కరికి రూ 2000 చొప్పున 13 మందికి 26000 నగదును శ్రీను బాబు కానుక గా అందచేశారు..ఈ సందర్బంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గడచిన 12 ఏళ్లుగా ప్రతి ఏటా కూడా ముస్లిం జర్నలిస్ట్ లకు రంజాన్ తోఫాను అందజేయడం జరుగుతుందన్నారు. తన పరిధి మేరకు వారికి రంజాన్ తోఫా అందజేస్తూ వస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు. ఆరోగ్యంగా సుఖంగా ఉండాలన్నదే తన అభిమతమన్నారు. అలాగే జర్నలిస్ట్ లకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మరి కొంతమంది జర్నలిస్టులకు ఉగాది కానుకలను శ్రీనుబాబు అందజేశారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు నిరంతరం కృషి చేస్తామన్నారు.

## ఐసీసీ చైర్మన్ జైషాతో కలిసి ఢిల్లీ-హైదరాబాద్ మధ్య ఐపీఎల్ మ్యాచ్ వీక్షించిన మంత్రి లోకేష్

(7వ పేజీ నుంచి తరువాయి)



భరత్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, ఇతర ఏసీఈ అపెక్స్ మెంబర్స్ పాల్గొన్నారు. అంతకుముందు విశాఖ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఐసీసీ చైర్మన్ జైషాకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

# ఢిల్లీ ఘన విజయం...




(7వ పేజీ నుంచి తరువాయి)

బౌలింగ్ ను మిచెల్ స్టార్క్ ప్రారంభించారు. ట్రా విస్ హెడ్ రెండు ఫోర్ లతో విజేత ప్రియుల ను ఉర్రూతలూగించారు. తొలి ఓవర్ లోనే అభిషేక్ రన్ అవుట్ అయ్యాడు. మొదటి ఓవర్ మూసేసరికి 11 పరుగులు చేయగా ఒక వికెట్ పడిపోయింది. ముఖేష్ కుమార్ బౌలింగ్ లో ఇషాన్ కిషన్ ప్యాడ్ లకు తగలడంతో బౌలర్లు అవుట్ అపిల్ చేయడంతో థర్డ్ ఎన్టీఆర్ నాటౌట్ గా ప్రకటించారు. దీంతో ఇషాన్ కిషన్ కు ఒక లైఫ్ వచ్చింది. వెంటనే ఇషాన్ కిషన్ క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. తర్వాత నితీష్ కుమార్ రెడ్డి డక్ అవుట్ అయ్యాడు. దీంతో హైదరాబాద్ సన్ రైజర్స్ కష్టాల్లోకి జారుకున్నారు. అనికేత్ వర్మ క్రీజ్ లోకి వచ్చాడు. ట్రావిస్ హెడ్ నిలకడగా ఆడటం ప్రారంభించాడు. 22 పరుగులు చేసిన తర్వాత ట్రావిస్ వికెట్ కీపర్ కి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. అక్షర పటేల్ బౌలింగ్ లో అనికేత్ వర్మకు లైఫ్ వచ్చింది. అయినప్పటికీ వరుసగా రెండు సిక్స్ లు బాధి అనికేత్ వర్మ దూకుడుగా ఆడాడు. 10 ఓవర్లకు స్కోరు 105 పరుగులు తీయగా 4 వికెట్ల పడిపోయాయి. తర్వాత ఆరో వికెట్ గా అభినవ్ మనోహర్ అవుట్ అయ్యాడు. 13 ఓవర్లకు స్కోరు 121 పరువులు తీయగా 6 వికెట్లు కోల్పోయారు. 34 బంతులలో అనికేత్ వర్మ హాఫ్ సెంచరీ చేశారు. ఐపీఎల్ లో అనికేత్ వర్మ కు తొలి హాఫ్ సెంచరీ. కెమిన్స్ 2 పరువులు చేసి వెనుతిరిగాడు. 14 ఓవర్లకు స్కోరు 123 పరువులు చేయగా 7 వికెట్లు కోల్పోయారు. తరువాత 74 పరుగులు చేసి అవుట్ అయ్యారు. 16 ఓవర్లకు స్కోరు 148 పరుగులు చేయగా 8 వికెట్లు కోల్పోయారు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ లో హర్షల్ పటేల్ అక్షరకు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ లోనే వియాన్ ముల్డర్ 9 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 18.4 ఓవర్లకు 163 పరుగులకు సన్రైజర్స్ హైదరాబాద్ ఆల్ అవుట్ అయ్యారు. తర్వాత బరిలో దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. జెక్ ఫ్రీజర్ , డూప్లెస్ ఇన్ క్రీజులోకి వచ్చారు. మహమ్మద్ షమీ వేసిన ఓవర్లో రెండు రెండు రన్ లు మాత్రమే ఇచ్చి అద్భుతంగా బౌలింగ్ చేశారు. జెక్ ఫ్రీజర్ మొదటి సిక్స్ కొట్టాడు. రెండు ఓవర్లకు స్కోరు 11 పరుగులు ఇచ్చారు. శమీ వేసిన బంతులలో వరుసుగా 6,4,4 కొట్టి 15 పరుగులు చేశారు. డుప్లేసీన్ దూకుడుగా ఆడడం ప్రారంభించి 45 పరుగులు చేశాడు. 8 వ ఓవర్ కు స్కోరు 74 పరుగులు చేశారు. డుప్లేసీన్ 26 బంతులలో హాఫ్ సెంచరీ చేసేసాడు. ఐపీఎల్ లో ఈయన 37వ అర్థ సెంచరీగా నమోదు చేసుకున్నాడు. వెనువెంటనే అన్సారి బౌలింగ్లో క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు.

తరువాత జేక్ ప్రైజర్ ఔట్ అయ్యాడు. దీంతో క్రీజులోకి కే ఎల్ రాహుల్ వచ్చాడు. స్కోరు 10 ఓవర్లకు 96 పరుగులు తీగ రెండు వికెట్లు కోల్పోయారు. రాహుల్ షమీ బౌలింగ్ లో 1 సిక్స్ 2 ఫోర్ లను అవలీలగా బాదేశారు. దూకుడుగా ఆడుతున్న రాహుల్ ను జిషన్ అన్సారి ఎబిలియన్ దారి పట్టించాడు. 12 ఓవర్లకు స్కోరు 119 పరుగులు చెయ్యగా 3 వికెట్లు కోల్పోయారు. ఢిల్లీ బ్యాటర్లు నిలకడగా ఆడడం ప్రారంభించారు. 13 ఓవర్లకు స్కోరు 128 పరుగులు చేయగా 3 వికెట్లు కోల్పోయారు. అభిషేక్ పోరేల్ నిలకడగా బ్యాటింగ్ చేసి ఒక సిక్స్ కొట్టాడు. 14 ఓవర్లకు స్కోరు 142 పరుగులు చేయగా 3 వికెట్లు కోల్పోయారు.

ఢిల్లీ విజయానికి 30 బంతుల్లో 14 రన్స్ కావాల్సి ఉండేది. హర్షల్ పటేల్ వేసిన ఓవర్లో ఎనిమిది పరుగులు తీశారు . 15 ఓవర్లకు స్కోరు 150 పరుగులు చేయగా 3 వికెట్లు పడిపోయాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ మీద ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్లు తేడాతో ఘనవిజయాన్ని సాధించారు. 16 ఓవర్ లోనే 166 పరుగులు చేశారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 31 మార్చి 2025




# గల్ఫ్ దేశాలలో కనిపించిన నెలవంక

ఆదివారం గల్ఫ్ దేశాలలో రంజాన్

వివరాలు 6లో..

# ఐసీసీ చైర్మన్ జైషాతో కలిసి ఢిల్లీ-హైదరాబాద్ మధ్య ఐపీఎల్ మ్యాచ్ వీక్షించిన మంత్రి లోకేష్



**విశాఖపట్నం, మార్చి 30, ప్రభాత వార్త :** విశాఖ క్రికెట్ స్టేడియానికి చేరుకున్న మంత్రి లోకేష్, ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీలకు ఘనస్వాగతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, ఇతర సభ్యులు ఘన స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ ను శాలువాతో ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని సత్కరించి మొమెంటో బహూకరణ చేశారు. అనంతరం స్టేడియం పునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నితో కలిసి శిలాఫలకాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ

తరువాయి 6లో..








# ఢిల్లీ ఘన విజయం...

**విశాఖలో హైదరాబాద్ కు ఘోర పరాజయం..**
**ఐపీఎల్ భాగంగా హైదరాబాద్లో జరిగిన మ్యాచ్లో 7 వికెట్ల తేడాతో దిల్లీ ఘన విజయం**
**164 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.**
**డూప్లెసిస్(50) హాఫ్ సెంచరీ**
**జేక్ ఫ్రైజర్(38), కేఎల్ రాహుల్(15) పరుగులు చేశారు.**
**అభిషేక్ పోరెల్(34), స్టబ్స్(21)నాటౌట్గా నిలిచారు.**
**హైదరాబాద్ బౌలర్లలో జీషన్ అన్సారీ ఒక్కడే మూడు వికెట్లు తీశాడు.**
**ఐపీఎల్ మ్యాచ్ వీక్షించేందుకు ఐసీసీ చైర్మన్ జైషా , ఏపీ మంత్రి నారా లోకేష్, ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు**

**విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త** సన్ రైజర్స్ హైదరాబాద్ మీద ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్లు తేడాతో ఘనవిజయాన్ని సాధించారు. 16 ఓవర్ లోనే 166 పరుగులు చేశారు. ఆదివారం విశాఖ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ఆదివారం జరిగింది. టాస్ గెలిచిన ప్యాట్ కమిన్స్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. అభిషేక్, హెడ్ ఓపెనర్లుగా బరిలో దిగారు. ఢిల్లీ

తరువాయి 6లో..







## ఢిల్లీ క్యాపిటల్స్ వెర్సెస్ సన్ రైజర్స్ హైదరాబాద్

మ్యాచ్ కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి

- మిగతా 6లో..

వివరాలు 6లో..

## ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు

ప్రజలందరికి ఉగాధి శుభాకాంక్షలు

నూతన సంత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలి

పంచాగ శ్రవణం కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత



## ఉగాది వేడుకల్లో విశాఖ కలెక్టర్



**విశాఖపట్నం, మార్చి 30, ప్రభాత వార్త :** సిరిపురంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఉగాది వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

ఎంపీ ఎం శ్రీ భరత్



**విశాఖపట్నం, మార్చి 30, ప్రభాత వార్త :** ఉగాది సందర్భంగా ఆదివారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన ఉగాది వేడుకలలో ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ తెలుగువారు అత్యంత ప్రీతి పాత్రంగా జరుపుకునే ఉగాది పండుగ సెంటిమెంట్ తో కూడుకున్నదని అన్నారు ఉగాది పండుగను జిల్లా పార్టీ కార్యాలయంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు . కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పడిన కష్టాలు వర్ణనాతీతమని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఈ ఉగాది నుండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం నేతలు వేద పండితుల ఆశీస్సులు అందుకున్నారు. పండితులు చేసిన పంచాంగ శ్రవణాన్ని ఆస్వాదించారు. కూటమి పాలన లో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్లంకి భరత్ టిడిపి నాయకులు రాజమండ్రి నారాయణ, తమ్మిన విజయ్ కుమార్, వానపల్లి ఫణి గాయత్రి కుమారి, ఈతలపాక సుజాత, తోటా రత్నం ,గణ గళ్ళ సత్య , తోట శ్రీదేవి విల్లూరి తిరుమల దేవి, పొడుగు కుమార్ కోట నరేష్, నక్కా పద్మావతి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పెషేంట్‌కు ధైర్యం చెప్పిన హోంమంత్రి

**ధైర్యాన్ని మించిన మెడిసన్ లేదు**

**విడియో కాల్ లో లతశ్రీతో హెూం మంత్రి అనిత**



**విశాఖపట్నం, మార్చి 30, ప్రభాత వార్త :** రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను ఓ క్యాన్సర్ పెషేంట్ కోరారు.శ్రీకాకుళంకు చెందిన లతశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ఆమె ఇటీవల తరచూ టీవీల్లో రాష్ట్ర హెూం మంత్రి అనితను చూసేవారు.. అసెంబ్లీ సమావేశాల్లోనూ, పలు సభలు సమావేశాల్లో మంత్రి మాట్లాడిన తీరు ఆమెను ఎంతగానో ఆకట్టు కున్నాయని, ఈ నేపథ్యంలో హెూం మంత్రి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను లతశ్రీ తన భర్త ఆనంద్ కు తెలిపారు. ఆనంద్ కొంతమంది సన్నిహితుల ద్వారా ఆ సమాచారాన్ని మంత్రి అనితకు తెలియజేశారు. లత శ్రీతో మంత్రి అనిత విడియో కాల్ లో ఈరోజు మాట్లాడారు. ధైర్యాన్ని మించిన మెడిసన్ లేదని లతశ్రీకు ధైర్యం చెప్పారు. పెద్ద పెద్ద ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నవారు కూడా తిరిగి ఆరోగ్యంగా కోలుకుంటున్నారని, త్వరలోనే శ్రీకాకుళం వచ్చి,మిమ్మల్ని కలుస్తానన్నారు. ఎప్పుడైన మాట్లాడాలనిపిస్తే-నాకు వెంటనే ఫోన్ చెయ్యాలని చెబుతూ లతశ్రీ కి హెూం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.



## శ్రీ నూకంభిక అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించికున్న హోంమంత్రి అనిత

అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అనిత

- వార్త 6లో..

## రాంబిల్లిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

ముఖ్య అతిథిగా హాజరైన బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి

- వార్త 6లో..



## పద్మనాభంలో ఉగాదికి భక్తులతో కళకళలాడిన ఆలయాలు.



పద్మనాభం, మార్చి 30,ప్రభాతవార్త:

విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో ఉన్న ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. పద్మనాభంలో ఉన్న అనంతపద్మనాభస్వామి, గెద్దపటలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి,పలు గ్రామాలలలో ఉన్న శివాలయాలు, రామాలయాలలో భక్తులు ఉదయం నుండి విశేష పూజలు చేసారు. అలాగే ఆలయాలను మామిడి తోరణాలతో అలంకరించారు.వ

## మత సామరస్యంతోనే దేశం పురోభివృద్ధి

జగదాంబ మార్చి 30 ప్రభాతవార్త

రంజాన్ సంధర్భాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రెలీజియస్ ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ ఎల్ బి కాలేజీ ప్రాంగణంలో గల గాంధీ సెంటర్ లో మత సమైక్యత అంశం పై సదస్సు నిర్వహించారు. తొలుత సర్వ మత ప్రార్ధనలు చేసారు. సదస్సుకు సంస్థ చైర్మన్ నరవ ప్రకాశ రావు అధ్యక్షత వహించారు. హిందువులకు ఉగాది, క్రైస్తవులకు లెంట్ సీజన్, ముస్లింలకు రంజాన్ ప్రాముఖ్యతను గురుంచి మాట్లాడారు. ఇది మత సమైక్యతకు నిదర్శనం అన్నారు. వక్తలు మాటలాడుతూ మత సామరస్యం ద్వారానే దేశం పురొభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య వి బాల మోహన్ దాస్, ఆచార్య ఎస్.ఎం.ఇక్బాల్, ఎం ఏ. అబ్దుల్ రజాక్, ఎల్ ప్రజ్ఞాన కుమార్, డాక్టర్ జోస్ తదితరులు పాల్గొన్నారు

## భక్తుల రద్దీతో పోటెత్తిన ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం





భీమునిపట్నం మార్చి 30 ప్రభాత వార్త

ఉగాది పర్వదినం పురస్కరించుకొని భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఉగాది సందర్భంగా ప్రత్యేక అలంకరణలో శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న భక్తులు తన్మయత్వం చెందారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, ఆలయ బోర్డు సభ్యులు కలిగొట్ల. శ్రీరామ్మూర్తి, కలిగొట్ల. సూర్యనారాయణమూర్తి, బాలాజీ రావులు స్వామివారికి అర్చిత సేవ, అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

## కళా రత్నా పురస్కారానికి చలపతిరావు ఎంపిక..!



గాజువాక,మార్చి 30,ప్రభాతవార్త :

చిత్రకళా విశ్లేషణ, రచన, విమర్శ నిర్వహణలలో అర్ధ శతాబ్దంగా అంకితభావం చిత్త శుద్ధితో కృషి చేస్తున్న ప్రముఖ వక్త సుంకర చలపతిరావును కళారత్న పురస్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రభుత్వపరంగా పురస్కారం ప్రకటించడంతో చిత్రకళా రంగం,స్నేహితులు,బంధువులు ఆనందం వ్యక్తం చేస్తుంది. పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59వ వార్డులో నివాసం ఉంటున్న ఆయనకు ముందుగా అనేక మంది శుభాకాంక్షలు తెలియజేసారు. 1971 సం.లో తొలిసారి ఒక చిత్ర కళా ప్రదర్శన గురించి ఆయన చిత్రకళా గురువు వెల్లటూరి పూర్ణానంద శర్మ సహకారంతో రచించారు. నాటినుండి ఇప్పటివరకు అనేక దిన, వార,మాస పత్రిక ల్లో చిత్రకళా చిత్రకారులు కళా ప్రదర్శనల గురించి ఐదు వందల వ్యాసాలు రచించారు. ప్రముఖ చిత్రకారులైన వడ్డాది పాపయ్య, ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఆశపు అప్పారావు శాలా పద్మ, మరగంటి సీతారామచార్యులు, అద్దంకి వెంకటేశ్వరరావు కొమ్మోజు నరసింహచార్యులు లాంటి ఎందరో ప్రముఖులను కళాభిమానులకు పరిచయం చేసింది చలపతి రావే అంటే అతిశయోక్తి కాదేమో. ఆంధ్ర చిత్ర శిల్పులు చిత్ర కళా రత్నాలు రంగుల రారాజు వడ్డాది పాపయ్య, దామెర్ల రామారావు, జాతిరత్నం వడ్డాది పాపయ్య, రాజా రవి వర్మ, చిత్రకళా వైభవం వంటి చిత్రకళ గ్రంథాలు రచించి ప్రచురించారు.ఇవి కాక విశ్వ చిత్ర కళా మాసపత్రికకు చిత్రకళ పరిషత్ రజతోత్సవ సంచిక, లేఖలు, రాగతి పండరి ఆత్మకథ, చిత్ర కళా చరిత్ర, వపా శతజయంతి సంచిక, వపా కార్టూన్లు, రత్న చిత్ర తదితర గ్రంథాలకు సంపాదకులుగా వివహరించారు. నవరంగ్ చిత్ర కళా నికేతన్ వెల్లటూరు, షిప్ యార్డ్ రచయితల సంఘం వ్యవస్థాపకులలో ఆయన ఒకరు విశాఖకు చెందిన లలిత కళా పరిషత్ సహాయ కార్యదర్శిగా చిత్ర కళా పరిషత్తుకు ప్రధాన కార్యదర్శిగా మూడున్నర దశాబ్దాలు ఉండి విశాఖలో అనేక చిత్రకళా పోటీలు ప్రదర్శనలు నిర్వహించారు. 1989 సం.లో లలిత కళా అకాడమీ న్యూఢిల్లీ నిర్వహించిన జాతీయస్థాయి సెమినార్లో పాల్గొన్నారు. వెల్లటూరు, విజయవాడ, గన్నవరం, పాలకొల్లు, రాజమండ్రి, అనకాపల్లి, అమలాపురం, చోడవరం, పార్వతిపురం, శ్రీకాకుళం లో జరిగిన సమావేశాల్లో సన్మానాలు సత్కారాలు పొందారు. చిత్ర కళా పరిషత్ ద్వారా యారాడ, సింహాచలం, భీమిలి, కోణార్క్ లో చిత్రకళ శిభిరాలు జయప్రదంగా నిర్వహించారు.చిత్రకళ పై తెలుగులో వచ్చిన 100కు పైగా గ్రంధాలు సావనీర్లు చలపతిరావు వద్ద ఉన్నాయి. ఆకాశవాణి విశాఖ కేంద్రం నుండి గత పాతికేళ్లల్లో అనేక ప్రసంగాలు చేశారు. వపా, ఏ. వి. ఎస్. ఆర్.జోష్యులు, రావు వెంకట్రావు వంటి పలువురు సీనియర్ చిత్రకారులు ఒరిజినల్ చిత్రాలు ఆయన వద్ద ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్ర కళా రంగానికి ఆయన చేసే సేవల్ని గుర్తించడం అంటే తెలుగు చిత్రకళను గుర్తించడమేనని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం మైన కళా రత్న ను ఈనెల 30 న విజయవాడలో తుమ్మపల్లి కళాక్షేత్రంలో అందజేస్తారు. అవార్డు క్రింద రూ 50 వేల,నగదు హంస ప్రతిమ, శాలువా, ప్రశంసా పత్రం అందజేయనున్నారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ట్రస్టీగా చెరువు రామకోటయ్య





విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రీజియన్ ట్రస్టీగా చెరువు రామకోటయ్యను నియమించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ట్రస్టీగా నియమిస్తూ ఆయనను సత్కరించారు. చెరువు రామకోటయ్య బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ కు అధ్యక్షుడు గాను జాతీయ కౌన్సిల్ సభ్యులుగాను సేవలందించారు. ఈ క్రమంలో 2025-27 సంవత్సరానికి ఈ నూతన కమిటీలో ట్రస్టీగా వ్యవహరిస్తారు. ఈ నియమకం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. రాష్ట్ర అధ్యక్షులుగా, జాతీయ ఉపాధ్యక్ష్యులుగా, పలు జాతీయ కమిటీలలో అధ్యక్షులుగాను గత 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వస్తున్నారు. ఉత్తమ బిల్డర్ గా జాతీయ అవార్డులు పొందిన చెరువు రామకోటయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రీజియన్ టేస్టీగా నియమితులవడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ భారతదేశ నిర్మాణ రంగం యొక్క మెరుగుదలకు ఖచ్చితంగా దోహదం చేస్తుందని, పరిశ్రమను రూపొందించడంలో, సరసమైన విధానాల కోసం వాదించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడడంలో దీర్ఘకాలిక పాత్ర ఈ నియామకాన్ని గుర్తించదగినదిగా చేస్తుందన్నారు. ఉదాహరణకు, ధర వైవిధ్య నిబంధన, కాంట్రాక్ట్ ఒప్పందాలను స్థిరీకరించడంలో, అస్థిర మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి బిల్డర్లను రక్షించడంలో కీలకమైన అంశంగా చెప్పారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రోగ్రామర్లు, రియల్ ఎస్టేట్ బిల్డర్స్ యొక్క చాలా మంది కార్యనిర్వాహకులు, భారతదేశంలో నిర్మాణ సంస్థలు,బిల్డర్స్ అసోసియేషన్ గొడుగు కింద ఉన్నాయని పేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పాండ్రంగి గ్రామ జెట్లమ్మతల్లి సిరిమాను పండుగ.





పద్మనాభం, మార్చి 30, ప్రభాతవార్త :

మండలంలో పాండ్రంగి గ్రామంలో కొలువు దీరిన జెట్లమ్మతల్లి అమ్మవారి సిరిమాను పండుగను గ్రామపెద్దలు,యువకులు, ప్రజలు సూచినలు మేరకు రాజికీయాలకు అతీతంగా నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మెన్ ఆర్.ఎస్. పవనకుమార్ అన్నారు. పండగ నిర్వాహణపై ఆదివారం అమ్మావారి ఆలయంలో గ్రామ పెద్దలు, యువకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మాట్లాడిన కుమారరాజు,రామరాజు మహేష,అప్పారావులు గ్రామస్థులను అడిగి వారు తెలిపిన అంగీకారం మేరకు ఈ ఉత్సవంను నిర్వహిస్తున్నట్లు పవనకుమార్ చెప్పారు. అయితే మేనెల 12 న అమ్మావారి తొలేళ్ళు,13 న సరిమాను ఉత్సవంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అలాగే ఏప్రల్ 16 న సరిమాను చెట్టుకొట్టుట కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఆరు సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఉత్సవంను విజయవంతం చేయాలని కోరారు.

## బల్దేవ్స్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త

అంతరించిపోతున్న కళలలో కర్ర సాము ఒకటని వాటిని ఈనాటి తరానికి అనేక సంవత్సరాలుగా నేర్పిస్తున్న బి. ఏ లక్ష్మణ్ దేవ్ ను సెంట్రల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సెక్రెటరీ రాము కొని ఆడారు. ఆదివారం ఉగాది సందర్భంగా బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ (కర్ర సాము, కత్తి సాము) ఆధ్వర్యంలో సెంట్రల్ పార్క్ లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ పార్క్ సెక్రెటరీ రాము తో పాటు పార్కు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలు ఎంతో చక్కగా కర్ర సాము, కత్తి సాము చేస్తున్నారని ఈ విద్య చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని వారు చెప్పారు. మరి ఎంతోమందికి ఈ విద్యను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ దేవ్ కి సూచించారు. ముందుగా చిన్నారులు చేసిన కర్ర సాము పలువురుని ఆకర్షించాయి. అనంతరం అందరికీ ఉగాది ప్రసాదం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పొట్నూరు నూకాలమ్మ ఉత్సవం.





పద్మనాభం, మార్చి 30,ప్రభాతవార్త:

మండలంలో పొట్నూరు గ్రామ ప్రారంభంలో కొలువుదీరిన నూకాలమ్మ అమ్మవారి ఉత్సవం ఆదివారం ఉగాదితో ఘనంగా ముగిసింది.ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన తీర్ధమహొత్సవానికి భక్తులు తరలివచ్చారు.అలాగే అమ్మవారి దర్శినానికి భక్తులు బారులు తీరారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు చేసారు. ముందురోజు రథోత్సవం నిర్వహించారు.

## విశాఖను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### ప్రభుత్వ విప్పు గణబాబు, శాప్ చైర్మన్ రవి నాయుడు



గోపాలపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీతో అన్ని వనరులతో కూడి ఉన్న విశాఖను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. ఆదివారం వారిద్దరూ కలిసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న ఇండోర్ స్టేడియం ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల నుంచి వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, కబడ్డీ, ఫుట్బాల్, హాకీ తదితర క్రీడల్లో అంతర్జాతీయ క్రీడాకారులు వెలుగులోకి వచ్చారన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి ఉన్నత ప్రామాణికాలతో కూడుకున్నటువంటి తర్ఫీదు అందించి తద్వారా ఒలంపిక్స్ వంటి ప్రతిష్టాత్మక పోటీలకు ఎంపిక అయ్యేలా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ మూడు శాతానికి పెంచారని వివరించారు.

**ఇండోర్ స్టేడియం కు మహర్దశ:**

గోపాలపట్నం ఇండోర్ స్టేడియం ను మరింతగా మెరుగుపరిచేందుకు అని చర్యలు చేపడతామని సార్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. స్టేడియం పైకప్పుకు సోలార్ ప్యానల్ రూఫింగ్ ద్వారా విద్యుత్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసింది అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. అవసరమైన సిబ్బందిని పూర్తిస్థాయిలో నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఘన బాబు సూచించిన మేరకు చైర్మన్ రవి నాయుడు అంగీకారం తెలిపారు. కార్యక్రమంలో సాఫ్ట్ డిఎస్డివో జూమ్, జీవీఎంసీ అధికారులు, స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఫిట్ నెస్ పై అవగాహన కార్యక్రమం..



విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త :-

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, ఫిట్ నెస్ అనేది చాలా అవసరం. ఉద్యోగం, కుటుంబం, సాంఘిక బాధ్యతలు, వీటి మధ్య మన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సులభం. కానీ, ఫిట్ నెస్ కి సమయం కేటాయించడం మన శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని ప్రముఖ ఇంటర్నేషనల్ ఫిట్నెస్ ట్రైనర్ గ్లోబల్ అథట్లి జాన్ కార్పథక్కిస్ పేర్కొన్నారు.. విశాఖలోని ఎఫ్45 ఫిట్నెస్ సెంటర్లో ఫిట్నెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిట్ నెస్ అంటే కేవలం బరువు తగ్గడం మాత్రమే కాదు. ఇది మన శరీరాన్ని మరియు మనస్సును ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుందన్నారు.. శరీరంలో శక్తి స్థాయిలను పెంచడంతో పాటుగా ఒత్తిడిని తగ్గించడం మంచినిద్ర ని అందించడంతో పాటుగా గుండె జబ్బులు, మధుమేహం మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఫిట్నెస్ అనేది కీలకపాత్ర అన్నారు

## మంత్రి నారా లోకేషన్ కలిసి రూ. 50 లక్షలు విరాళం అందించిన పరమేసు బయోటెక్

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త :-



మానవ అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ను పరమేసు బయోటెక్ లిమిటెడ్ అధినేత ఆనంద స్వరూప్ అదావాని ఆదివారం మర్యాదపరంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా రంగం, సంబంధిత మౌలిక సదుపాయాలు కల్పనకు స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు రూ. 50 లక్షలు విరాళాన్ని అందజేశారు. విద్యాభ్యాసం మెరుగుపరచడానికి సంస్థ యొక్క అంకితభావాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కిచెప్పారు. ఈ దాతృత్వ పారామేసు బయోటెక్ లిమిటెడ్ యొక్క ప్రధాన వ్యాపార కార్యకలాపాలకు మించి సామాజిక అభివృద్ధికి తోడ్పడటం అనే దృష్టిని నొక్కి చెబుతుందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా అవకాశాలు, మౌలిక సదుపాయాలను పెంచడంతో పాటు, 14 రాష్ట్రాలు 4 యూనియన్ భూభాగాలలో, ఇతర దేశాలకు ఎగుమతులతో, పారామేసు బయోటెక్ లిమిటెడ్ గుర్తింపు పొందిన రెండు స్టార్ ఎగుమతి గృహంగా స్థిరపడిందని చెప్పారు. రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లిలో కంపెనీ ఉత్పత్తి సౌకర్యం ఉందని తెలిపారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి ఆర్ధిక సాయం



గాజువాక,మార్చి 30 ప్రభాతవార్త :

జీవీఎంసీ 65 వ వార్డుకి చెందిన క్రీడాకారిణి భవ్యశ్రీ ఇటీవల జరిగిన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచి నేపాల్ లో పది రోజుల శిక్షణకు వెళ్తోన్న ఆమెకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు,తెదేపా రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ ల చేతుల మీదుగా 13 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటి ఆంధ్రప్రదేశ్ కు,ముఖ్యంగా గాజువాక ప్రాంతానికి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.వార్డులో ఇండోర్ స్టేడియం,ఈత కొలను త్వరలోనే క్రీడాకారులకు చేరువ చేయనున్నట్లు తెలిపారు.క్రీడలకు పేదరిక%శీ% అడ్డుకారాదని అన్నారు.భవ్యశ్రీ కి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.కార్యక్రమంలో నాయకులు డివి జగదీష్,కర్రి కృష్ణ,శివంగి నాగేశ్వరరావు,శుక్ల కామేశ్వరరావు, వినోద్,శ్రీను, పద్మ, ఉమాశంకర్, చిట్టిబాబు, కేకే మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు దృష్టికి శిష్ట కరణం సామాజిక సమస్యలు




గాజువాక,మార్చి 30,ప్రభాతవార్త:

కేంద్ర మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణాల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షులు అక్కుమంతి రాజా ఆధ్వర్యంలో ఢిల్లీ ఉడాన్ భవన్ లో ఆదివారం కలిసి పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోబీసీలుగాగుర్తింపు ఉన్నశిష్టకరణాల సామాజికవర్గాన్ని ఓబీసీ లుగా కేంద్రం గుర్తించేవిదంగా కృషి చేస్తానని కేంద్రమంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు శిష్ట కరణాల ప్రతినిధులు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి,గెలుపుకు కృషి చేసినందుకు సంఘం ప్రతినిధులను అభినందించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కుమంతి రాజాను మంత్రి రాంమోహన్నాయుడు శాలువ కప్పి సత్కరించి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. మంత్రిని కలిసిన వారిలో ఓబిసి కన్వీనర్ సింహగిరి పట్నాయక్ ,ప్రధాన కార్యదర్శి మానాపురం గౌరీశంకర్,ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు,శ్రీనివాస్ వీణం, డబ్బీరు శ్రీనువాసరావు, ఆర్ వి.యన్ శర్మ , మురళి, ఉరిటి కిరణ్, శేఖరమహంతి, హేమసుందర్ ఉన్నారు.

## ఘనంగా ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ప్రథమ వార్షికోత్సవం

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త :-



ద్వారకానగర్ శంకరమఠంలో ఐ విఎల్ శాస్త్రి సంగీత సమితి ప్రథమ వార్షికోత్సవం చైర్మన్ ఆకొండి వెంకట్రావు సారధ్యంలో ఘనంగా జరిగింది . ప్రథమ వార్షికోత్సవాన్ని శంకర్ మఠం అధ్యక్షులు డాక్టర్ టి రవిరాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన ప్రసంగిస్తూ దివంగత ఐవిఎల్ శాస్త్రి పేరున సంగీత సంస్థను స్థాపించి తద్వారా నిర్వహించిన సంగీత సేవా కార్యక్రమాలను ప్రశంసించారు . శాస్త్రి గారి జీవితం ఎందరికో ఆదర్శమని అన్నారు . గౌరవ అతిథులుగా జి ఆర్ కే ప్రసాద్ , వివిబి శంకరం , వి ప్రకాశరావు పాల్గొని ఆకొండి వెంకటరావు నిర్వహిస్తున్న సంగీత సేవలను కొనియాడి అభినందించారు . సంస్థ శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు , భక్తి గీతాలు విచ్చేసిన వారందరి హృదయాలను రంజింప జె శాయి . ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ప్రతినిధులు ఏ వెంకట్రావు , కె సుబ్రమణ్యం, పి జగన్ మోహన రావు, వి మధుసూదనరావు , జి మధుబాబు , ఎం నాగేశ్వరరావు , పి వెంకటేశ్వరరావు , శంకరమఠం వేద విద్యార్థులు సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## అంగరంగ వైభవంగా భీమిలి నూకాలమ్మ ఉత్సవాలు



భీమునిపట్నం మార్చి 30 ప్రభాతవార్త





భీమిలి పట్నం ఆరాధ్య దైవం శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు ఉగాది పర్వదినాన అంగరంగ వైభవంగా జరిగాయి. ఉగాది పండుగ పురస్కరించుకుని భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అక్కడికి విచ్చేసిన భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది క్యూ లైన్లో మంచినీరు, ప్రసాదాలు అందించి, కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. వేకువ జాము నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. భీమిలి ఆరాధ్య దైవం నూకాలమ్మను భక్తులు దర్శించుకుని, మొక్కుబడులు చెల్లించుకొని తరించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు విద్యుత్తు కాంతులతో ఏర్పాటు చేసిన లైటింగ్లు అందరినీ ఆహ్లాదపరిచాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండే కాకుండా స్థానిక ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటేతడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భీమిలి పోలీసులు మూడు కిలోమీటర్ల ముందే బారికేట్లు ఏర్పాటుచేసి ట్రాఫిక్ ని ఎక్కడకి అక్కడ మళ్లించి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుతిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.




# గ్రామంలో సందడి

(నక్కపల్లి, ప్రభాతవార్త)

కొత్త అమావాస్య నూకాలమ్మ జాతర సందర్భంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున సంబరాలు అంబరాన్ని అంటాయి. పూజా కార్యక్రమాలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.

# ఘనంగా నూకాలమ్మ సంబరాలు



(నక్కపల్లి, ప్రభాతవార్త

) మండలంలోని కొత్త అమావాస్య సందర్భంగా అన్ని గ్రామాల్లో నూకాలమ్మ సంబరాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. నక్కపల్లి పట్టణంలో ఉన్న అమ్మవారి గుడి వద్ద పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని కోరుతూ ఏరువాక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపులు చేపట్టారు. అమావాస్య పురస్కరించుకొని ఆలయం ఆవరణలో సందడి చేశారు. అమ్మవారిని గ్రామానికి చెందిన పలువురు పెద్దలు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, వీసం నానాజీ తోపాటు పలువురు దర్శించుకున్నారు.

# వైభవంగా ఉగాది వేడుకలు



కసింకోట, మార్చి 30, ప్రభాతవార్త

వైభవంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కసింకోటలోని శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయం, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉగాది వేడుకలు జరుపుకున్నారు. ఇల్ల వద్ద పూజలు జరుపుకొని ఉగాది పచ్చడి రుచి చూశారు. తెలుగు నాట సాంప్రదాయాలను మండల ప్రజలు పాటించారు. కసింకోట శ్రీ నూకంబిక ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు తమ కోర్కెలను అమ్మవారిని దర్శించుకొని తీర్చుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేశారు.

# ఆక్రమణలు తొలగించండి.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని వేంపాడు గ్రామంలో అన్ని వర్గాలకు సంబంధించిన స్మశాన వాటిక ప్రస్తుత పరిస్థితుల్లో ఆక్రమణలకు గురవుతుందని, తక్షణమే ఆక్రమణలను తొలగించాలని ఎంపిటిసి సభ్యులు కుంచే మధు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం తాసిల్దార్ ఈ స్మశాన వాటిక సంబంధించిన భూమి సర్వే చేయించి హద్దులు కేటాయించాలని కోరారు. స్పందించిన తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి తక్షణమే సర్వే చేస్తామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు కలిసిన వారిలో టిడిపి నాయకులు పల్లా రాంబాబు, దారబాల బుజ్జి, స్కూలు చైర్మన్ బాబురావు తదితరులు ఉన్నారు.

# రేబాకలో నిత్యాన్నదానం ప్రారంభం




నక్కపల్లి, మార్చి 30: ప్రభాతవార్త

మండలంలోని రేబాక గ్రామం గూడుపమ్మ వారి శక్తి క్షేత్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో నిత్యన్నదానం ప్రారంభమైంది. దూర ప్రాంతాల నుంచి ఆలయంలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ నిత్యాన్నదానాన్ని ప్రారంభించినట్టు శ్రీహరి రాజు చెప్పారు. ఎవరైనా దూర ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే భక్తులు ముందుగా తెలియజేసినా, వారి కోసం అన్న ప్రసాదాలు సిద్ధం చేస్తామని, 96033 53334 నెంబరుకు కాల్ చేసి . చెప్పవచ్చన్నారు. తెలుగు సంవత్సరాది 'సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ రేబాక గూడుపమ్మతల్లి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేశారు. అమ్మవారి నామంతో ఆలయం మార్మోగిపోయింది. అంతకుముందు ఆలయంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఉపమాకకు చెందిన సిద్ధాంతి గోర్స అప్పలాచారి పంచాంగ శ్రవణం చేశారు.

# హోరా హోరీగా సాగిన గుర్రపు పందాల పోటీలు...

ఎలమంచిలి, మార్చ్ 30, ప్రభాతవార్త:




మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలో ఆదివారం గుర్రపు పందాలు పోటీలు హెూరాహెూరీగా సాగాయి. సోమలింగపాలెం లోనీ నూకాలమ్మ పండుగ సందర్భంగా ఉగాది రోజున ఈ గుర్రపు పందాలు ఏర్పాటు చేసినట్లు జనసేన నాయకురాలు కర్రీ ఝాన్సీ తెలిపారు. ఈ పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ పోటీల్లో మొదటి స్థానం దాడి నూక హనుమంతు ఆర్ఆర్ పేట, రెండో స్థానం మధు అగ్రహారం, మూడో స్థానం చొడమాంబిక గ్రూప్ రామన్నపాలెం, నాలుగో స్థానం సింగపూర్ సత్యనారాయణ, గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు గోపి, పిల్లా రమేష్, కర్రీ స్వామి, పిల్ల గోవింద్, పిల్లా సత్తిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆలయంలో భజన కార్యక్రమం



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీనివాసా భజన భక్త సమాజం ఆధ్వర్యంలో తృతీయ సప్తాహం ( భజన) కార్యక్రమం ఆదివారం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమైంది. ఈ భజన కార్యక్రమం సోమవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతుంది.

# నూకాలమ్మ ఆలయంలో పూజలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి నూకాలమ్మ ఆలయంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తో పాటు వీసం అచ్చి రాజు, కోసూరి శ్రీనివాసరావు, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), దేవరపు వెంకట సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, కొలనాటి దుర్గాప్రసాద్ ,అడ్డూరి భూషణం, గొడుగుల బంగార్రాజు, కోసూరి శ్రీనివాసరావు( బీసీ), నడిగట్ల అప్పన్న తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం వేడుకలు

ఎలమంచిలి ,మార్చ్ 30 ,ప్రభాతవార్త:



పట్టణంలోని ద్వారకా నగర్ త్రిమూర్తులు స్వామి గుడి దగ్గర శ్రీ వీరాంజనేయ స్వామి తీర్థం మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో వీరాంజనేయ స్వామి తీర్థ మహెూత్సవమునకు భారీ ఏర్పాట్లు చేశారు. ఉగాది పర్వదిన సందర్భంగా తెల్లవారుజామునుండే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రము గుడి ప్రాంగణంలో ఏర్పాటు సంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాయంత్రము మెగా డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తీర్థ మహెూత్సంలోనే ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పట్టణ ఎస్సై సావిత్రి బందోబస్తు ఏర్పాటు చేశారు

# నారా లోకేష్‌తో ఐసీసీ ప్రెసిడెంట్ జై షాకు స్వాగతం పలికిన బండారు



వి.మాడుగుల,మార్చి30, ప్రభాతవార్త,:

2025 ఐపీఎల్ క్రికెట్ 10 వ మ్యాచ్ విశాఖపట్నం వేదికగా బోర్డు నిర్వహిస్తుంది. ఆదివారం ఈ మ్యాచ్ నిమిత్తం విచ్చేసిన ఐసీసీ బోర్డు ప్రెసిడెంట్ జైషా విశాఖపట్నం రావడంతో ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు ఐటి మంత్రి నారా లోకేష్ తో కలసి మాజీ మంత్రి ప్రస్తుత మాడుగుల నియోజకవర్గ శాసన సభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి స్వాగతం పలికారు. ఐసీసీ నిర్వహించిన ఐపీఎల్ ఈ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ , సన్రైజ్ హైదరాబాద్ జట్లు తలపడి సన్రైజ్ హైదరాబాద్ ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది.

# రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది:

## జనసేన నేత "బోడపాటి"



( నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్రంలో ఉన్న రైతుల సంక్షేమం కోసం అనేకమైన నూతన సంస్కరణలు తీసుకొచ్చి ఆ సంస్కరణ అమలకు పూర్తిస్థాయిలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అన్నారు. ఉగాది సందర్భంగా పలువురు ముఖ్య కార్యకర్తలతో ఆదివారం మధ్యాహ్నం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం కలిగిన వ్యక్తిని, ఆ.. అనుభవంతోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి కేంద్ర నాయకులు, పౌరు సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లతోపాటు రైతుల సంక్షేమం కోసం వారికి మేలు కలిగే అనేకమైన కార్యక్రమాల కోసం నిత్యం చర్చించి దేశంలోనే ఎక్కడా జరగని విధంగా రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ఒక్కరోజులోనే రాష్ట్రంలోని అనుకున్న లక్ష్యం కంటే అధికంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలు గడవకముందే వారి ఖాతాలో వారి సొమ్ము జమ కావడం ఇది చరిత్ర అన్నారు. ఆ విధంగా ఖరీఫ్లో ఒక ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించారని రైతులు ఎంతో సంతోషించారని శివ దత్తు అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి అటు అధికారులను ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లతో నిత్యం చర్చించి రైతులకు అనుకూలమైన పద్ధతుల్లో ముందడుగులు వేశారని అన్నారు. 8 వేల కోట్ల 138 లక్షల రూపాయలు రైతులు ఖాతాలో ఖరీఫ్ సీజన్లో సేకరించిన ధాన్యం డబ్బును ఒకేసారి ఈ కూటమి ప్రభుత్వం జమ చేయగలిగిందంటే రైతులు కోసం ఏ మేరకు పనిచేస్తుందో అర్థమవుతుందని, ఇప్పటికే రైతులు ఆ విషయాన్ని గమనించి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రానున్న ఖరీఫ్ కి ఇప్పటినుంచి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సూచనలు అనుసరించి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని ఇటీవల జరిగిన పౌరసరఫరాల శాఖ సమీక్ష సమావేశంలో కూడా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏప్రిల్ మొదటి నుంచి రబీకు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రారంభించడం జరుగుతుందని, ఇప్పటికే మంత్రి మనోహర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఉచిత గ్యాస్ కి సంబంధించి మొదటి విడత సోమవారంతో ముగుస్తుందని, ఇప్పటివరకు సుమారు 98 లక్షల మంది వరకు లబ్ధి పొందారని రెండో దఫా ఉచిత గ్యాస్ కార్యక్రమానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి లతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ సహకరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం లో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఊహించిన విధంగా అభివృద్ధికి అడుగులు వేస్తూ నడిపిస్తున్నారని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం ఆమె ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందాలని, ఈ ఏడాది శుభం కలగాలని ఈ సందర్భంగా శివ దత్తు అన్నారు. ఆయనతో పాటు సమావేశంలో జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, ఉపమాక గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, నక్కపల్లి రాజు ఇతరులు ఉన్నారు.



# జాతీయ రహదారిపై భారీ వాహనం

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

నక్కపల్లి జాతీయ రహదారిపై భారీ వాహనం కనిపించింది.! ఈ వాహనం విశాఖపట్నం వైపు వెళుతుంది. జాతీయ రహదారిపై ఈ వాహనం చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యాన్ని గురయ్యారు. రహదారి వెడల్పు ఎంత ఉందో ఆ మేరకు ఈ వాహనం కూడా ఉంది. ఈ వాహనం వెళ్లినంతసేపు ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో హైవే సిబ్బంది చర్యలు చేపట్టారు.

# నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ- ఉపాధి కల్పన.

-సబ్బవరం మార్చ్ 30 ప్రభాతవార్త :

మండలంలోని దేవిపురం గ్రామం దరి ఉన్న డాన్ బాస్కో టెక్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పై పలు కోర్సులలో ఉచితంగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు డాన్ బాస్కో టెక్ ఫీల్డ్ ఆఫీసర్ జె రాజు పియల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. టెన్త్, ఇంటర్ మరియు డిగ్రీ ఛదువుకున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు .రెండు తెలుగు రాష్ట్రాలలోని దూరప్రాంతాలలో నుండి వచ్చి ఉచిత స్కిల్ డెవలప్మెంట్ కోర్సులలో శిక్షణ పొందాలనుకుంటున్న వారికి వేరే సంస్థ వారు ఇదే ప్రాంగణం లో అతి తక్కవ ఫీజులతో హాస్టల్ వసతులతో కల్పిస్తున్నారు. కావున ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు మీ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నెంబర్ 7330821028 సంప్రదించాలని కోరారు.

# లోకేష్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బుద్ధ

అనకాపల్లి, మార్చి 30, ప్రభాత వార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్ విశాఖ విమానాశ్రయం లో కలిసి స్వాగతం పలికారు. హైదరాబాద్ – ఢిల్లీ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ తిలకించడానికి మధ్యాహ్నం విశాఖపట్నం వచ్చారు. విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వావసు నామ సంవత్సరం లో మీరు అనుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

# కోటి మంత్ర యజ్ఞ కార్యక్రమానికి శ్రీకారం

అనకాపల్లి, మార్చి 30, ప్రభాత వార్త :



ఉగాది సందర్భంగా ఓం గం గణపతయే నమః కోటి మంత్ర యజ్ఞ కార్యక్రమం ప్రారంభమైందని వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి తెలిపారు. లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని విఘ్నాలు తొలగించే వినాయకుడి మూలమంత్రం ఓం గం గణపతయే నమః అనే మంత్రమును వాట్సాప్ ద్వారా దేశం నలుమూలల హిందువులు ఎక్కడ ఉన్నా ఈ మంత్ర జపం చేసుకొని ఎన్ని మంత్రములు జపించారో ఆ మంత్రముల సంఖ్యను గ్రూపులో పెట్టాలని కోరారు. ఎక్కువ మంత్రములు జపించిన భక్తులకు ఆధ్యాత్మిక బహుమతులు అందిస్తామని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనములు, కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దర్శనములు, ఆర్థిత సేవలను ఆధ్యాత్మిక బహుమతులుగా భక్తులకు ప్రోత్సాహము ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. 7386613333 అనే వాట్సాప్ నంబర్ ద్వారా మీరు ఈ గ్రూపులో లింక్ ద్వారా జాయిన్ అయ్యి దేశంలో ఎక్కడ ఉన్నా ఈ గ్రూపులో మీరు మంత్రములు జపించి ఎన్ని మంత్రములు జపించారో ఆ మంత్రం సంఖ్యను ఆ గ్రూపులో పెట్టాలని కోరారు. ఇప్పటికే వెస్ట్ బెంగాల్, ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా తదితర ప్రాంతం నుంచి భక్తులు ఈ గ్రూపులో ఉన్నారని తెలిపారు. గత పది సంవత్సరముల నుంచి ఈ కార్యక్రమం ఉగాది రోజు ప్రారంభమై ప్రతి ఏటా వినాయక చవితి నిమజ్జనోత్సవం ముగింపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగి జగన్, పి సోమశేఖర్ పట్నాయక్, బొట్టా చిన్ని, బొబ్బిలి సురేష్ ,ఎన్. శ్రీనివాస్, పెంటకోట వరప్రసాద్ కర్రి భరత్ రేబాక మధు కొయిలాడ గణేష్ ఆలయ ప్రధాన అర్చకులు, సుబ్రహ్మణ్య శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని ఉపమాక క్షేత్రం ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయం త్రం వరకూ భక్తులో కిక్కిరిసిపోయింది. పలు ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి త రలివచ్చారు. క్యూ లైన్లలో నిలబడి స్వామిని దర్శించుకున్నారు. భక్తుల గోత్రనామాలతో ఆలయ ప్రధా నార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలా చార్యులు పూజలు చేశారు. కొండపై వున్న ఆలయంలో స్వామి నిజరూపాన్ని, కింద ఆలయంలో క ల్యాణ వేంకటేశ్వరుడిని భక్తులు దర్శించుకున్నారు. గోవిందనామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తు లందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా పట్నంలోని పలు ఆలయాల్లో భక్తులు దర్శనాల కోసం బారులు తీరారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వీవర్స్ కాలనీ వద్ద వినాయక ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. కారం మిల్లు వీధిలో ఉన్న సాయిబాబా ఆలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఉగాది సందర్భంగా పాయకరావుపేట మంగవరం రోడ్లో ఉన్న పేరంటాలమ్మ జాతర సందర్భంగా పంచదార చిలకలు కొనుగోలు చేయడం అవి ఇంటికి పట్టుకెళ్తే ఆ సంవత్సరం అంతా ఆశీర్వాదకరమని భావించి పట్టుకు వెళ్లడం చేస్తారు. ఆ విధంగా ఆలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ చిలకలను పలువురుకు అందజేసిన దృశ్యం..

(పాయకరావుపేట- ప్రభాతవార్త)

# కిరిడివలస రోడ్డు వెంటనే నిర్మించాలి

## ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆయా ప్రాంత గిరిజనులు

డుంబ్రిగుడ, రూరల్, మార్చి 30ప్రభాత వార్త :

కిరిడివలస రోడ్డు నిర్మాణంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆ గ్రామ గిరిజనులు విమర్శలు గుప్పిస్తున్నారు. మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ, 40 లక్షలు కేటాయించి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్ అప్పగించిన ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి నాలుగేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి పూర్తి చేయకుండా ఒకపక్క అధికారుల నిర్లక్ష్యం, మరోపక్క కాంట్రాక్టులు నిర్లక్ష్యం ఈ నిర్లక్ష్యంతోనే ఆ ప్రాంత గిరిజనులకు శాపంగా మారిందని విమర్శలు గుప్పిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు అంటున్నారు. వర్షాకాలంలో మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావటం లేదని కిరిడీవలస, చిన్న కాగవలస గిరిజనులు కోరుతున్నారు.

## సిఐటియు నేతను పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు.



రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాత వార్త

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజును గిరిజన సంఘం, సిఐటియు, చేతివృత్తులు,ఇతర ప్రజా సంఘాల నాయకులు ఆదివారం రామరాజు ఇంటి వద్ద కలసి పరామర్శించారు. రామరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్ర మాదంలో బైక్ పై నుండి అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ ఆసుపత్రిలో చికిత్స ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం, సిఐటియు డివైఎఫ్ఐ,చేతివృత్తుల సంఘం మండల నాయకులు ఏ అమ్మిరాజు,టి శ్రీనివాసు, ఎం రమేష్, కె గంగరాజు, కె ప్రవీణ్, పాండవుల సత్యనారాయణ పరామర్శించారు. రామరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, సిఐటియు, గిరిజన సంఘం,ఇతర ప్రజాసంఘల నాయకులు బి బాబురావు,లక్ష్మి, రాజు పాల్గొన్నారు

## ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం.. ప్రిన్సిపాల్ ఆర్. శిరీష

రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాత వార్త



వచ్చే నెల ఏడో తేదీ నుండి ఇంటర్ మొదటి సంవత్సర అడ్మిషన్స్ ప్రారంభించడం జరుగుతుందని రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శిరీష తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునః ప్రారంభిస్తామన్నారు. మొదటి సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు రెండో సంవత్సరం తరగతులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం( 2024,- 25) నందు పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినీ, విద్యార్థులు మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు కళాశాలలో ఏప్రిల్ 4 నుండి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుంది. కళాశాల యందు ఎం.పి.సి , ఎం.బై.పి.సి, బై.పి.సి, సి.ఇ.సి, హెచ్.ఇ.సి, సి యస్ సి ( ఒకేషనల్ ) గ్రూపులు కలవన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమకు ఆశక్తి ఉన్న గ్రూపులో ప్రవేశం పొందవచ్చునన్నారు. విద్యార్థిని విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ వసతి కలదని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శిరీష తెలియజేసారు.

## మంత్రి నారా లోకేష్‌కి ఎయిర్ పోర్ట్‌లో ఘన స్వాగతం జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:



పాడేరు,మార్చ్30,ప్రభాతవార్త:

విశాఖపట్నం పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మానవ వనరులు అభివృద్ధి,ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ కు విశాఖపట్నం విమాన శ్రాయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి,, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఘన స్వాగతం పలికారు.మంత్రికి శ్రావణ్ పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు అనంతరం గిరిజన ప్రాంత సమస్యలు, అరకు,పాడేరు పార్లమెంట్ పరిధిలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా, గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాల కల్పించాలని మంత్రి లోకేష్ ను కోరారు.అలాగే గిరిజనుల ఆరోగ్య మరియు విద్యా సేవలు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే గిరిజనులు ఆర్థికంగా మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా,గిరిజన ప్రాంతంలో ఉత్పత్తి చేసే కాఫీ,మిరియాలు ఇతర ఆర్థిక పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చూడాలని, మార్కెట్ సదుపాయాలను మెరుగుపరచాలని, మారుమూల గిరిజన ప్రాంతాలలో రోడ్లు మరియు మంచి నీటి సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీసుకుని వెళ్లారు.దీనికి నారా లోకేష్ స్పందిస్తూ సమస్యలను పరిష్కరించేలా చూస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారని శ్రావణ్ కుమార్ తెలిపారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

## భక్తులతో పోటెత్తిన ముత్యాలమ్మ ఆలయం



కూనవరం, మార్చి 30, ప్రభాతవార్త :

విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు అల్లూరి జిల్లా కూనవరంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పల్లూరు గ్రామ సమీపాన ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో ఉదయం నుండే భక్తులతో పో టెత్తింది . ప్రతి ఉగాది పర్వదినాన ఈ ఆలయం వద్ద జాతర నిర్వహించడం, భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ.సూదుర ప్రాంతాల నుండి భక్తుల రాకతో ఆలయం భక్తులతో కిటకిట లాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలువ పందిళ్లు ఏర్పాటుతో పాటు భక్తులకు అన్నదానం, మంచి నీటిని సరఫరా చేశారు. అలాగే హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. మరొక సేవా సంస్థ భక్తులకు పులిహోర పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై లత శ్రీ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు.

# వేదపండితులు ఘన సత్కారం



పాడేరు,మార్చ్30,ప్రభాతవార్త:

పాడేరుశ్రీశ్రీశ్రీ పూర్ణపుష్కల అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు సర్పంచ్ ఉషరాణి ఆధ్వర్యంలో ,ఆలయ కమిటీ సభ్యులు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వేద పండితులు, ప్రజాసేవా చేసినటువంటి పలువురకు ధర్మకర్త సుబ్బారావు ఘనంగా సత్కరించారు.

# అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

పాడేరు,మార్చ్,30, ప్రభాతవార్త



శ్రీ విశ్వ వసు నామ ఉగాది సందర్భంగా పాడేరు శ్రీ మో కొండమ్మ అమ్మవారిని దర్శించు కోవడానికి ఆదివారం తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో భక్తులు బారులు తీరడంతో ఆలయం ప్రాంగణం అంతా కిటకిటలాడింది.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అలయ ప్రధాన అర్చకులు ఉగాది పచ్చడి అందజేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉగాది సందర్భంగా అమ్మవారిని ప్రముఖులు దర్శించుకున్నారు.

# పుష్కలంగా పంటలు జిల్లా సస్యశ్యామలం సుభిక్షం

## జిల్లాకు అన్ని శుభాలే:

### పంచాంగ శ్రవణంలో పేర్కొన్న పంచాంగ కర్త వేదుల సాయి ప్రశాంత శర్మ :

### ఘనంగా ఉగాది విశ్వా వసు నామ సంవత్సర వేడుకలు

### జిల్లా సుభిక్షంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్ష:

### ఉగాది వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



పాడేరు,మార్చి30,ప్రభాతవార్త:

స్థానిక మోదకొండమ్మ ఆలయం కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉగాది వేడుకలు శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచాంగ కర్త వేదుల సాయి ప్రశాంత శర్మ పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. పంచాంగ కర్త పంచాంగ శ్రవణం చేయగా అతిథులు ఆశాంతం విన్నారు. శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం రాశి ఫలాలను ఆదాయ వ్యయాలను తెలియజేశారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి జిల్లా సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు.ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ ఏడాది జిల్లా లో పంటలు బాగా పండి సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.ఉగాది వేడుకల్లో నిర్వహించిన కవి సమ్మేళనం ఆసక్తిగా జరిగిందన్నారు. తెలుగు భాషాభివృద్ధికి మరింత కృషి చేస్తామని చెప్పారు. అనగననగా రాగ మతి శయయిల్లుచునుండు తినగా తినగా వేము తీయగనుండు సాధనమున పనులు సమకూరు దరలోను విశ్వదాభిరామ వినరవేమ అనే వేమన పద్యాన్ని వినిపించారు. పాడుతూ పాడుతూ ఉంటే రాగం మెరుగ్గా వస్తుందని, తింటూ తింటూ ఉంటే వేప కూడా తీయగా ఉంటుందని సాధన వలన పనులు సాధ్యమవుతాయని పద్యం తాత్పర్యాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్చకులకు సత్కారం అరకు వ్యాలీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు బాల గణేష్ కు రూ.10,116 లు సుకూరు రామలింగేశ్వర ఆలయం అర్చకులు రామకృష్ణ పరమహంసకు రూ.10,116లు, వంతల గ్రామం రామాలయం అర్చకులు వంతల అప్పలనాయుడు కు రు.10,116లు, రాయిగడ్డ గ్రామం రామాలయం అర్చకులు కించే సత్యనారాయణకు రూ.10,116లు చెక్కులను అందజేసి సాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా రెవిన్యూ అధికారి కే. పద్మలత,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా ఉద్యానవనాధికారి ఏ. రమేష్ కుమార్ రావు, డ్వామా పిడి డా. విద్యాసాగర్, ఏపీఎంఐపీ పిడి రహీం, పాడేరు తాసిల్దార్ వంజంగి తిరనాథరావు నాయుడు, పాడేరు సర్పంచ్ కె .ఉషారాణి , మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు వంజంగి కాంతమ్మ, మాజీ ఎంపీపీ విజయ రాణిదేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సిబ్బంది, వివిధ ఆలయాల అర్చకులు, పలువురు తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సి కృష్ణ నియామకం.. పార్టీకెంతో ఉపయోగకరం..!

## మండలపార్టీ ఉపాధ్యక్షపదవి కేటాయింపుపై స్థానికుల హర్షం



కొయ్యూరు మార్చి 30 ప్రభాతవార్త

ప్రస్తుత రాజకీయాల్లో ఉత్సాహంగా ఉన్న నర్సి కృష్ణను వైసీపీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించడం పార్టీకెంతో ఉపయోగకరమని పలువురు స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని గిరిజన భవన్లో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సి కృష్ణ పనితీరును గుర్తించి మండల ఉపాధ్యక్ష పదవి కేటాయించిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు మెంబెర్ లు పొత్తూరు వెంకటలక్ష్మి, కాకర బాలరాజు అలాగే స్థానిక నాయకులు దిబ్బా కుమారి, నర్సి పాపారావు, నారాయణమ్మ ఎస్ సత్తిబాబు,కోనే కన్నయ్య, నర్సి కిరణ్, సురబోయిన సత్యారావు, వార్డ్ మెంబర్ వంకాయల కుమార్, బుజ్జిబాబు, దిబ్బరాజుబాబు, తదితరులు పాల్గొని, నర్సీ కృష్ణ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, స్థానిక సంస్థల, పంచాయతీ ఎన్నికలలో గతం మాదిరిగానే వైసీపీ విజయ పధాన నడుస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అలాగే పంచాయతీ స్థాయి నుండి మండలస్థాయి నాయకత్వ పదవికి ఎదిగిన నర్సికృష్ణను అభినందించారు.

# ఘనంగా ఉగాది సంబరాలు..



పాడేరు,మార్చ్30,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కె .ఎల్.సుధారాణి, జూనియర్ అసిస్టెంట్ కె.చంద్ర తేజ ఆధ్వర్యంలో పాడేరులో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,సబ్ కలెక్టర్, సౌర్యమాన్ పటేల్,డీ అర్ ఓ హేమలత పాల్గొనగా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,తహశీల్దార్ వంజంగి. త్రినాద్ నాయుడు,పాడేరు సర్పంచ్ ఉషారాణి,దేవాదాయ శాఖ ప్రతినిధులు వజ్జుల బాల గణేష్,కూడా రామకృష్ణ పరమ హంస,వాంతాల అప్పల నాయుడు,కించే సత్యనారాయణ లకు 10,116 రూపాయలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

# ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని శాంతి ర్యాలీ

## ప్రభుత్వం క్రైస్తవులకు న్యాయం చేయాలి:




పాడేరు,మార్చ్30,ప్రభాతవార్త:

ఈనెల 24వ తేదీ రాత్రి రాజమండ్రి దివాన్ చెరువు సమీపంలోని కొంతమూరులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసుపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, మృతిపై అనుమానాలను నివృత్తి చేసి క్రైస్తవులకు న్యాయం చేయాలని క్రైస్తవ నాయకులు ఆర్.జాన్, ఎం.బాబూరావు డిమాండ్ చేశారు. హైదరాబాదుకు చెందిన పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (యుసివైఎ) సంయుక్త ఆధ్వర్యంలో క్రైస్తవులు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఆదివారం సంతాప శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన పాస్టర్ అనుమానాస్పద మృతి ఘటనపై నెలకొన్న పలు అనుమానాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చి క్రైస్తవుల్లో మనోధైర్యాన్ని నెలకొల్పాలని కోరారు. క్రైస్తవులు కొవ్వొత్తులు వెలిగించి సంతాపాన్ని తెలియజేస్తూ ప్రవీణ్ కు నివాళులర్పించారు. మనమంతా భారతీయులమని, మతాలు, కులాలు పేరుతో విద్వేషాలు ఉండకూడదని నినదించారు. పట్టణంలోని ప్రభువైన యేసుక్రీస్తు ప్రార్థన మందిరం (తిమోతి చర్చ్) నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి మీదుగా సంద్రుపుట్టు జంక్షన్ కు చేరుకుని, అక్కడ నుంచి తిరిగి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు ఈ ర్యాలీ సాగింది. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సాల్మన్ రాజు, ఎం.డానియల్, బిషప్ దైవకృప చిక్కాల, పాస్టర్స్ పి.ఫ్రెడ్రిక్, వైవై రత్నం, జి.తిమోతి, వి.మత్స్య రాజు, ఎస్.అబ్రహాం, పి.కృపావరం, జి.రామారావు, పి.డేవిడ్, యుసివైఎ ప్రతినిధులు బి.ఎలీషా, కె.భాస్కరరావు, కె.సత్యారావు, కె.సుజిత్, సైమన్, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, సంజీవ్, గ్లోరియస్, రాకేష్, అధిక సంఖ్యలో క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

# 'డోలీ'మోతల నివారణే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## 'గోపవరం- లింగాపురం' తారు రోడ్డు పనులకు శంకుస్థాపన



కొయ్యూరు మార్చి 30 ప్రభాతవార్త

మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మించడం ద్వారా, డోలిమోతలను పూర్తిగా నివారించడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలంలోని చిట్టింపాడు పంచాయతీలోని గోపవరం నుండి లింగాపురం వరకు రూ. 3.5 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ నేమాని నూకాలమ్మ సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - కూటమి ప్రభుత్వఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జి చొరవతో గోపవరం నుండి లింగాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మారుమూల గ్రామమైన లింగాపురానికి రోడ్డు మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కు గోపవరం, లింగాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాడి దారబాబు, బూత్ ఇంచార్జి వారా కొండలరావు, తోకలదేవి రీమల జగన్,పాడి వెంకటేష్ కీర్తి కుమార్,బండేని సన్యాసి రావు,కూడా సతీష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 110 కోట్లతో అభివృద్ధి పనులు..

## ఎమ్మెల్యే ఎం. శిరీషదేవి

## మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాత వార్త

రంపచోడవరం నియోజకవర్గంలో రూ. 110 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ అన్నారు. ఉగాది కొత్త సంవత్సరంను పురస్కరించుకొని రాజవొమ్మంగి అప్పలరాజుపేట సమీప వట్టిగడ్డ రిజర్వాయర్ కాలువ పూడికతీతకు రూ. 10 లక్షలు వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శిరీష దేవి పూజలను చేశారు.

దూసరపాము గ్రామ ఎంపిపి పాఠశాలలో రూ. 5 లక్షలు నిధులతో ఆటస్థలం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పూజలను చేసి ప్రారంభించారు. అనంతరం పాత్రికేయులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో గల విద్యాలయాల్లో రాష్ట్ర స్థాయి క్రీడల్లో పోటీపడగల క్రీడాకారులు ఉన్నారని వారికి కనీస సహకారం అందించాలనే లక్ష్యంతో సర్వశిక్షభియాన్ రూ. 11.కోట్ల 20 లక్షలుతో పాఠశాలల్లో క్రీడాస్థలాలు, క్రీడా సామాగ్రిని సమాకూర్చునున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. పి. యం.జన్ మన్ పథకంలో 11 పనులకు రూ. 24.50 కోట్లు, ఉపాధిహామీలో రూ. 30 కోట్లు, ఆర్ అండ్ బి శాఖ 15 ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి రూ. 39.50 కోట్లు, గోకులాలకు రూ. 6 కోట్ల 50 లక్షలు నిధులుతో కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. మండలంలో వట్టిగడ్డ రిజర్వాయర్ పూడికతీత పనులు వల్ల మూడు పంచాయితీల్లో సుమారు 5 వేల ఎకరాల సాగు భూమికి పుష్కలంగా సాగునీరు అందుతాదని ఎమ్మెల్యే అన్నారు. రాజవొమ్మంగి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లిని ఎమ్మెల్యే శిరీష దేవి, భర్త విజయ్ భాస్కర్ దర్శించుకొని పూజలను చేశారు. నియోజకవర్గంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి కోరుకొన్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, మండల విద్యాధికారి టి సూరయ్య రెడ్డి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సర్పంచులు గొల్లపూడి రమణి, చీడి శివ, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, ఎంపిటిసి నల్లా సత్తిబాబు, ముప్పన సావిత్రి, ముప్పన మోహన్, పెదిరెడ్ల సత్తిబాబు, జెట్టి మధు, కొసిరెడ్డి రామకృష్ణ, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు



## నూకాలమ్మ తల్లిని దర్శించుకొన్న ఎమ్మెల్యే దంపతులు





రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాత వార్త

రాజవొమ్మంగిలో ఉన్న నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు సందర్భంగా ఉగాదిని పురస్కరించుకొని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, విజయ్ భాస్కర్ దంపతులు అమ్మ వారిని దర్శించుకొని పూజలను చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అమ్మవారికి భారీ స్థాయిలో మహిళలు బోనాలను సమర్పించుకొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే యం. శిరీషదేవి, భర్త విజయ్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి. పెద్దిరాజు, సర్పంచ్ గొల్లపూడి రమణి, మార్కెటింగ్ చైర్మన్ లోతా లక్ష్మణరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, ముప్పన సావిత్రి, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, మరిచర్ల శ్రీనివాస్, జెట్టి మధు, పెదిరెడ్ల సత్యనారాయణ, ముప్పన మోహన్, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎస్. ఐ నరసింహమూర్తి అద్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

## గోపవరం-లింగాపురం తారు రోడ్డు మంజూరు
# 'గడప గడప ఫలితమే..!
### చిట్టింపాడు సర్పంచ్ నేమాని నూకాలమ్మ ఆసక్తికరవ్యాఖ్య

కొయ్యూరు,మార్చి30, ప్రభాతవార్త



మండలంలోని చిట్టింపాడు పంచాయతీ గోపవరం-లింగాపురం తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు గత ఎమ్మెల్యే కొట్టకగుల్లి భాగ్యలక్ష్మి పంచాయతీలో చేపట్టిన 'గడపగడపకు వైసిపి ప్రభుత్వం' కార్యక్రమ ఫలితమేనని చిట్టెంపాడు సర్పంచ్ నేమాని నూకాలమ్మ అభిప్రాయపడ్డారు. ఆదివారం గోపవరం నుండి లింగాపురం వరకు సుమారు 3.5 కి.మీ. రోడ్డు నిర్మాణానికై స్థానిక సర్పంచ్ నేమాని నూకాలమ్మ, జెడ్పీటీసీ వారానూకరాజు, దౌనూరు ఎంపిటిసి,వైసిపి మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు,ఉప సర్పంచ్ పాడి దార లక్ష్మి, కూటమి పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు,మండల ఉపాధ్యక్షులు బోనంగి సత్యవతి చెతులు మీదుగా బిటీ రోడ్డు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నూకాలమ్మ మాట్లాడుతూ- గోపవరం -లింగాపురం బిటీ రోడ్డు మంజూరు అవడం సంతోషమని,ఎన్నో యేళ్ల కల నెరవేరబోతొందని సంతోషం వ్యక్తపరిచారు.గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో గడప గడపకు ప్రోగ్రాంలో భాగంగా మారు మూల ప్రాంతాలలో పర్యటించి రూట్ మ్యాప్ ఇచ్చిన అప్పటి ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి చొరవతో మంజూరు అయ్యి,ప్రస్తుత ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు ఈ రోడ్డు మొదలు పెట్టడం జరిగిందని కొనియాడారు.మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, పాడేరు స్థానిక శాసన సభ్యులు మత్సరాస విశవేశ్వరరాజు,మాజీ శాసన సభ్యులు భాగ్యలక్ష్మి, ప్రత్యేక కృతజ్ఞతలు,దన్యవాదాలు తెలిపారు.జెడ్పీటీసీ ,ఉప సర్పంచ్ లకు రెండు గ్రామాల గిరిజనులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ సభ్యులు పొట్టిక పోతురాజు, వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు, వైసిపి నాయకులు,ఉల్లి రాంమూర్తి,పె ట్ల గాంధీ, వారా నూకరాజు(జూనియర్), గుడాలిసింహాచలం,జగ్గారావు, కాంగ్రెసు నేత కాకర దారమల్లేశ్వరరావు, పంచాయి తీ పీసా ఉపాధ్యక్షులు పల్లి దారబాబు, కార్యదర్శి కిరణ్ బాబు, గ్రామస్తులు నాగరాజు,పల్లి నూకరాజు,పొల్లుదొర,జగ్గారావు,వార కొండలరావు,చిన్నారావు, లక్ష్మణరావు,కూటమి నాయకులు బండేని సన్యాసిరావు,మాజీ సర్పంచ్ దారబాబు,వార కొండలరావు,జగన్, అప్పన్న బాబు,సత్తిబాబు ,వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాడేరు గిరి కైలాష క్షేత్రంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణం



పాడేరు,మార్చ్30,ప్రభాతవార్త:

పాడేరు గిరి కైలాష క్షేత్రం శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం వేద పండితులతో ఆదివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు.అనంతరం పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు,కూచి పూడి నృత్య ప్రదర్శన నిర్వహించగా అందర్నీ ఆకట్టుకున్నాయి.అనంతరం ఆధ్యాత్మిక సేవా పురస్కారాలను పలువురికి అందజేశారు.పంచాంగ శ్రవణం ,సాంస్కృతిక కార్యక్రమాలు ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో ఆధ్యాత్మిక బృంద సభ్యులు,ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం పర్యవేక్షణలో ఆధ్యాత్మిక సభ్యులు ఆద్వర్యంలో ఘనంగా ఉగాది సంబరాలు నిర్వహించారు.పంచాంగ శ్రవణం కార్యక్రమానికి వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## కవులు,కళాకారులు సమాజ అభివృద్ధిలో
# భాగస్వాములు కావాలి
### -: మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు గాంధీబాబు



వి.ఆర్.పురం,మార్చి 30, ప్రభాతవార్త

సమాజ అభివృద్ధిలో కవులు,కళాకారులు భాగస్వాములు కావాలని, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉండవల్లి.గాంధీబాబు పిలుపు నిచ్చారు. ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కచించుకొని, స్దానిక ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ కార్యాలయం ప్రాంగణంలో, అంతర్జాతీయ సాహితీ సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఉగాది కవిసమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో గాంధీబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కవులు, కళాకారుల బాధ్యతలను గుర్తు చేశారు. సమాజంలో మంచి, చెడు ఏది జరగాలన్న దాని పై కళాకారుల ప్రభావమే ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకే కవులు,కళాకారులు ప్రజలకు దోహదపడే కార్యక్రమాలకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ జడ్.పి.టి.సి సభ్యులు, సీనియర్ కళాకారులు ముత్యాల.రామారావు మాట్లాడారు. సాహిత్యం సమాజం పై చూపించే ప్రభావాలను వివరించి, రచయితకు ఉండవలసిన లక్షణాలు, రచయితలు కవులు సామాజిక బాధ్యతను వివరించారు. ప్రముఖ మన్యం కవి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత నూనె.రమేష్ మాట్లాడారు. కవులకు కవిత్వం అనేది సామాజిక బాధ్యతని స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని,గాంధీబాబు కవులు,కళాకారులు నూనె.రమేష్,కోట్ల.నరేష్ బాబు,బొర్రా.శివప్రసాద్,ముత్యాల.రామారావును దుశ్శాలువాలు కప్పి,ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో ఘనంగా చిలకల తీర్థం





పాయకరావుపేట రూరల్, ప్రభాతవార్త, మార్చి 30 :

పట్టణంలోని మంగవరం రోడ్డులో కొలువై ఉన్న శ్రీ పేరంటాలమ్మ తల్లి గుడి వద్ద ఆదివారం చిలకల తీర్థం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు గుడి వద్దకు విచ్చేసి తాము కోరిక కోర్కెలు తీర్చే పేరంటాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రతీ ఏడాది ఉగాది పర్వదినం రోజున జరిగే ఈ ఉత్సవానికి తుని, పాయకరావుపేట నుంచే కాకుండా విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏజెన్సీ ప్రాంతాల నుంచీ వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకకుంటారు. చిలకల తీర్థం గా పేరున్న ఈ ఉత్సవంలో భక్తులు రంగు రంగుల పంచదార చిలకలను, చేటలను కొనుగోలు చేస్తారు. ఆదివారం జరిగిన ఈ చిలకల తీర్దానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పట్టణంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన వీధుల అన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాయకరావుపేట సిఐ గంట్లాన అప్పన్న తమ సిబ్బందితో కలసి బందోబస్తు నిర్వహించారు.

## క్రికెట్ పోటీలతో సామర్థ్యమున్న క్రీడాకారులు గుర్తింపు



మాకవరపాలెం మార్చి 30 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ వంటి పోటీలు నిర్వహించడం వలన క్రీడాకారులలో ఉన్న సామర్ధ్యాన్ని వెలికి తీసేందుకు దోహద పడుతుందని ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు( సర్వం) అన్నారు. ఈ మేరకు ఆదివారం ఉగాది సందర్భంగా ఎంపిఎల్ సీజన్ -3 మండల స్థాయి టికెట్ పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పోటీలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని సర్వం అన్నారు. కార్యక్రమంలో తాంబరం గ్రామ పెద్దలు గొంతెన హరిబాబు వైసీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు, మండల అధ్యక్షులు పాశపు సురేష్, తెలుగు యువత సభ్యులు రుత్తల నాని, తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డు ఎర్రవరం గ్రామంలో
## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ..



ఎలమంచిలి, మార్చ్ 30 ,ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు ఎర్రవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేసిన పార్టీ మీడియా కోఆర్డినేటర్ కర్ణం రవికుమార్. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలకు సభ్యత్వం అనేది చాలా ఉపయోగకరంగా ఉంటారని ఉద్దేశంతో సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ తో పాటు పలు సౌకర్యాలు ఏర్పాటు ఈ సందర్భంగా 500 సభ్యత్వాలు ఇచ్చిన ఎర్రవరం గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డించార్జ్ సేనాపతి తులసి రామ్, నాయకులు సేనాపతి రాజా మహేష్, శ్రీనివాసరావు, కోసూరు రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు

## పెన్సిల్‌పై అద్భుత కళాఖండం - నక్కపల్లి యువకుని ప్రతిభ



నక్కపల్లి, మార్చి 30, ప్రభాత వార్త :

మండలంలోని చిన దొడ్డిగల్లు గ్రామానికి చెందిన యువకుడు డాక్టర్ గట్టం వెంకటేష్ పెన్సిల్ పై మరో అద్భుత కళాఖండం సృష్టించారు. వెంకటేష్ ఎన్నో కళాఖండాలు సృష్టించి గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్, నేషనల్ అవార్డులు పొందిన విషయం తెలిసిందే. తాజాగా రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెన్సిల్ పై ముస్లిం సోదరులు చిహ్నాన్ని పెన్సిల్ లెడ్ పై చిత్రీకరించారు. ఎత్తు 10 ఎం ఎం, వైడ్ 4 ఎం ఎం పెన్సిల్ లెడ్ పై ఇది చిత్రీకరించడానికి సుమారు 2 గంటల సమయం పట్టడం విశేషం

## సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అధికారులను
## నిలదీసిన శ్రీరాంపురం సర్పంచ్ కృష్ణ ప్రసాద్

పాయకరావుపేట రూరల్, మార్చి 29 : ప్రభాతవార్త :



శ్రీరాంపురం గ్రామంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శ్రీరాంపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామంలో సర్వే నెంబరు 17/1 లో గల గ్రామ కంఠం భూమిని గ్రామంలోని నిరుపేదలకు వెంటనే ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. గ్రామంలో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు చాలా మంది ఉన్నారని, గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ పేదలకు ఇండ్ల స్థలాలు ఎందుకు పంపిణీ చేయడం లేదని రెవెన్యూ అధికారులను నిలదీశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలోని పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. గ్రామంలో మెయిన్ రోడ్డులో బిసి కోలనీ ఆనుకొని ఉన్న ప్రధాన డ్రైన్ ను ఒక వ్యక్తి మూసివేయడతో డ్రైన్లలో మురుగు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన కూలీలకు వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఎంపిపి ఇసరపు పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ సర్వ సభ్య సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంధర్భంగా ఎంపిడిఓ ఎ జయప్రకాశరావు మాట్లాడుతూ... ప్రజాప్రతినిధులు తీసుకువచ్చిన సమస్యలు అన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ధనిశెట్టి మాధవి, ఎఎస్ఐ జెర్రిపోతుల గోవింద రావు, ఇఓపిఆర్డీ చెక్కా చంద్రశేఖరరావు, మండలంలోని సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో "కొప్పిసెట్టి" ప్రత్యేక పూజలు





(నక్కపల్లి, ప్రభాతవార్త)

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కుటుంబ సమేతంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరం మండలంలోని ప్రజలందరూ సంతోషింగా గడపాలని, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో అభివృద్ధి మరింతగా జరగాలని పూజలు చేశారు.

## హరేకృష్ణ వైకుంఠం మందిరంలో ఉగాది ఉత్సవాలు





ఆనందపురం మార్చి 30, ప్రభాతవార్త:

మండలంలోని గంభీరంలో ఉన్న హరేకృష్ణ వైకుంఠంలో శ్రీ శ్రీ రాధా మధన మోహన మందిరంలో ఉగాది ఉత్సవాలను ఆదివారం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. నూతన ఏడాది ప్రాతః సమయంలో శ్రీ రాధా మదన్ మోహన్ స్వామివారి విగ్రహాలకు పంచామృతం, సప్త నదుల జలాలు, వివిధ పండ్ల రసాలు, వివిధ రకాల పూలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్తదాస మాట్లాడుతూ శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఉదయ 10 గంటల నుంచి మద్యహ్నం 1 గంటవరకు, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటలవరకు సంకీర్తన, అష్టోత్తర పూజలు, ప్రత్యేక హారతి నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రములో పాల్గొని శ్రీ రాధా మధన మోహన్ ను దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## పద్మనాభం మండలంలో సాంప్రదాయంగా
## ఊరూరా పంచాంగ శ్రవణం.





పద్మనాభం, మార్చి 30 ,ప్రభాతవార్త :

మండలంలో పలు గ్రామాలలో ఆదివారం ఉగాది వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో పెద్దలు,యువకులు తెలుగింటి సాంప్రదాయ దుస్తులు పంచెలతోను, మహిళలు, యువతులు పట్టుపరికిణీలతో కళకళలాడారు. అలాగే ఉదయం నుండి గ్రామాల రచ్చబండలు పంచాంగ శ్రవణంతో సందడిగా మారాయి.ఆరు రకాల రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిలను ఆడపడుచులు పంపిణీ చేసారు. గ్రామాలలో ఇళ్లలను మామిడి తోరణాలతో అలంకరించారు..అయితే విశ్వావసు నామ సంవత్సరంలో జగతికి అధిపతి ఎవరు, వర్షపాతాలు,పంటల వివరాలు రైతులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, మండల టీడీపీ, వైసీపీ అధ్యక్షులు రమణ, లక్ష్మణరావు, సర్పంచులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ప్రథమ వార్షికోత్సవం



జగదాంబ మార్చి 30 ప్రభాతవార్త

ద్వారకానగర్ శంకరమఠంలో ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ప్రథమ వార్షికోత్సవం చైర్మన్ ఆకొండి వెంకట్రావు సారథ్యంలో ఘనంగా నిర్వహించారు . ప్రథమ వార్షికోత్సవాన్ని శంకర మఠం అధ్యక్షులు డాక్టర్ టి రవిరాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన ప్రసంగిస్తూ దివంగత ఐవిఎల్ శాస్త్రి పేరున సంగీత సంస్థను స్థాపించి తద్వారా నిర్వహించిన సంగీత సేవా కార్యక్రమాలను ప్రశంసించారు . గౌరవ అతిథులుగా జి ఆర్ కే ప్రసాద్ , వివిటి శంకరం , వి ప్రకాశరావు పాల్గొని ఆకొండి వెంకటరావు నిర్వహిస్తున్న సంగీత సేవలను కొనియాడి అభినందించారు . సంస్థ శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు , భక్తి గీతాలు విచ్చేసిన వారందరి హృదయాలను రంజింప జెశాయి . ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ప్రతినిధులు ఏ వెంకట్రావు , కె సుబ్రమణ్యం, పి జగన్ మోహన రావు, వి మధుసూదనరావు , జి మధుబాబు , ఎం నాగేశ్వరరావు , పి వెంకటేశ్వరరావు , శంకరమఠం వేద విద్యార్థులు సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రశస్థమైనది

### బిజెపి నాయకులు శ్రీధర్, మైపాడ ప్రసాద్



నెల్లిమర్ల,మార్చి 30, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రశస్థ మైనదని బిజెపి నెల్లిమర్ల నియోజక వర్గ నాయకుడు బూర్లె శ్రీదర్ అన్నారు. ఉగాది పుర్వదినాన్ని పురస్కరించుకుని టెలివిజన్ ఛానళ్లలో ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నెల్లిమర్లలోని బిజెపి మండల కమిటి అధ్యక్షుడు, 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ స్వగృహంలో బిజెపి పార్టీ నాయకులు వీక్షించారు. అలాగే మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వారంతా విన్నారు. ఈ సందర్భంగా బూర్లె శ్రీధర్‌తో పాటు పార్టీ నాయకుడు, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని తమ బిజెపి రూపొందించిన మన్ కీ బాత్ కార్యక్రమం కొత్త ఒరవడి సృష్టించిందని అన్నారు. నేరుగా ప్రధాని పలువురు విద్యార్ధులు, మేధావులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం విశేషంగా చెప్పు కోవచ్చని అన్నారు. అలాగే కొన్ని ప్రాంతాలు, కొంత మంది విశిష్టత గల వ్యక్తుల గురించి ప్రస్తావిస్తూ నేరుగా ప్రధాన మంత్రి మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించడం ఆదర్శనీయమని శ్రీధర్, మైపాడ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నడిపేన నారాయణమూర్తి,సురాల సూర్యనారాయణ, చందక గోవిందరావు, కృష్ణారావు,జనార్ధనరావు,నాగార్జున, వాసు,డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదిని పురస్కరించుకుని రామతీర్ధం ఆలయానికి పోటెత్తిన భక్తులు

నెల్లిమర్ల, మార్చి 30, ప్రభాతవార్త



ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు ఆద్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాలను ఆలయ ఇఒ వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో ఆలయం భక్తులతో కిట కిట లాడింది. అలాగే ఏటా జరుగుతున్న విధంగా ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. విజయనగరానికి చెందిన ఇవటూరి నారాయణ శర్మ పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఇఒ వై.శ్రీనివాసరావుతో పాటు అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్, సిబ్బంది రామారావు, తులసి, భక్తులు పాల్గొన్నారు.

## కావుగంగమ్మ జాతరలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



దత్తిరాజేరు, మార్చి 30, ప్రభాతవార్త

దత్తిరాజేరు మండలంలోని దత్తి గ్రామంలో యాదవులు కావు శ్రీ గంగమ్మ తల్లి పండుగకు రాష్ట్ర మంత్రి ఎమ్మెస్ ఎంఈఎన్ఆర్ఐ శాఖామంత్రి శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మంత్రి శ్రీనివాస్ కు దత్తి గ్రామస్తులు యాదవులు ఘన స్వాగతం పలికి జాతర వద్దకు తీసుకెళ్లారు. గంగమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి ఆశీర్వాదం తీసుకున్నారు కావు పండగ ఏడు సంవత్సరాలకు ఒక్కసారి జరుపుకుంటామని యాదవులు మంత్రికి తెలిపారు. మూడు రోజులు నిర్వహించే పండుగను తప్పెడు గుళ్ళుతో జాతర పండుగులాసాంప్రదాయ పద్ధతులుగా చేపడుతున్నాం అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పండగ వల్ల గ్రామ ప్రజలకి మీ కుటుంబాలకు మంచి జరుగుతుందని గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉంటాయన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ గ్రామ టిడిపి సీనియర్ నాయకులు బోడసింగి సత్తిబాబు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికీ మంచి జరగాలి: వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గంలో ప్రజలందరకు ఈ ఏడాది మంచి జరగాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఉగాది సందర్భంగా స్థానికంగా పూజలు నిర్వహించి అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ఏడాది సుఖసంతోషాలు కలగాలని ప్రధానంగా రైతులు ఆనందంగా జీవించాలని ఆయన కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, స్కూల్ కమిటీ అధ్యక్షులు గవిడి సురేష్, నియోజకవర్గం సోషల్ మీడియా కో-కన్వీనర్ ప్రభాత్ కుమార్, వైస్సార్సీపీ నాయకులు పాంద్రంనికి వాసు, కర్రోతు ప్రసాద్, బొంతు తిరుపతి, కోసూరు ప్రసాద్, మంగరాజు, మహంతి మురళి, పొడిమిటివలస గణేష్, దబ్బాడ ఆనంద్, వెంకీ, జన, పాల్గొన్నారు.

## దేవుని సేవకు నోచుకోవాలంటే అదృష్టం ఉండాలి : సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.వి.తిరుపతిరావు



గరుగుబిల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంట్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.డి.పారి నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉగాది పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చినమేరంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.వి.తిరుపతి రావు మాట్లాడుతూ దేవుని సేవ చేయాలంటే అదృష్టం ఉండాలని, సేవ చేసే భాగ్యం అందరికీ కలగదని, అటువంటి అవకాశం కొద్ది మందికి మాత్రమే కలుగుతుందని, ధన వస్తు రూపేణా ఎవరైనా దానం చేయగలరని, తమ పూర్తి సమయాన్ని దేవుని సేవకు వినియోగించడం అసాధారణమైన విషయమని, దానిని సద్వినియోగం చేసుకుని దైవ సేవలో నిమగ్నమైన విశ్రాంత రైల్వే స్టేషన్ మాస్టర్, విశ్రాంత యు.పి.స్కూల్ ప్రధానోపాధ్యాయుడులను అభినందించారు. టి.టి.డి ఎస్.టి.ని ఏర్పాటు చేసి తోటపల్లి దేవాలయాన్ని అభివృద్ధి చేయుటకు జట్టు పారి నాయుడు విశేషమైన కృషి చేస్తున్నారని, వారి ఆధ్వర్యంలో సేవకులకు ఉగాది పురస్కార ప్రదానోత్సవం చేయడం సంతోషదాయకమని, తోటపల్లి దేవస్థానం ఒకప్పుడు చిన తిరుపతిగా ఖ్యాతి పొందిందని, ఈ ఆలయంలో గతంలో అనేక రాష్ట్రాలనుండి వేలాది దంపతుల వివాహాలు జరిగాయని వారు ఇప్పటికీ ఈ పుణ్యక్షేత్ర మహిమలు కొనియాడుతూనే ఉంటారని తన అనుభవాలను పంచుకున్నారు. అనంతరం దేవుని సేవలో ఎటువంటి ప్రయోజనమూ ఆశించకుండా వారి, పూర్తి సమయాన్ని వెచ్చించి నిరంతరం దేవాలయ నిర్మాణం, అభివృద్ధి కొరకు పాటుపడుతున్న తోటపల్లికి చెందిన రిటైర్డు స్టేషన్ మాస్టర్ తామాడ పకీరు నాయుడు సరళా దేవి దంపతులను, గౌరీపురం గ్రామానికి చెందిన రిటైర్డు హెడ్ మాస్టర్ సంబంగి సత్యన్నారాయణలను అభినందించి దుశ్శాలువా, మెమెంటో, వేద ఆశీర్వాదాలతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా విశ్వావసు ఉగాది వేడుకలు

పార్వతీపురం, మార్చి 30, ప్రభాతవార్త

జిల్లాలో విశ్వావసు ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా లయన్స్ కళ్యాణ మండపంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేమకోటి నరహరి శాస్త్రి పంచాంగ శ్రవణం చేసి ఉగాది విశిష్టత, పంచాంగంలోని విశేషాలను, విశ్వావసు నామ సంవత్సరంలో భవిష్యత్తు వివరాలు తెలిపారు. మైలారపు సూర్య వెంకట రమణ వేద వచనం చేశారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధితో తులతూగాలని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధిలో జిల్లాను ప్రగతి పథంలో నడిపించుట ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. పి 4 కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉగాది సందర్భంగా విడుదల చేస్తుందని తద్వారా ఒకరి సహకారంతో ఒకరి అభివృద్ధి అనే నినాదంతో ముందుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్‌వి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఉగాది వేడుకలు తెలుగు సంస్కృతికి సంప్రదాయాలకు నిలువుటద్దం అన్నారు. ఉగాది తెలుగు ప్రజల కొత్త సంవత్సరం అని, కొత్త పనులు ప్రారంభం చేయుటకు గొప్ప రోజుగా భావిస్తున్నారు. శ్రావణి నృత్య పాఠశాల విద్యార్థులు, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనిపించిన కనబరిచిన 29 మందికి పురస్కారాలు అందించారు. దేవదాయ శాఖకు చెందిన 8 మంది అర్చక వేద పండితులను సత్కరించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న తదితరులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఏ ఎస్ పి అంకిత సురానా, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, డిప్యూటీ కలెక్టర్ డా పి ధర్మచంద్రా రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా విశ్వావసు నామ ఉగాది వేడుకలు



గరివిడి, మార్చి, 30 ప్రభాతవార్త

విశ్వావసు నామ ఉగాది వేడుకలు మండలంలో వేడుకగా జరిగాయి. పంచాంగ శ్రవణంతో కొత్త తెలుగు సంవత్సరానికి స్వాగతం పలికారు. స్థానిక పెన్షనర్స్ భవనం వద్ద పండితులు సన్యాసిరావు పంచాంగ శ్రవణం వినిపించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ అధ్యక్ష, సహాధ్యక్షులు యజ్జిపురపు సత్యం, రామరాజు, సలహా దారులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మోహనరావు, కోశాధికారి పైడినాయుడు పాల్గొన్నారు. అందరి గోచార ఫలితాలు పండితులు వివరించారు. అలాగే మండలంలోని కోనూరు బంగారమ్మ తల్లి ఆలయంలో వేద పండితులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆధ్యాత్మిక ప్రవచనాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్త కోటి ప్రవచనాలు విని ఆధ్యాత్మిక తత్వంతో తరించారు. రాశి ఫలాలు, పంటలు పండే విధానం, వర్షాలు ఏవిధంగా కురుస్తాయి తదితర అంశాలను ఆయన వివరించారు. ఉగాది పచ్చడి భక్తులు తిని కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయాలకు విద్యుత్ పరికరాల వితరణ

చీపురుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి ఆలయంతో పాటు సుమారు 20 దేవాలయాలకు పట్టణానికి చెందిన కిల్లం శెట్టి సన్యాసిరావు (శ్రీను) తన తల్లిదండ్రులైన కిల్లం శెట్టి వెంకట రామాంజనేయులు లక్ష్మీ కుమారుల జ్ఞాపకార్థం ఆదివారం రూ.30 వేల విలువ చేసిన ఎల్ఈడి విద్యుత్ ట్యూబ్లైట్లను దీపాలను వితరణగా అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఈవో బి.శ్రీనివాసరావు సమక్షంలో ఎల్ఈడి బల్బులు ట్యూబ్లైట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు అద్దూరి సీతాబాబు, బలగ రామారావు, సూరి కుమార్, వలి రెడ్డి రవీంద్రనాయుడు, ఎస్‌వి జి శ్రీనివాసరావు, సూరి వెంకట్, కెవి సురేష్ కుమార్, కమిటీ సభ్యులు మీసాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా నిర్మూలించడమే ముఖ్య ఉద్దేశం



రామభద్రపురం, మార్చి 30, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా నిర్మూళనకు పోలీసు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తుందని బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు బొబ్బిలి ఎక్సైజ్ సీఐ పి.చిన్నంనాయుడులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో విలేఖర్లతో మాట్లాడుతూ మండలాన్ని సారా రహిత మండలంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా సారా తయారు చేసినా, విక్రయించినా ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి సారా ఊటలు ధ్వంశం చేస్తున్నామని అన్నారు. మండల పరిధిలోని జోగిందొరవలస, కర్రిందొరవలస గిరిజన గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్నవారికి కౌన్సిలింగ్ ఇచ్చామని, తయారీ నిలుపుదల చేయకపోతే సంక్షేమపథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ నాటుసారాతాగడం వలన మనిషి ఆరోగ్యంపూర్తిగా క్షీణిస్తుందని, తద్వారా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా నూకాలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని గౌరీపురం శ్రీనూకాలమ్మ తల్లి అమ్మవారి 48వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుంచి పలు ప్రాంతాల్లో నుండి భక్తులు ఆలయానికి తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయం వద్ద అగ్ని గుండం తొక్కే కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రాత్రి డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే ముందు రోజు రాత్రి జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. పోటీల్లో నెల్లిమర్ల ప్రధమ స్థానం, పికే పురం ద్వితీయ, వెంకటరమణపేట తృతీయ స్థానాలను గెలుచుకున్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు తొమ్మిది వేలు, ఆరు వేలు, మూడు వేల నగదు బహుమతులను ఎమ్మెల్యే రఘురాజు చేతుల మీదుగా అందజేశారు.

## మండలాభివృద్ధికి అందరూ కృషి చేయాలి : ఎమ్మెల్సీ




శృంగవరపుకోట, మార్చి 30, ప్రభాతవార్త

మండలాభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సోమేశ్వరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంఎన్ఆర్ఈ జీఎస్ పనులపై ఆయన ఆరా తీశారు. మొదటి లిస్టులో ఉన్న 22పనులు ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అలాగే మండల తీర్మానం చేసి ఇచ్చిన పనులకు ఎందుకు శాంక్షన్ చేయలేదని సంబంధిత జేఈని ప్రశ్నించారు. అదేవిధంగా దారపర్తి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదని తమ దృష్టికి వచ్చిందని వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన ఏపీఓకి సూచించారు. ఇలా పలు సమస్యలపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు, వైస్ ఎంపీపీ-2 పినిశెట్టి వెంకటరమణ, తహశీల్దార్ ఎం.అరుణ కుమారి, ఈఓపిఆర్డీ లక్ష్మీ, సర్పంచ్, ఎంపీటీసీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మంత్రి లోకేష్ ని కలిసిన మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే అదితి
(విజయనగరం -ప్రభాతవార్త)

## పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎల్ఏ నాగమాధవి కృషి

### అమెరికాలో పెట్టుబడిదారులతో కీలక సమావేశం

నెల్లిమర్ల, మార్చి 30, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అమెరికాలోని మిషిగాన్‌లో పెట్టుబడిదారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో స్వర్ణ ఆంధ్ర 2047 కింద రాష్ట్ర అభివృద్ధికి అవకాశాలను వివరిస్తూ, పీపుల్-పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్‌షిప్ (పి.4) మోడల్ ద్వారా పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్‌లో సమర్థవంతమైన వ్యాపార అవకాశాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొ న్నారు. పి.4 మోడల్ ద్వారా ప్రభుత్వ విధానాలు, ప్రైవేట్ రంగం, ప్రజల భాగస్వామ్యం, పారిశ్రామిక వేత్తల మద్దతుతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపా యాలు, పరిశ్రమలు, నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ కల్పన వంటి కీలక రంగాల్లో ప్రగతిని సాధించేందుకు పి.4 మోడల్‌ను వినియోగిస్తున్నట్లు ఆమె వివరించారు. విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుతూ లోకం మాధవి కీలకంగా వ్యవహరించారు. పి.4 మోడల్ ద్వారా పెట్టుబడిదారులకు లాభదాయకమైన అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేయడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ లోకం నాగ మాధవితోపాటు ఆమె భర్త లోకం ప్రసాద్, వివిధ రంగాలకు చెందిన ప్రవాస భారతీయులు, పారిశ్రామిక వేత్తలు, నిపుణులు పాల్గొన్నారు.

## అమ్మవారి సంకల్పధ్యాన భక్త బృందానికి జ్ఞాపికలు



సాలూరు, మార్చి, 30 ప్రభాతవార్త

సాలూరు ప్రజల ఆరాధ్య దేవత శ్రీ శ్యామలాంబ పండుగ దిగ్విజయంగా జరగాలని అమ్మవారి సంకల్ప ధ్యానం 155 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఉగాది పర్వది నాన శ్రీ శ్యామలాంబ అమ్మవారి జ్ఞాపికలను ధ్యాన భక్త బృందానికి ఉత్సవ కమిటీ అందించారు. ఆదివారం ఉదయం శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సవకమిటీ అధ్యక్షుడు అక్కాన అప్పారావు, బాలత్రివేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎస్ఎస్ఎం బ్రహ్మర్షి భగవాన్ పత్రీజీ దివ్య ఆశీస్సులతో అమ్మవారి సంకల్ప ధ్యానంలో 155 రోజులు దిగ్విజంగా పూర్తి చేసిన భక్త సేవ బృందం 155 మందికి అమ్మవారి జ్ఞాపికలు (మెమోంటో)లు అందించమన్నారు. దీనికి సహాయ సహకారాలు అందించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, అలాగే సత్యసాయి జ్ఞాన మండలి భిక్షమయ్య ఇంకా శ్రీరామ యోగ సేవసంస్థ రాపర్తి రామారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ శ్యామలాంబ అమ్మవారి సంకల్ప ధ్యాన భక్తబృందం పాల్గొన్నారు.

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాను, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేం దుకు కృషి చేద్దామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం అత్యంత ఘనంగా జరిగిన ఉగాది వేడులకు మంత్రి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. యుగం ప్రారంభమైన రోజును ఉగాది పండుగగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. అభివృద్దిలో ప్రతీఒక్కరూ బాధ్యతగా ఉండాలని మంత్రి కోరారు. ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ఉగాది అందరికీ శుభాలనివ్వాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా అత్యంత ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో వేద పండితులను, అతిధులను సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల విద్యార్ధుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అలరించింది.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, మార్చి 30, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ సందర్భంగా అల్లాహ్ తన కరుణతో అందరినీ దీవించాలని జెడ్పీ చైర్మన్, జిల్లా వైకాపా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. అందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు, ప్రశాంతత లభించాలని కోరారు. రంజాన్ మాసం జీవితాల్లో వెలుగు నింపాలనీ, ప్రేమ, శాంతి, సామరస్యాన్ని అందించాలనీ కోరారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో మన హృదయాలను శుద్ధి చేసుకోవాలని, విజయానికి మార్గం సుగమం కావాలని ఆయన అభిలషించారు.

## లబ్ధిదారులకు స్వయం ఉపాధి : మంత్రి శ్రీనివాస్



విజయనగరం, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి

కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం తన క్యాంప్ ఆఫీసులో గంట్యాడ మండలానికి చెందిన నాలుగు పిఎంఈజిపి యూనిట్లను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఆటో యూనిట్ తాళాలు అందిస్తూ రిబ్బన్ కట్ చేసి, యూనిట్లను ప్రారంభించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారిని ప్రోత్సహించారు. ప్రభుత్వం అందిస్తున్న పిఎంఈజిపి పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పొందిన యూనిట్లను లాభదాయకంగా నిర్వహించి, కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ పథకం కింద ప్రభుత్వం 35% మార్జిన్ మనీ మంజూరు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంక్ రుణాల రీపేమెంట్ ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని లబ్ధిదారులను కోరారు.

## నాటుసారా నిర్మూలించడమే ముఖ్య ఉద్దేశం

రామభద్రపురం, మార్చి 30, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా నిర్మూళనకు పోలీసు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తుం దని బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు బొబ్బిలి ఎక్సైజ్ సీఐ పి.చిన్నం నాయుడులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో విలేఖర్లతో మాట్లాడుతూ మండలాన్ని సారా రహిత మండలంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా సారా తయారు చేసినా, విక్రయించినా ఉక్కు పాదం మోపుతా మని తెలిపారు. ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి సారా ఊటలు ధ్వంశం చేస్తున్నామని అన్నారు. మండల పరిధిలోని జోగిందొరవలస, కర్రిందొరవలస గిరిజన గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్నవారికి కౌన్సిలింగ్ ఇచ్చామని, తయారీ నిలుపుదల చేయకపోతే సంక్షేమపథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ నాటు సారా తాగడం వలన మనిషి ఆరోగ్యంపూర్తిగా క్షీణిస్తుందని, తద్వారా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని హెచ్చరించారు. ఎస్ఐ వెలమల ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.

## ఉగాది పండుగ ఆరోగ్యం నిండుగా..



కంచిలి, మార్చి 30, ప్రభాతవార్త

ఉగాది పండుగలో చిన్నారులకు సైతం భాగం కల్పించి వారితో కలిసి పండగ వాతావరణం వ్యాపిం పజేసినట్లయితే ఆరోగ్యం నిండుగా కలుగుతుందని ఈ సందర్భంగా తెలుగు సంవత్సరాల పేర్లను ప్లేకార్డుపై రాసి వీధుల్లో ప్రదర్శింపజేసే దృశ్యం పలువురిని ఆకర్షించింది. ప్రస్తుత పరిస్థితుల్లో పలక, బలపం, మా పదిందని కొద్ది రోజుల్లో పుస్తకం కలం కూడా మూ పడేటట్లు మొబైల్ ఫోన్ వాటిని చంపేస్తుందని ఈ తరుణంలో చిన్నారులకు పండగల వైపు మొగ్గు చూపించాలని ఓ చిన్న ప్రయత్నం. ఆరు రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తుంది. మామిడి విటమిన్-సీని కలిగి రక్తస్రావాన్ని నివారించి గ్యాస్ట్రిక్ ఛాతి మంట పొట్ట శుభ్రతకు సహకరిస్తుంది. బెల్లం ఐరన్ కలిగి ఉండి రక్తహీనతను తగ్గించి దగ్గు అజీర్తి మలబద్ధకం వంటి పలు అనారోగ్య సమస్యలకు బెల్లం పరిష్కారం చూపుతుంది. చింతపండు శరీరంలోని విష పదార్థాలను తొలగించి శరీర సౌందర్యానకు సహకరిస్తుంది. కారం చర్మ ఇన్ఫెక్షన్లతో పోరాడి రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణశక్తిని పెంచి బరువును తగ్గిస్తోంది. వేప చేదు క్రిములను నాశనం చేస్తోంది. రక్తాన్ని శుభ్రపరుస్తుంది. ఉప్పు డిహైడ్రేషన్ నుంచి విముక్తి పొందుటకు తగినంత సోడియం శరీరానికి అవసరం కావున ఈ ఆరు రుచుల ఉగాది పచ్చడిని అందరు సేవించాలని చిన్నారులు ప్రచారం చేస్తూ వీధిలో దర్శనమిచ్చారు.

## లోతుగెడ్డ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

కొత్తూరు, మార్చి 30, ప్రభాతవార్త



శ్రీవిశ్వావసు నామ నూతన సంవత్సర తొలిరోజు ఉగాది రోజున స్థానిక తెదేపా నేత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో కొత్తూరులోని సీతారామాలయ ప్రాంగ ణంలో ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఉగాది సంబరాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమా లతో పాటు పలువురు రచయితలు, కవులు వారి వారి రచనలు, కవితలు చెప్పారు. కళాకారులు వారి నటనా నైపుణ్యాలను ప్రదర్శించారు. మిమిక్రీ ఆర్టిస్టులు మిమిక్రీ చేశారు. అనంతరం మెట్టూరు హైస్కూల్ విద్యార్థులచే భరతనాట్యం చేయడం జరిగింది. గాయకుల ఉగాది పాటలతో పలువురిని అలరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ముందుగా లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉగాది రోజు నుంచి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉగాది ఎలా జరుపుకుంటారు, ఎందుకు జరుపుకుంటారో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంతో మంది వక్తలు ఉగాది గురించి తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మరియు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మరియు లోతుగెడ్డ లక్ష్మీనారాయణనాయుడు చేతుల మీదుగా కవులు, రచయితలను గౌరవంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రచయితలు, కవులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



కంచిలి, మార్చి 30, ప్రభాతవార్త

మండలం శ్రీరాంపురం పంచాయతీకి చెందిన లోళ్ల గోపి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. కేశవరావు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.92,312ల చెక్కును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు.

## ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ

రేగిడి, మార్చి 30, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ (యుజేఎఫ్) 2025–26 హ్యాండ్ బుక్ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు ఆదివారం ఆవిష్కరించారు. మధ్యాహ్నం ఢిల్లీ నుంచి విశాఖ పట్నం విచ్చేసిన ఆయన నిక్కడి విమానాశ్రయం ఆవరణలో హ్యాండ్ బుక్ను ఆవిష్కరించి యూజేఎఫ్ సామాజిక బాధ్యతతో అందిస్తున్న సేవలను కొని యాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం జర్నలిస్టులు తమ వంతుగా స్పందించడం అభినందనీయమని యూజేఎఫ్ బృందాన్ని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్.వర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాది నాడు యూజేఎఫ్ హ్యాండ్ బుక్ను ఆవిష్కరించడం ఆనవాయితీ అని తెలిపారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల జర్నలిస్టుల ఫోన్ నెంబర్లు ఇందులో పొందుపర్చడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు చేతుల మీదుగా ఈ ఏడాది హ్యాండ్ బుక్ ఆవిష్కరణ జరగడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ విశాఖపట్నం అధ్యక్షులు కె.రాము, యూజేఎఫ్ ప్రతినిదులు హరనాథ్, రవి, చందు, ఆకిరి శివ, సుబ్రహ్మణ్యం, అరుణ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి ఏఐ ఆధారిత సిరీస్

గార, మార్చి 30, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, నేడు గెలాక్సీ బుక్ 5 సిరీస్ దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నట్లు ప్రకటించింది. అత్యాధునిక పనితీరు మరియు లీనమయ్యే ఏఐ లక్షణాలతో గెలాక్సీ బుక్5 సిరీస్ తదుపరి స్థాయి ఉత్పాదకత, సృజనాత్మకత మరియు వినోదం కోసం రూపొందించబడింది. ఏఐ ఆధారిత కంప్యూటింగ్ను గతంలో కంటే మరింత అందుబాటులోకి తీసుకు రావడానికి, ఇంటెల్కోర్ అల్ట్రాతో గెలాక్సీ బుక్ 5 సిరీస్ ఇప్పుడు రూ.114900 నుంచి ప్రారంభమవుతుంది.

## గెలాక్సీ నూతన ఆవిష్కరణ

ఎచ్చెర్ల, మార్చి 30, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఏఐ శక్తితో కూడిన తమ అత్యంత సరసమైన స్మార్ట్ఫోన్ గెలాక్సీ ఏ 265జిని విడుదల చేయడం ద్వారా ఏఐ ప్రతి ఒక్కరికి చేరువ చేసే తీరును మరింతగా పునర్నిర్వచిస్తోందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. సౌకర్యవంతమైన అనుభవం అందించడం కోసం రూపొందించబడిన గెలాక్సీ ఏ26 5జి శైలి, మన్నిక, పనితీరు మరియు ఆవిష్కరణల సమతుల్యతను అందిస్తుందన్నారు. గెలాక్సీ ఏ26 58కి అద్భుతమైన మేదస్సును సామ్సంగ్ తీసుకు వస్తుందన్నారు.

## మున్సిపాలిటీలో నీటి సరఫరాకు రూ.68.80 కోట్లు విడుదల : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, మార్చి 30, ప్రభాతవార్త



ఆముదాలవలస మున్సిపాలిటీలో ఇంటింటికి నీటి సరఫరా చేయుటకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులను పురపాలక సంఘంలో ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయుటకు మరియు శివారు వార్డులకు కూడా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేయుటకు త్వరలోనే పనులు ప్రారంభించి పట్టణ ప్రజలకు త్రాగునీరు ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ నిధుల విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణకు, ఎమ్మెల్యే రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## మృదంగ విద్వాంసుడు ప్రసాద్కు ఉగాది పురస్కారం

### -సీఎం చంద్రబాబు ద్వారా ప్రధానం

కవిటి, మార్చి 30, ప్రభాతవార్త



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఉగాది వేడుకలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు 86 మందికి కళారత్న, 116 మందికి ఉగాది అవార్డులను సీఎం చంద్రబాబు ప్రధానం చేశారు. అందులో భాగంగా మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన ప్రముఖ మృదంగ విద్వాంసులు, బనారస్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బొంతలకోటి సత్యవరప్రసాద్ను సీఎం చంద్రబాబునాయుడు ఘనంగా సత్కరించి ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఇందుకు గాను కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే బి.అశోక్బాబు, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీలకు కుసుంపురం గ్రామ పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ఉగాది పురస్కారం అవార్డు గ్రహీత సత్యవరప్రసాద్కు అభినందనలు తెలిపారు.

## టీడీపీ పార్టీ కురువృద్ధులు పెద్దిన కులశేఖర్ ఆల్వార్కు సన్మానం

### -విశ్వసనీయతకు పట్టం కట్టిన కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు



కొత్తూరు, మార్చి 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా కొత్తూరు మండల కేంద్రంలోని స్థానిక పడాల వీధి కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను కొత్తూరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఎగురవేసి అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు నుంచి విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు అభిమానిగా ఉంటూ, తెలుగుదేశం పార్టీ స్థాపించిన నుంచి నేటికీ పార్టీనే నమ్ముకుని ఎంత మంది ఎన్ని పార్టీలు మారినా తాను మారకుండా ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ అంటే పెద్దిన కులశేఖర్. కులశేఖర్ అంటే తెలుగుదేశం పార్టీ అనే స్థాయికి తెచ్చుకున్న తెలుగుదేశం పార్టీ కురువృద్ధులు పెద్దిన కులశేఖర్ ఆల్వార్ను శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు. తన విశ్వసనీయతను గుర్తించి సన్మానం చేసిన సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావుకు కులశేఖర్ ఆల్వార్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు మాతల గాంధీ, ఎంపీటీసీ ప్రతినిధి టొంపల తిరుపతిరావు, చోడవరపు లోకేష్, వెంకటరమణ, గోవింద, ఉపేంద్ర, ముగితి కృష్ణ, ఆశపు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకల్లో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, మార్చి 30, ప్రభాతవార్త



మండలం నిమ్మాడలో గ్రామ ప్రజలు, అభిమానులు, బంధువులు, కుటుంబ సభ్యులు సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ఉగాది పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగువారిలో కొత్త ఆనందాలు తెచ్చే పండుగల్లో ఉగాది ప్రత్యేకమైందని అన్నారు. ఉగాది పర్వదినాన ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభిమానులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం ఆలోచించి పరితపించే నాయకుడు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అని కొనియాడారు.

## శ్రీసూర్యనారాయణస్వామి ఆలయానికి భూమిపూజ

సంతబొమ్మాళి, మార్చి 30, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మించనున్న శ్రీసూర్యనారాయణస్వామి ఆలయం నిర్మాణానికి సోమవారం భూమిపూజ జరగనుంది. స్థానిక శ్రీగోదావరి పోలమ్మతల్లి ఆలయం ప్రాంగణం లో సూర్యనారాయణస్వామి ఆలయం నిర్మాణానికి గ్రామస్తులు సంకల్పించారు. ఇదే ప్రాంగణంలో శ్రీపంచముఖాంజనేయస్వామి ఆలయం కూడా ఉంది. ఉదయం జరగనున్న ఈ శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్దఎత్తున హాజరు కావాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

## శ్రీరామనవమి శుభరాట



కంచిలి, మార్చి 30, ప్రభాతవార్త

సోంపేట రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీరామ నవమి వేడుకలు కోసం శుభరాట వేశారు. ఆదివారం ఉదయం గ్రామస్తులు, రైల్వే అధికారులు శ్రీరామ సేవకులు ఆధ్వర్యంలో ఈ శుభరాట కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కూరగాయల వ్యాపారస్తులు సూరిశెట్టి జగన్ దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాట కార్యక్రమం నిర్వహంచారు. స్థానికులు శ్రీరామనవమి గోడపత్రికను ఆవిష్కరించారు.

## వైకాపా కార్యాలయంలో పంచాంగ శ్రవణం

కంచిలి, మార్చి 30, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ నర్తు రామారావు నిర్మించిన వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉగాది సందర్భంగా పంచాగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించి ఈ సంవత్సరం వైఎస్సార్ పార్టీకి అనుకూలంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, వైఎస్సార్ పార్టీ నాయకుడు గుమ్మడి రాందాస్, లడ్డుకేశ్వర పాత్రో, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్న కొరికాన భవాని

కొత్తూరు, మార్చి 30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహి స్తున్న ఉగాది పురస్కారాల లో భాగంగా కొరికాన ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా పాతపట్నం నియోజక వర్గం జనసేన నాయకురాలు కొరికాన భవానిని సన్మానించి ఉగాది పురస్కారాన్ని అందిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనసేన నేత కొరికాన భవానీని నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా చేపట్టాలని సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా ఈ మేరకు పురస్కార గ్రహీత ప్రముఖ సామాజిక సేవకురాలు, నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవానీని కొత్తూరు మండల జనసేన అధ్యక్షురాలు దొంపాక జయరాజు ఆధ్వర్యంలో జనసైనికులు సంబరాలు జరుపుకున్నారు.

## రాధాకృష్ణ మందిరంలో ఎంపీ కలిశెట్టి ప్రత్యేక పూజలు

రణస్థలం, మర్చి 30, ప్రభాతవార్త



మండలంలోని కోష్టలో శ్రీరాధాకృష్ణ మందిరంలో ఉగాది సందర్భంగా ఆదివారం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ అప్పలనాయుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు, రైతులకు ఈ సందర్భంగా ఉగాధి శుభాకాంక్షలు తెలుపుతూ సుఖ సంతోషాలు, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు మంచి జరగాలని శ్రీరాధాకృష్ణ మందిరంలో పూజలు నిర్వహించారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 30, ప్రభాతవార్త

విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. కన్యకా పరమేశ్వరి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిం చారు. శ్రీనివాస జ్యూయలర్స్ యజమాని పైడిశెట్టి దినేష్, సత్యసాయి స్కూల్ కృష్ణతేజ కన్వెన్షన్ రిక్కి తెలుగు కేలండర్ను అందజేశారు. విశ్వహిందు పరిషత్ సభ్యులు ఈ కేలండర్ను ఆవిష్కరించారు. బెల్లుపడ శివానందగిరిలో సత్యనారాయణ వ్రతం, పంచాంగ శ్రవణం నిర్వహించారు. జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉగాది వేడుకలు జరిగాయి. తెన్నేటి తేజేశ్వరశర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం కవి సమ్మేళనం జరిగింది. సెక్రటరీ జోహార్ఖాన్ ఆధ్వర్యంలో కవులు పండి ఢిల్లేశ్వరరావు, బండారు దుర్గాప్రసాద్, మద్దిల కేశవరావు, రాజశేఖర్, నందికి ప్రసాద్రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందు భూషణ్ పండా, రషీదా సుల్తానా, ప్రమోద్కుమార్, అలీంఖాన్, సయ్యదా సుల్తానా, కైలాస్ పండా, తదితరులు పాల్గొన్నారు. పతాంజలి యోగాశ్రమంలో తెన్నేటి తేజేశ్వరశర్మ పంచాంగ శ్రవణం నిర్వహిం చారు. ఆది యోగి విగ్రహానికి అర్చన చేశారు.

శ్రీకాకుళం వార్త



## సంతబొమ్మాళిలో ముగ్గుల పోటీలు



సంతబొమ్మాళి, మార్చి 30, ప్రభాతవార్త

ఉగాది పర్వదినం సందర్భంగా సంత బొమ్మాళిలో ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ఉగాది ఉత్సవాలు కమిటీ ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహిస్తుంటారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. ఈ పోటీలలో ఎక్కువమంది మహిళలు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల కోసం 2న ఇంటర్వ్యూలు

ఇచ్ఛాపురం, మార్చి 30, ప్రభాతవార్త

బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏప్రిల్ 2 బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.రామారావు చెప్పారు. మండలంలో గల ధరఖాస్తుదారులు ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం వద్దకు హాజరు కావాలని, బ్యాంకర్ల సమక్షంలో ఎంపిక ఉంటుందని చెప్పారు.

## చలివేంద్రాలు ఏర్పాటు

ఇచ్ఛాపురం, మార్చి 30, ప్రభాతవార్త



బస్టాండ్లో భగవతి స్వేచ్ఛావతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు, వైస్ చైర్పర్సన్ లాబాల స్వర్ణమణి ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మోహన్రెడ్డి, హరి, తిరుమల, దుర్యోధన, ఎర్రయ్యరెడ్డి, మోహనరావు, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు. ఈదుపురంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి తన తల్లిదండ్రులు దివంగత దువ్వు రాజయ్యరెడ్డి, రమణమ్మ దంపతుల జ్ఞాపకార్థం దువ్వువీధి జంక్షన్లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీలాద్రిరెడ్డి మోహన్రెడ్డి, శ్యామసుందర్రెడ్డి, వెంకటరమణ చౌదరి, పూర్ణచంద్రరెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, పురుషోత్తంరెడ్డి, భీమారావురెడ్డి, బాబూరావు, గోపి, చంద్రయ్య, సత్యం, రాజారావు, విక్రం, భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జిల్లాలో అన్యమత ప్రచారం



జలుమూరు, మార్చి 30, ప్రభాతవార్త

జలుమూరు మండలంలోని కొండ కామేశ్వరిపేటలో 300 సంవత్సరాలకు పైగా వెలసియున్న ఎండల మల్లికార్జునస్వామి ఆలయంతో పాటుగా మరికొన్ని ఆలయాల గోడలపై క్రైస్తవ మతంనకు సంబంధించి పలు రాతలు, క్రైస్తవ శిలువ గుర్తులు గుర్తు తెలియని వ్యక్తులు రాసినట్లు గ్రామస్తులు తెలిపారు. తెల్లవారే సరికి ఉగాది సందర్భంగా భక్తులు ఆలయంనకు వెళ్లేసరికి ఈ రాతలు దర్శనమిచ్చాయి. ఉగాది రోజున చోటు చేసుకున్న ఘటనతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తక్షణమే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, పలు జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన స్వామీజీలు తక్షణమే దుండగులను అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వెను వెంటనే గ్రామానికి చేరుకున్న ఎస్పీ కె.మహేశ్వరరెడ్డి, ముగ్గురు డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. 300 ఏళ్ల చరిత్ర కలిగిన ఎండల మల్లికార్జునస్వామి ఆలయంలోని గోడలపై కొందరు దుండగులు యేసుక్రీస్తు శిలువ వేయడంతో పాటు యేసును నమ్మనివాడు పాపి, యేసు మీ రాకపై ఎదురు చూస్తున్నాడు, యెహోవా మాత్రమే దేవుడు వంటి వ్యాఖ్యలు రాయడంతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు దుండగులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆదివారం ఉదయం ఉగాది కావడంతో భక్తులు తెల్లవారేసరికి ఆలయంనకు చేరుకోగా ఆలయ గోడలపై ఇటువంటి రాతలు కనిపించడంతో వెంటనే వారు గ్రామస్తులకు, అర్చకులకు విషయాన్ని వివరించినట్లు సమాచారం. గ్రామపెద్దల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఆలయానికి చేరుకుని ఆలయ గోడలపై ఉన్న రాతలను పరిశీలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్రీయ స్వయం సేవకర్, విశ్వహిందూ పరిషత్, జిల్లా బిజెపి ప్రతినిదులు, వివిధ సంఘాలు ఆలయం వద్దకు పెద్దఎత్తున చేరుకుని హిందూ ఆలయాలపై గోడలపై అన్యమత ప్రచార రాతలు చూసి దుండుగలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దని, వారి వెనుక ఎంతటి వారు ఉన్నా తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

సంతకవిటి, మార్చి 30, ప్రభాతవార్త



తెలుగు సంవత్సరాది విశ్వవసు నామ ఉగాదిని ఆదివారం గ్రామంలో మండల అధ్యక్షుడు గట్టి భాను ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఆనందోత్సవాలతో తెలుగు పండుగను జరుపుకున్నారు. చిన్న చిన్న సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలతో చేయించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పురోహితులతో పంచాంగ శ్రవణం సాయంత్రం నిర్వహించారు. గ్రామస్తులందరూ ఆసక్తిగా తమ రాశి ఫలాలను పురోహితున్ని అడిగి తెలుసుకున్నారు. సంతోషంగా తెలుగు సంవత్సర ఉగాది పండుగను సంతకవిటిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే చుట్టుప్రక్కల గ్రామాల్లో కూడా పండగ వాతావరణం నెలకొంది.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు



రణస్థలం, మార్చి 30,ప్రభాతవార్త

మండలంలోని కోష్టలో వెలసిన శ్రీ సీతారాముల కళ్యాణానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిసిని జగన్నాథంనాయుడు దంపతులు ఆదివారం కళ్యాణరాటను వేశారు. శ్రీరామనవమి నాడు శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపి అనంతరం మహన్నదాన, పట్టాభిషేకం ఊరేగింపు ఘనంగా నిర్వహంచేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యుడు హరికృష్ణ తెలిపారు. ఎంపీటీసీ పిసిని అసిరినాయుడు, మాజీ ఎంపీపీటీ పైడి అప్పడుదొర, గ్రామస్తులు పాల్గొన్నారు.


పదవీవిరమణ శుభాకాంక్షలు



రేగులవలస వెంకటరమణ మూర్తి
హైస్కూల్ ప్లస్ ఫ్యాకల్టీ
(బాలికల జూనియర్ కళాశాల), రొట్టవలస
కాలేజ్ : బాలికల జూనియర్ కాలేజ్, రొట్టవలస, సరుబుజ్జిలి మండలం, శ్రీకాకుళం జిల్లా

మా నాన్నగారు, మా మార్గదర్శి
శ్రీ రేగులవలస వెంకటరమణమూర్తి గారు
ఉపాధ్యాయ వృత్తిలో సుమారు 30 ఏళ్లు విశిష్ట సేవలను అందిస్తూ హైస్కూల్ ప్లస్ ఫ్యాకల్టీగా రిటైర్మెంట్ కాబోతున్న సందర్భంగా వారికి రిటైర్మెంట్ అనంతరం జీవితం ఆనందంగా మన:శ్శాంతితో ప్రశాంతంగా సాగాలని కోరుకుంటూ..

కుమారుడు
రేగుల వలస ప్రవీణ్కుమార్
బిప డిప్లమా ఇన్ ఫిజియోథెరపీ

కుమారుడు
రేగులవలస ప్రదీప్కుమార్
ఎం.ఫార్మా, మెడికల్ కోడర్
కోడలు : భావన మనుమరాలు : ప్రయుక్త
గరికిపాలెం, జె ఆర్ పురం
రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా

# రంజాన్ రుచులు

## హలీమ్



రంజాన్ మాసంలో రోజా ఉన్నవారంతా ఉపవాస దీక్ష ముగించాక, బలవర్ధక ఆహారం తీసుకుంటారు. ఇలా తీసుకునే ఆహారంలో హలీమ్ ఒకటి. అనేక పోషకాలతో నిండిన హలీమ్‌ను రోజా ఉన్నవారే గాక, ఇతరులు కూడా ఇష్టంగా తింటారు. మసాలా ఘాటు, డ్రై ఫ్రూట్స్ తో ఘుమఘుమలాడే హలీమ్‌ను ఇంట్లో ఎలా వండుకోవచ్చో చూద్దాం.

కావలసినవి: మటన్ ఖీమా ముప్పావు కేజీ, పచ్చిమిర్చి ఎనిమిది, అల్లంవెల్లుల్లి పేస్టు టేబుల్ స్పూను, పసుపు అర టేబుల్ స్పూను, దాల్చిన చెక్క రెండు ముక్క, లవంగాలు నాలుగు, యాలకులుమూడు, సోంపు టేబుల్ స్పూను,

**కావలసినవి :** మటన్ ఖీమా-ముప్పావు కేజీ, పచ్చిమర్చి-ఎనిమిది, అల్లం వెల్లుల్లి పేస్టు-టేబుల్ స్పూను, పసుపు-అర టేబుల్ స్పూను, దాల్చిన చెక్క-రెండు అంగుళాల ముక్క, లవంగాలు-నాలుగు, యాలకులు-మూడు, సోంపు-టేబుల్ స్పూను.

✦ మిరియాలు టేబుల్ స్పూన్, ఉప్పు రుచికి సరిపడా, గోధుమ రవ్వ అరకప్పు, మినప్పప్పు టేబుల్ స్పూను, కందిపప్పు టేబుల్ స్పూన్, పచ్చిశనగ పప్పు టేబుల్ స్పూన్, పెసరపప్పు టేబుల్ స్పూను, బియ్యం టేబుల్ స్పూను. ఆయిల్ మూడు టేబుల్ స్పూన్లు,

✦ఉల్లిపాయలు నాలుగు(సన్నగా తరుక్కోవాలి), అల్లంవెల్లుల్లి పేస్టు టేబుల్ స్పూను, కొత్తిమీర తరుగుపావుకప్పు, పుదీనా తరుగు పావు కప్పు, పచ్చిమిర్చి చీలికలురెండు, మిరియాలపొడి అర టేబుల్ స్పూను, పసుపు పావు టీస్పూను, పెరుగు ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, నెయ్యి ఆరు టేబుల్ స్పూన్లు. గార్నిషు సరిపడా,

**తయారీ:** కుకర్ గిన్నెలో మటన్ ఖీమాను శుభ్రంగా కడిగి వేయాలి.4. దీనిలో పచ్చిమిర్చి, అల్లంవెల్లుల్లి పేస్టు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, సోంపు, మిరియాలు, పసుపు, రుచికి సరిపడా ఉప్పు, గ్లాసు నీళ్ల పోసి కలిపి, సన్నని మంటమీద బాదారు విజిల్స్ గానివ్వాలి.

✦ మరో కుకర్ గిన్నెతీసుకుని గోధుమ రవ్వ, పప్పులు, బియ్యం వేసి శుభ్రంగా కడిగి మూడు గ్లాసులు నీళ్లపోసి నాలుగు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. ఉడికిన మటన్ ఖీమాను మిక్సీ జార్లో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఊడిన పప్పులను కూడా మెత్తగా రుబ్బుకోవాలి

✦ సన్నగా తరిగిన ఉల్లిపాయ తరుగును గోల్డెన్ బ్రౌన్ కలర్లోకి వచ్చేంత వరకు వేయించాలి.

✦. ఇప్పుడు అల్లం వెల్లుల్లి పేస్టు వేసి పచ్చి వాసన పోయేంత వరకు వేయించి, తరువాత కొత్తిమీర, పుదీనా తరుగు, పచ్చిమర్చి వేయాలి.

✦ ఐవనీనన వేగాక మిరియాలపొడి, పసుపు, పెరుగు ఖీమా పేస్టు, పప్పుల పేస్టు, రుచికి సరిపడా ఉప్పువేసికలపాలి. మూతపెట్టి పదిహేను నిమిషాలు ఉడికించి, నెయ్యి, డ్రైఫ్రూట్స్ వేసి సర్వ్ చేసుకోవాలి. □

# అల్లాహ్ వరాల జల్లులకు సుదినం



రంజాన్ మాసం. ప్రపంచ దేశాల్లో భక్తి శ్రద్ధలతో కఠోర నియమనిబంధనలతో 30రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి చివరి రోజు తాము చేసిన ప్రార్థనలకు అల్లాహ్ వరాలిచ్చే పవిత్ర రోజు. నెల రోజుల పాటు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తాము తెలిసి తెలియక చేసిన తప్పులను క్షమించమని కన్నీరు మున్నీరుగా వేడుకునే దివ్య దినం రంజాన్. నెల రోజుల పాటు అల్లాహ్ ధ్యాన ముద్రలో ఉంటూ పండగ రోజు మోకరిల్లి చేతులు జోడించి వేడుకునే సుదినం.తెలుగురాష్ట్రాల్లో కుల మతాలకు అతీతంగా ఈద్‌గాహ్‌ల వద్ద శుభాకాంక్షలు తెలుపుకునే సత్ సంప్రదాయం ఉంది.నెల రోజుల దీక్షలకు అల్లాహ్ నుంచి వరాలు పొందే సుదినం.

నెల రోజుల పాటు కఠోర నియమనిష్టలతో ఉపవాసదీక్షలు పాటించిన వారికి నేడు రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రార్థనల సందర్భంగా వారి భక్తి ప్రవర్తులకు భగవంతుడు వరాలిచ్చే సుదినం. ఏడాదిలో వచ్చే ఈ సుదినం కోసం ఎంతో నిరీక్షించిన వారికి వరాలిచ్చే సుదినం ప్రార్థనల కోసం ఈదాగాహ్‌లు ముస్తాబు చేస్తున్నారు. నిన్న రాత్రి మసీదుల్లో ముస్లిం సొదరులు లైల్‌తుల్ జాయిజా ఆచరింస్తారు. రాత్రంతా అల్లాహ్ ధ్యానంలో గడిపారు. ఈ రోజు ఉదయం ఈదుల్ ఫితర్ ప్రార్థనలు జరుపుటకు సిద్ధమౌతున్నారు. కొత్త బట్టలు లేదా శుభ్రం చేసిన బట్టల్ని ధరించి కళ్ళకు సుర్‌మాను అలంకరించి, చక్కగా సుగంధ ద్రవ్యాల్ని పూసుకొని, ఒక దారి వెంట వెళుతూ మరో దారి వెంట ఇంటికి చేరటానికి ముస్లిం సొదరులు సిద్దమౌతున్నారు. నెల రోజుల పాటు నియమ నిబంధనలతో నిష్టతో ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు ఈదుల్ పితర్ ప్రార్థనలు జరుపుకోనున్నారు.

**ఈదుల్ పితర్ నమాజులకు సిద్ధం:** భారతదేశంలోని మూల మూలల్లో నేడు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ఈదులు ఫితర్ నమాజ్‌ను అచరించనున్నారు. ఇందుకు ముస్లిం సొదరులు సమాయత్తమౌతున్నారు. రంజాన్ సందర్భంగా బక్రీద్ మాసంలో హజ్‌యాత్రకు వెళ్ళలేని వారు మక్కా,మదీనాకు 'ఉమ్రా' చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో పలువురు ఇక్కడ నుంచి మక్కా,మదీనాకు పయనమయ్యారు. భారత దేశం నలుమూలల నుంచే కాక ప్రపంచదేశాల నుంచి విశేష సంఖ్యలో ఉమ్రా చేయటానికి ఇటీవల కాలంలో కదలి వస్తున్నారు. షాబాన్ మాసం ముగిసిన తరువాత 'నెలవంక దర్శనంతో' రంజాన్ నెల రాత్రి వేళల్లో తరావీహ్ నమాజుల్లో దివ్యఖుర్‌ఆన్‌ను పఠించటం మొదలు పెడతారు. రంజాన్ మాసం పూర్తి అయిన తరువాత నెలవంకను చూసి తరావీహ్ నమాజుల్ని ఆపివేస్తారు. ఉదయం పండగను జరుపుకుంటారు. 30రోజుల పాటు మోమిన్ ముస్లింలు కఠోర నియమాలతో కూడిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఐదువేళల్లో తప్పని సరిగా నమాజులు ఆచరిస్తారు. సాయంత్రం మసీదుల్లో ఉపవాసదీక్షలు ముగింపు సందర్భంగా 'ఆష్ 'అనే ద్రవ పిండి పదార్థాలతో అందజేస్తారు. గతంలో ఇళ్ళ నుంచి ఉభయదారులు తయారు చేసి పంపే వారు. కానీ నేడు మసీదుల్లోనే కొంత మొత్తాన్ని ఖరారు చేసి తయారు చేసి ఉపవాసదీక్షలు పాటించే వారితో పాటు బయటి వ్యక్తులకు కూడా పంపిణి చేస్తున్నారు.



**లయల్‌తుల్ జాయజా:** రంజాన్ మాసంలోని చివరి పది రోజుల్లో ఐదు రాత్రుల్లో ఓ దివ్యరాత్రి ఉందని దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొన్నారు. ఈ రాత్రుల్ని అన్వేషిస్తూ రాత్రి జాగరణ చేయటం ఆనవాయితి. ఈ రాత్రుల్ని ఒక్కక్క మసీదుల్లో రాత్రి జాగరణ చేసారు. అర్ధరాత్రి దాటిన తరువాత వేకువ జాము 3గంటలకు కన్నీరు మున్నీరుగా రోదిస్తూ అల్లాహ్ వద్ద ప్రార్థనలు చేస్తారు. రాత్రి నెలవంక దర్శనం తరువాత (పొద్దుపొడిస్తే పండగ) ఇషా నమాజు తరువాత 'లయతుల్ జాయజా' అని అంటారు. 30రోజుల పాటు ఆచరించిన నమాజులకు ఉపవాసదీక్షలకు ఫలాన్ని ఇచ్చే రాత్రి అంటారు.ఈ రాత్రంతా మేల్కోని వేకువ జామున ఉదయం ఆచరించే నమాజును ఆచరించారు.

**ఒక వ్యక్తికి ఫిత్రా రూ.100లు:** రంజాన్ సందర్భంగా ఆచరించే ముఖ్యమైన సూత్రాల్లో 'ఫిత్రా' ఒకటి. కుటుంబంలో బతికున్న ప్రతి ఒక్కరి పేర కనీసం రూ.100లు ఫిత్రా చెల్లించాల్సి ఉంది. దీనిని పేదలకు దానం చేస్తారు. నేటి ధరలననుసరించి ఈ మొత్తాన్ని ఖరారు చేసినట్లు జామియా మస్‌జిద్ మౌలాన రేహాన్ ప్రకటించారు. అరబ్ దేశాల్లో ఆదివారం ఈదుల్ పితర్ నమాజను ఆచరించారు.

\- ఎస్.రహంతుల్లా,

## షీర్ ఖుర్మా



**కావలసినవి:** 4 కప్పులు (960 మి.లీ) పాలు (పూర్తి పాలు/పూర్తి కొవ్వు)1 కప్పు (50 గ్రాములు) సన్నని వెర్మిసెల్లి (ఫైన్ సెవియన్)1/4 కప్పు (50 గ్రాములు) ఆర్గానిక్ షుగర్ (లేదా 3 నుండి 4 టేబుల్ స్పూన్లు కండెన్స్ మిల్క్) (రుచికి అనుగుణంగా సర్దుబాటు చేయండి)8 ఖర్జూరాలు (సన్నగా తరిగినవి)2 టేబుల్ స్పూన్లు చిరోంజీ విత్తనాలు 20 గ్రాములు బాదం 20 గ్రాములు జీడిపప్పు20 (10 గ్రాములు) పిస్తాపప్పులు 3 టేబుల్ స్పూన్లు (45 మి.లీ) నెయ్యి (లేదా అవసరమైనంత)1/2 టీస్పూన్ ఏలకుల పొడి1 టీస్పూన్ (5 మి.లీ) తినదగిన రోజ్ వాటర్ 1/4 నుండి 1/2 కప్పు తియ్యని మాఆ (ఖోయా తియ్యగా ఉపయోగిస్తే, చక్కెర తగ్గించండి)

**తయారీ:** ●. 2 కప్పుల నీటిని మరిగించి, సగం నీటిని మరొక చిన్న గిన్నెలో పోయాలి. ఒక గిన్నెలో బాదం, పిస్తా మరియు జీడిపప్పులను నానబెట్టండి. మరొక గిన్నెలో చిరోంజీ గింజలను నానబెట్టండి.● 30 నిమిషాల తర్వాత, వేడి నీటిని తీసివేసి, రెండు గిన్నెలలో చల్లటి నీటిని పోయాలి. ● ఈలోగా ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోండి. ● నీటిని పూర్తిగా తీసివేసి, బాదం మరియు పిస్తాపప్పుల తొక్క తీసి, తొక్క తీసి, గది ఉష్ణోగ్రత వద్ద తాజా నీటిలో కనీసం 1 నుండి 2 గంటలు నానబెట్టండి. చిరోంజి గింజల నుండి నీటిని తీసివేసి శుభ్రమైన గుడ్డకు బదిలీ చేయండి. వాటిని ఆరబెట్టి మెల్లగా రుద్దండి. తొక్క ఊడిపోవడం. తొక్కను మరియు గోధుమ రంగు గింజలు ఉంటే వాటిని తొలగించండి. విత్తనాలను ఒక చిన్న గిన్నెలో ఉంచి పక్కన పెట్టుకోండి. ● గింజలు 1 నుండి 2 గంటల తర్వాత బాగా నానబెట్టిన తర్వాత, వారి మెతగా కోసి పక్కన పెట్టుకోండి. గింజలు వేయించే ముందు పొడిగా ముందు పొడిగా ఉండేలా చూసుకోండి.

● సన్నని వర్మిసెల్లి సాధారణంగా పొడవుగా ఉంటుంది మరియు విరిగిపోదు. మీరు వాటిని కొద్దిగా విరిచి 1 కప్పు (50 గ్రాములు) కొలిచి పక్కన పెట్టుకోవాలి.

షీర్ ఖుర్మా తయారీ: ● మందపాటి అడుగున ఉన్న కుండలో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేడి చేసి, జీడిపప్పు మరియు బాదం పప్పులను వేడి నెయ్యిలో 1 నుండి 2 నిమిషాలు వేయించాలి. తరువాత పిస్తాపప్పులు మరియు చిరోంజి గింజలను వేసి వేయించాలి. వాట స్ఫుటంగా మరియు బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. గింజలు నానబెట్టడానికి 5 నుండి నిమిషాలు తీసుకున్న తర్వాత, ఒక ప్లేట్‌లోకి తీసివేయండి. అదే పాత్రలో ఖర్జూరాలు వేసి, మంచి వాసన వచ్చే వరకు వేయించి, ఒక ప్లేట్‌లోకి తీసుకోండి.1 టేబుల్ స్పూన్ నెయ్యి పోసి సెవియన్ వేసి, తక్కువ నుండి మీడియం మంట మీద బంగారు రంగు వచ్చేవరకు వేయించి, ఒక ప్లేట్‌లోకి తీసి పక్కన పెట్టు కోండి. అదే పాత్రలో, 4 కప్పుల పాలు పోసి, మీడియం నుండి తక్కువ మంట మీద మరిగించాలి. పాలు మరిగేటప్పుడు, 5 నిమిషాలు తరచుగా కలుపుతూ మరిగించాలి. తరువాత వేయించిన చిరోంజి గింజలు ఖర్జూరాలతో అలంకరించండి. □

## జెడ్‌ని పెంచేద్దామా !



పచ్చలు పొదిగినట్లుగా మెరిసిపోయే జెడ్‌ని చూసి ముచ్చటపడని వారుండరేమో! ఈ సక్యులెంట్‌ని ఇండోర్ ప్లాంట్‌గా, అర్నమెంటల్ రకంగానే కాదు..గిఫ్టింగ్ కోసమూ ఎంచుకో వచ్చు. దీన్ని పెంచు కోవడమెలాగో తెలిస్తే మరింత బాగుంటుంది కదా

**కాంతి అవసరం :** ఇవి పెరిగే వాతావరణంలో తగినంత వెలుతురు ఉండాలి. కనీసం రోజులో గంటైనా తగిలేలా చూసుకోవాలి. పశ్చిమం, దక్షిణం వైపు ఉండే కిటికీల దగ్గర వీటిని అనువుగా పెంచుకోవచ్చు. గది మరీ చీకటిగా ఉంటే ఎల్ఈడి కాంతులైనా ప్రసరించేలా చూసుకోవాలి.

**. నీళ్ల పోయాల్సిందే :** మట్టిలో తేమ నిల బడితేనే మొక్క ఆరోగ్యంగా ఉంటుంది. అలాగని మరీ బురదబురదగా ఉండ కూడదు సుమా! ఈ నీటిని నింపుకొనే ఆకులు పచ్చగా ఉంటాయి. మొక్క చుట్టూ మట్టి గట్టిపడకుండా ఎప్పటికప్పుడు వదులు చేసు కోవ డమూ ముఖ్యమే. అప్పుడే వేళ్లకూ గాలితగిలి ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**పోషకాలు ఇస్తేనే :** ఎంత ఎడారి మొక్క అయినా.. తగినన్ని పోషకాలు అందిస్తేనే చక్కగా ఎదుగుతుంది. దీనికి కనీసం నెలకోసారైనా నీళ్లలో కరిగే ఎన్‌పికె ఎరువుని అందించాలి. చని పోయిన, పాడైన కొమ్మల్ని ఎప్పటికప్పుడు తీసేయాలి. ఇలా చేస్తేనే జెడ్ ఆకులతో నిండుగా కనిపిస్తుంది. □

## చిన్న చిన్న జాగ్రత్తలు అవసరం



అవసరం ఆనందంగా సాగే దాంపత్యం.. ఇదేలా ఏ జంటైనా కోరుకునేది. దీనికోసం పెద్ద పెద్ద త్యాగాలే చేయక్కర్లేదు. చిన్న చిన్న జాగ్రత్తలు చాలు ఆ ప్రయాణం సజావుగా సాగేలా చేస్తుంది అంటారు నిపుణులు. ఎలాగంటే.. ఎన్నిసార్లు చేసినా కాల్ లిఫ్ట్ చేయరు చాలమంది భార్యల నుంచి వచ్చే ఫిర్యాదే ఇది. అవతలి నుంచేమో 'బిజీగా ఉన్నా. ఆ మాత్రం అర్థం కాదా' అన్న సమాధానం వచ్చేస్తుంది. చిన్న సమస్యగానే కనిపిస్తుంది కానీ.. ఆ కొద్ది సమయంలో ఏదైనా చెడు జరిగిందేమోనన్న భయం, తమన నిర్లక్ష్యం చేసునతన్నారన్న బాధ.. ఇలా వాళ్ల మనసులో ఎన్ని నెగెటివ్ ఆలోచనలు తలెత్తుతాయో తెలుసా? అలాంటప్పుడు మీటింగ్‌లో ఉన్నాను. మళ్లీ చేస్తాను' అని చెప్పి పెట్టేయొచ్చు. లేదా మెసేజ్ చేసినా మంచిదే. నెగెటివ్ ఆలోచన లకు తావుండదు. 'పొసెసివ్ నెస్' అని అందమైన పేరు పెట్టినా.. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు చెక్ చేయడం అనుమానం కిందే లెక్క. సరిగా సమయం కేటాయించట్లేదు, ఫోన్‌లోనే ఉండిపోతున్నా రనిపిస్తే సాయంత్రం ఫలానా సమయం తర్వాత నో ఫోన్, సోషల్ మీడియాకి ఇన్ని గంటలే అన్న నియమాలు పెట్టుకోండి. నిర్లక్ష్య భావన ఉండదు. పొగడ్తలు అందుకోని వారు ఎవరుంటారు చెప్పండి? కానీ మన అనుకున్న వాళ్ల నుంచి వస్తే అదిచ్చే ఆనందమే వేరు. కూర బాగున్నా, ఆయన షర్టులో అందంగా ఉన్నా చెప్పేయండి. ఇది మీ బంధంపై సానుకూల ప్రభావం చూపుతుంది. కావాలంటే ప్రయత్నించి చూడండి. ఏ బంధంలో గొడవలు, చిరుకోపాలు ఉండవు? అయితే అవి ఆ సమస్యకే పరిమితం అవ్వాలి. నువ్వెప్పుడూ అంతే', పోయినసారీ అలానే చేశావు అంటూ పాతవి తవ్వకుంటూ వెళ్లొద్దు. ఎప్పటికప్పుడు మరిచిపోండి. అలాకాకుండా చిట్టా పోగేసుకుంటూ వెళితే, ప్రేమపోయి.. అయిష్టం, కోపం వంటివి పేరుకుపోతాయి. అలా చిన్నవే కదూ.. కాకపోతే నిర్లక్ష్యం చేస్తుంటాం. వాటిని కాస్త పట్టించుకుంటే.. అందమైన బంధం మీ సొంతం. కావాలంటే ప్రయత్నించి చూడండి. □

## పరీక్షలవేళ అమ్మలకు పరీక్ష ..

ఏడాదంతా చదవడం ఒక ఎత్తయితే, పరీక్ష రాయడం ఇంకో ఎత్తు. భయంతో చదివింది మర్చిపోవడం, సమర్థంగా రాయలేకపోవడం కద్దు. ఈ సమయం పిల్లలకే కాదు అమ్మలకీ గుబులు పెట్టించేదే! అన్నింటినీ అందరినీ దూరం పెట్టేసి ధ్యాసంతా చదివించడం మీదే. ఈ నేపథ్యలో మానసిక నిపుణులు ఏమంటున్నారంటే ...

ఇవాళ్టి రోజున బాగా చదివితేనే స్థిరమైన జీవితం అనుకుంటున్నారంతా. దీంతో చదువూ వ్యాపార ధోరణిలోకి మారింది. ఆ పోటీలో నెగ్గుకురావాలనే ఆశతో తల్లిదండ్రులు. నీ కోసం మేమింత కష్టపడుతున్నాం, నువ్వు దానికి తగ్గట్టు చదివి బాగా స్థిరపడాలి అంటారు. తండ్రుల కంటే తల్లులు సున్నితం కనుక బాగా చదవమని ఒత్తిడి చేస్తారు. ప్రోత్సహించడం మంచిదే. కానీ తమ పిల్లల సామర్థ్యం గురించి ఆలోచించడం లేదు. ఎక్కువసేపు చదివితే ఎక్కువ మార్కులొస్తాయని, బొత్తిగా సేదతీరనివ్వడంలేదు. బాగా చదవమని పోరు పెడతారు. అనుక్షణం సలహాలిస్తూ భయపెడతారు. చదువుకున్న అమ్మలూ ఇందుకు మినహాయిపు కాదు. పోటీ తట్టుకపోలంటే చాలా శ్రమించాలనుకుంటారు. స్కూల్లో, ట్యూషన్లో, ఎటు చదివిస్తారు. ఇంట్లోనూ క్షణవ వృథా చేయొద్దంటే అది మామూలు ఒత్తిడి కాదు. మీ పిల్లలకూ మంచి మార్కులే రావచ్చు. కానీ ముందుగానే అంచనా లొద్దు. వాళ్లకు



చదువు ప్రాధాన్యత గురించి చెప్పి ఇక వదిలేయండి. వాళ్ల బాధ్యతగానే ఉంటారు. మార్కులు, ర్యాంకులు అంటూ ప్రమాణాలూ ఉద్వేగాలు సరికాదు. వీటి వల్ల అమ్మల పిల్లకూ కూడా ఆందోళనే. నిజానికి వాళ్లకీ బోలెడు సందేహాలు, అనుమానాలుంటాయి. అంచానాలు భయపెడుతుంటాయి. అమ్మానాన్నల ఆశలు, టీచర్లకిచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వీటన్నింటి మధ్య తమను నిరంతరం అమ్మ గమనిస్తూ సలహాలిస్తోంటే ఆందోళన చెందుతారు. అసలే చదవగలమా అనే సందేహం అన్నింటా స్నేహితులు మెరుగ్గా ఉంటే ఆందోళన.. చదివిన ప్రశ్నలు పరీక్షలోన వస్తాయా, భవిష్యత్తు ఏమవుతుందన్న కంగారు. పరీక్ష సరిగ్గా రాయకపోతే అంతా అవమానిస్తారన్న భయం. ఇన్ని దిగుళ్లతో పుస్తకాల ముందు కూర్చున్నా చదవలేరు. రోజులలా గడిచి పరీక్షలు వచ్చేసరికి కంగారు మరీ ఎక్కువౌతుంది. ఆ టెన్షన్‌తో చదివినవీ గుర్తురావు. ఫెయిలైపోతానని బెంబేలుపడతారు.

**పరిష్కారం ఏమిటంటే..** పిల్లల్ని మంచి విద్యాసంస్థలో చేర్పించాం. ఏడాదంతా చదివారు. నెలవారీ పరీక్షలన్నిటిలో ఉత్తీర్ణులయ్యారు. ముందే అనేక ఆందోళనలతో సతమతమౌతున్న పిల్లల్ని మనం ఇంకా ఒత్తిడి పెట్టకూడదు. ఇంత పోటీ ఉన్నందున మన పిల్లలకు ర్యాంకు వచ్చినా, రాకపోయినా అర్థం చేసుకుని అంగీకరించాలి. జీవితంలో స్థిరపడటమే ముఖ్యం కానీ ఈ లక్ష్యాలు కాదు అనుకోవాలి. వాళ్ల ఒత్తిడి తగ్గించాలేగానీ పెంచకూడదు. అందుకోసం ఆశావహంగా ఉండాలి. నువ్వు కష్టపడి చదివావు కదా! చక్కగానే రాస్తావు. ఫలతం గురించి ఆలోచించక నిశ్చింతగా ఉండు అంటూ అనునయించాలి. కొందరు పిల్లలు పరీక్షల కంగారులో అర్థంకాలేదు.మర్చిపోతున్నా మంటారు.అలాంటప్పుడు విడమరిచి చెప్పండి లేదా చెప్పించండి. విన్నది గుర్తుంచుకోమని, సుదీర్ఘమైనవి తేలిగ్గా రాయమని చెప్పి నిబ్బరం కలిగించండి. అంతేకానీ మాటిమాటికీ సలహాలివ్వొద్దు. వాళ్లంతట వాళ్ల చదువుకునేలా చేయండి. అడిగితేనే ఆసరా ఇవ్వండి. అవసరమైతేనే సాయం చేయండి. పక్కనే ఉండి డిపెండెన్సీ పెంచొద్దు. ఆందోళనకూ గురిచేయొద్దు. ఇంటి వాతావరనాన్ని ఆహ్లాదంగా ఉంచండి. బిగ్గరగా మాట్లాడటం, టివి హోరూ వద్దు. ఇష్టమైనవారితో మాటలు, నచ్చిన వ్యాపకం.. అలా మధ్యలో సేత తీరుతుంటే ఒత్తిడి ఉండదు.కొందరు ముందంతా ఒత్తిడి చేసి చివర్లో పరీక్ష తప్పినా ఫర్లేదనేస్తారు. ఇలాంటి ధోరణి కూడదు. కంట్రోల్, కర్షన్, కంపేరింగ్, కమిట్‌మెంట్ ఈ నాలుగూ వద్దు. పిల్లలను విచ్ఛిన్నమయ్యే స్థితికి తీసెకెళ్లక స్థిమితంగా ఉంచండి. సత్ఫలితాలు తప్పకుండా వస్తాయి. □

## నీళ్లని నిర్లక్ష్యం చేయరాదు !

ఎండలు పెరిగే కొద్దీ ఒంట్లో నిస్సత్తువ, కళ్లు తిరగడం వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటప్పుడు చల్లగా ఓ గ్లాసు మంచినీళ్లు తాగితే చాలు.. కుదుటపడొచ్చు. అంతేకాదు, నీటిని తాగడం వల్ల మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయట. ✦ డీ హైడ్రేషన్ వల్ల శరీరంలోని శక్తి స్థాయిలు పడిపోతాయి. అప్పుడే కాదు, మరెప్పుడైనా కళ్లు తిరుగుతున్నా, అలసటగా అనిపించినా.. కడుపు నిండా తినలేదేమో అనుకోవడమే కాదు.. తగినన్ని నీళ్లు తీసుకున్నామో లేదో అని కూడా గమనించుకోండి అంటున్నారు నిపుణులు.

✦ వేళ కాని వేళ ఆకలి వేస్తుందా? వెంటనే ఓ గ్లాసు నీళ్లు తాగండి. కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎందుకంటే ఆకలి, దాహం భావనల్ని మెదడు ఒకేలా గ్రహించడమే ఇందుకు కారణం. లేదంటే బరువు పెరిగిపోయే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు లేకుండా ఉండటానికీ, వడదెబ్బ తగలకుండానూ, కీళ్లు తేలిగ్గా కదలడానికీ, సున్నితమైన కణజాలం దెబ్బతినకుండానూ నీరెంతగానో సాయపడుతుంది.

✦ ఈ కాలమే కాదు..ఎప్పుడైనా సరే. నీళ్లు సరిగా తాగకపోతే ఆహారం సరిగా జీర్ణ కాదు. బంట్లో వ్యర్థాలు, కొవ్వులు పేరుకుపోయి బరువూ పెరిగిపోతాం. అందుకే డైటింగ్ చేసేవారు సమతులాహారం తీసుకోవడంతో పాటు తగినన్ని నీళ్లూ తీసుకోవాలంటారు నిపుణులు అలానే మూత్ర పిండాల పనితీరు, ఇతర శరీర విధులు సక్రమంగా సాగిపోవాలన్నా కూడా ఇవి ఎంతో అసవరం. ✦ ఉదయం నిద్ర లేచాక ఓ గ్లాసు నీళ్లు తాగితే రోజంతా హుషారు గా ఉండొచ్చట. ముఖ్యంగా పెద్ద పేగులో పేరుకుపోయిన మలినాలు తొలగిపోతాయి. అధిక రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతేకాదు డీ హైడ్రేషన్ వల్ల వచ్చే తలనొప్పితో పాటు మైగ్రెయిన్, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్లూ తగ్గుతాయట. □



## వీటిని ఓవెన్‌లో వేడి చేయొద్దు ..



✦ పుట్ట గొడుగులను తిరిగి వేడి చేస్తే అందులో ఉన్న పోషకాలు నశించడమే కాదు, ఇన్ఫెక్షన్లు కలిగిస్తాయి.

✦ ఉడికించిన కోడిగుడ్లు, చిల్లీ పెప్పర్స్, నరబొకోలి, అవెన్‌లో వేడిచేస్తే అవి హానికరంగా తయారవుతాయి.

✦ అన్నం మిగిలితే.. రెండోరోజు అలాగే తినొచ్చు. ఒవెన్‌లోవేడి చేస్తే మాత్రం విషతుల్యమౌతుంది. ✦. నైట్రేట్లు విస్తారంగా ఉన్న బీట్‌రూట్, క్యారెట్, బచ్చలికూర లాంటివి అవెన్‌లో వేడి చేయకూడదు.

✦ ఉద్యోగినులు చనుబాలు భద్రం చేసి, బిడ్డకు ఆకలేసినప్పుడు తాగించే ఏర్పాటు చేస్తున్నారు. ఆ పాలు అవెన్‌లో వేడి చేయడం మంచిది కాదు. అవసరాన్ని బట్టి వేడినీళ్ల గిన్నెలో పాలపాత్రను ఉంచి గోరువెచ్చగా చేయొచ్చు. ✦ ఫ్రిజ్‌లో ఉంచిన పండ్లు చల్లగా ఉన్నాయని కొన్ని క్షణాలు కూడా అవెన్‌లో వేడి చేయకూడదు. ✦ కాఫీ వెంటనే తాగాలి. చల్లారిందని వేడి చేయకూడదు. ✦ ఉడికించిన బంగాళదుంపలు, ప్రాసెస్ చేసిన మాంసం, టొమాటో సాస్ అవెన్‌లో వేడి చేయకూడదు. □

# ఉగాది పర్వదినాన లాంఛనంగా ప్రారంభమైన జగ్గారెడ్డి సినిమా ఆఫీస్..

**మాస్ లీడర్,** జననేత జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభించారు ఆయన కుమార్తె జయలక్ష్మీ ్మ రెడ్డి , భరత్ సాయి రెడ్డి. ఉగాది పర్వది నాన ప్రారంభమైన ఈ సినిమా ఆఫీస్‌లో జరిగిన పూజలో పాల్గొన్నారు జగ్గారెడ్డి. విద్యార్థి నాయకుడిగా ప్రయాణం మొదలు పెట్టి అంచెలంచెలుగా రాష్ట్రనాయకుడిగా ఎదిగిన జగ్గారెడ్డి రాజకీయాల్లో అందరికీ ఆదర్శం. ఆయన సినిమా రంగంలో అడుగుపెడుతన్న కథలో టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి పేరుతో నిర్మాణం కానున్న ఈ మూవీ ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. త్వరలో ప్రారంభంకానున్న జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ ఉగాది



పర్వదినాన ఆరంభిం చారు. ఈ సందర్భంగా మూవీ గ్లింప్స్ ని రిలీజ్ చేసింది టీం. మోస్ట్ పవర్ ప్యాకడ్ మాస్ లీడర్‌గా గ్లింప్స్ లో కని పించారు జగ్గారెడ్డి. ఈ సందర్భంగా మాస్ లీడర్ జగ్గారెడ్డి మాట్లాడుతూ దర్శకుడు రామానుజం చూపించిన జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్ పోస్టర్‌కి మొదట ఆకర్షితుడునయ్యాను. ఆతర్వాత ఆయన చెప్పిన కథ నాకు నచ్చింది . అందులో నా పాత్ర నాదే. ఎవరో రాసిన మాటలు పాత్రలుగా నేను ఉండను. అంతా ఒరిజినల్, మీకు తెలిసిన జెగ్గారెడ్డిని తెరమీద చూస్తారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం రాష్ట్ర నాయకుడి వరకూ వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హత్యా ప్రయత్నాలు దాటుకోని ఇంతవరకూ చేరిన నాప్రయాణం ఈ కథలో కనపడుతుంది. సినిమా ఇండస్ట్రీలో కూడా నాప్రయాణం మొదలైంది. దీనికి అడ్డాగా ఈ ఆఫీస్ ఉంటుంది. ఇది జగ్గారెడ్డి అడ్డా అనుకోండి.. అన్నారు.. దర్శకుడు వడ్డి రామానుజం మాట్లాడుతూ సంగారెడ్డికి వెళ్లి జగ్గారెడ్డి గారి గురించి తెలుసుకున్నాను. ఇందులో జగ్గారెడ్డి గారి పాత్రతో పాటు మంచి ప్రేమకథకూడా ఉంటుంది. జగ్గారెడ్డి గారు ఎంత మాస్ లీడరో అందరికీ తెలుసు. ఆయన జీవితంలోని ముఖ్య సంఘటనలు ఈ సినిమాలోకనిపిస్తాయి. త్వరలోనే ఈ సినిమా ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు నడుస్తున్నాయి. అన్నారు. నిర్మాత జయలక్ష్మీ ్మ రెడ్డి మాట్లాడుతూ మా నాన్నగారు జగ్గారెడ్డి జీవితంలో కొన్ని సంఘుట నలు విన్నాను. వాటిని తెరమీద చూడబోతున్నాం అనే ఆలోచనే

# చిరంజీవి, అనిల్ రావిపూడి చిత్రం ఘనంగా ప్రారంభం



**మెగాస్టార్ చిరంజీవి** మరోసారి ఎంటర్టైన్మెంట్‌ని రీడిఫైన్ చేయడానికి స్టేజ్ సెట్ అయ్యింది. ఇండియన్ సినిమాలో లెజండరీ లెగసీకి పేరుగాంచిన చిరంజీవి, యాక్షన్‌ప్యాక్డ్ ఎంటర్టైనర్ల నుంచి ఎమోషనల్ డ్రామాల వరకు దాదాపు ప్రతి జానర్‌లో అద్భుతమైన విజయాలు సాధించారు. దశాబ్దాల కెరీర్‌లో ఎన్నో హిట్స్, లెక్కలేనన్ని అవార్డులు, తరాలను దాటిన అభిమానులని సొంతం చేసుకున్నారు. ఇప్పుడు, మెగాస్టార్ అంచనాలను మరింత పెంచే ఎక్స యిటింగ్ ప్రాజెక్టుల కోసం సిద్ధమవుతున్నారు. సోషియోఫాంటసీ విశ్వంభర విడుదలకు రెడీ అవుతుండగా, మెగాస్టార్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడితో కలిసి ఒక ఎక్స యిటింగ్ న్యూ ఎంటర్టైనర్ కోసం చేతులు కలిపారు. 8 చిత్రాలకు 8 బ్లాక్ బస్టర్లతో అద్భుతమైన విజయ పరంపరను కొనసాగించిన అనిల్ రావిపూడి లేటెస్ట్ రిలీజ్ సంక్రాంతికి వస్తున్నాం భారీ విజయాన్ని సాధించడమే కాకుండా, రికార్డులను బద్దలు కొట్టి, 300 కోట్ల గ్రాస్‌ను దాటింది.

మోస్ట్ ఎవైటెడ్ 157ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. అర్చన సమర్పిస్తున్నారు.మెగా 157 ప్రాజెక్ట్‌ను ఈరోజు ఉగాది పండుగ సందర్భంగా అధికారికంగా పూజా కార్యక్రమంతో లాంచ్ చేశారు. ఇది చిత్రానికి గొప్ప ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ వేడుకకు విక్టరీ వెంకటేష్ క్లాప్ ఇచ్చారు, అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. స్టార్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగ వంశీ, యువి క్రియేషన్స్ విక్రమ్, దర్శకుడు వశిష్ట, శ్రీకాంత్ ఓదెల, బాబీ, శివ నిర్వాణ, వంశీ పైడిపల్లి, మైత్రి నవీన్ రవి, శిరీష్, అశ్విని దత్, రామ్ ఆచంట, శరత్ మరార్, విజయేంద్ర ప్రసాద్, కెఎస్ రామారావు, కెఎల్ నారాయణ, సురేష్ బాబు, వెంకట సతీష్ కిలారు, జెమిని కిరణ్, చుక్కపల్లి అవినాష్, జెమిని కిరణ్, నిమకాయల ప్రసాద్ వంటి చిత్ర పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.

హిలేరియస్ కామెడీ, ఫ్యామిలీ బేస్డ్ బ్లాక్ బస్టర్‌లను రూపొందించే అనిల్ రావిపూడి, హ్యూమర్ అండ్ హై ఎనర్జీతో కూడిన యాక్షన్ కంప్లీట్ ఎంటర్ టైనర్‌ని అందించడానికి సిద్ధమైయ్యారు.

చిరంజీవిని ఫ్రెష్ అండ్ డైనమిక్ అవతార్‌లో ప్రెజెంట్ చేసే అద్భుతమైన స్క్రీన్‌ప్లేని స్వయంగా రాశారు అనిల్ రావిపూడి. నవ్వులు, భావోద్వేగాలను బ్లెండ్ చేసి మెమరబుల్ ఎంటర్ టైనర్‌ని అందించబోతున్నారు. ఇందులో శంకర్ వరప్రసాద్ అనేది మెగాస్టార్ చిరంజీవి పాత్ర పేరు.

ఈ ప్రాజెక్ట్ కోసం సంక్రాంతికి వస్తున్నాం విజయం వెనుక ఉన్న ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ రైటర్స్. ఎస్ కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది.

తారాగణం: మెగాస్టార్ చిరంజీవి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, నిర్మాతలు : సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, బ్యానర్లు: షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్, సమర్పణ : అర్చన, సంగీతం : భీమ్స్ సిసిరోలియో, డీవోపీ : సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్, ఎడిటర్ : తమ్మిరాజు, రైటర్స్: ఎస్ కృష్ణ, జి. ఆది నారాయణ: ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ కృష్ణ,సూపర్‌వైజర్ : నరేంద్ర లోగిసా, లైన్ ప్రొడ్యూసర్ : నవీన్ గారపాటి, ఎడిషనల్ డైలాగ్స్: అజ్జు మహంకాళి, తిరుమల నాగ్, చీఫ్ కో డైరెక్టర్: సత్యం బెల్లంకొండ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

## విజయ్ సేతుపతి, పూరి, చార్మి మోస్ట్ ప్రెస్టీజియస్
# పాన్ ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్



**డాషింగ్ డైరెక్టర్** పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని అందించబోతోంది. యూనిక్ స్టోరీ, గ్రిప్పింగ్ కథనంతో పూరి జగన్నాథ్ తనదైన శైలిలో తెరకెక్కించనున్న ఈ చిత్రం, విజయ్ సేతుపతి చరిస్మాటిక్ ప్రజెన్స్ సరికొత్త అనుభూతిని అందించనుంది. పూరి జగన్నాథ్, చార్మికౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాన్ని ఘనంగా నిర్మించనున్నారు. ఈరోజు, తెలుగువారి ప్రత్యేకమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అఫీషియల్ ఎనౌన్స మెంట్ చేశారు. ఈ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ మూవీ అనౌన్స మెంట్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, చార్మికౌర్ త్రయం ఆనందం, ఉత్సాహం సినిమా పట్ల వారి ఎక్స యిట్మెంట్‌ని ప్రజెంట్ చేస్తోంది.ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ జూన్‌లో ప్రారంభమవుతుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ పాన్ ఇండియా చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు.



నేహా శర్మ

# మంగపతికి మెగా ప్రశంసలు



**హీరో నాని** నిర్మాణంలో వచ్చిన కోర్టు సినిమా తెలుగు సినిమా ప్రియులకు ఒక విభిన్నమైన అనుభవాన్ని అందించింది. జగదీష్ అనే కొత్త కుర్రాడి దర్శకత్వంలో రూపొందించిన ఈ సినిమాలో ప్రియదర్శి, రోషన్, శ్రీదేవి కీలక పాత్రలలో కనిపించారు. అలాగే సీనియర్ నటుడు శివాజీ మరో కీలక పాత్రలో మెరిశారు. ఈ చిత్రంలో శివాజీ పోషించిన మంగపతి పాత్ర ప్రేక్షకులను ఆశ్చర్యపరిచి, ఆకట్టుకుంది. నెగిటివ్ షేడ్స్ ఉన్న ఈ పాత్రలో శివాజీ కేవలం నటించలేదు ఆ పాత్రలో జీవించారు. తన కుటుంబానికి చెందిన ఒక అమ్మాయి జోలికి వచ్చాడని చందు అనే కుర్రాడిని ఇబ్బంది పెట్టే ఈ పాత్రలో ఆయన చూపించిన తీవ్రత, ఫెరోషియస్ నటన అందరి మనసులనూ ఆకర్షించింది. ఈ పాత్ర ద్వారా శివాజీ తన నటనా ప్రతిభకు మరోసారి తార్కాణం చాటారు. నిజానికి మంగపతి పాత్ర ఒక సాధారణ విలన్ పాత్ర కాదు అది ఒక సంక్లిష్టమైన, మల్టీఫేస్డ్ ఎమోషన్స్‌తో కూడిన పాత్ర. శివాజీ ఈ పాత్రకు ప్రాణం పోశారు. ఆయన చూపుల్లోని కోపం, మాటల్లోని ఆధిపత్యం, చేష్టల్లోని దౌర్జన్యం ఇవన్నీ కలిసి మంగపతిని తెరపై ఒక శక్తివంతమైన పాత్రగా నిలబెట్టాయి. చందుని ఇబ్బంది పెట్టే సన్నివేశాల్లో ఆయన చూపించిన నటన ప్రేక్షకులను ఒక్కసారిగా ఆ పాత్రను ద్వేషించేలా, అదే సమయంలో ఆ నటనను మెచ్చుకునేలా చేసింది. అది శివాజీ నటనా సామర్థ్యానికి నిదర్శనం.

చిరంజీవి అభినందనల వర్షం. కోర్టు సినిమా తాజాగా చూసిన మెగాస్టార్ చిరంజీవి, శివాజీ నటనకు పూర్తిగా ఫిదా అయ్యారు. వెంటనే ఫోన్ చేసి ఇంటికి పిలిపించుకున్న మెగాస్టార్ చిరంజీవి మంగపతి పాత్రలో శివాజీ చూపించిన లోతైన నటనను మెచ్చుకుంటూ, అభినందనల వర్షం కురిపించారు. నీవు ఈ పాత్రలో నటించలేదు, జీవించావు. ఇలాంటి పాత్రలు మరిన్ని చేయాలి, అంటూ చిరంజీవి శివాజీని పొగడ్తలతో ముంచెత్తారు. ఈ ఇద్దరూ కలిసి గతంలో ఇంద్ర సినిమాలో నటించిన సంగతి అందరికీ తెలిసిందే.

# ఏప్రిల్ 18న 'శివ శంభో' విడుదల



**అనంత ఆర్ట్స్** పతాకంపై బొజ్జ రాజగోపాల్, సుగుణ దోరవేటి నిర్మించిన సంగీత సాహిత్య విలువలు కలిగిన భక్తి ప్రధానమైన చిత్రం "శివ శంభో" ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ప్రకటించారు. నర్సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారతీయ కళలైన సంగీతం సాహిత్యం నృత్యం ప్రధానాంశాలుగా కలిగిన సందేశాత్మక చిత్రమని ఇటువంటి చిత్రాలను ఉత్తమ అభిరుచి గల ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్లందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రజలకు అన్నిరకాల శుభాలను ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరు, రచయిత, సంగీత దర్శకులు దోరవేటి మాట్లాడుతూ ఉత్తమాభిరుచి గల ప్రేక్షకులు తప్పకుండా తమ చిత్రాన్ని ఆదరిస్తారన్న విశ్వాసం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బొజ్జ రాజగోపాల్, నటులు రమేశ్, బేబీ రిషిత, మేనేజర్ చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

బ్యానర్ :అనంత ఆర్ట్స్. నిర్మాతలు : బొజ్జ రాజ గోపాల్,దోరవేటి సుగుణ, శ్రీశైలం రెడ్డి, డైరెక్టర్ :నర్సింగ్ రావు, డి ఓ పి: కారె సతీశ్‌కుమార్, హీరో హీరోయిన్ :కృష్ణ ఇస్లావత్, కేశవర్ధిని బేబీ రిషిత,పాటలు మాటలు , సంగీతం: దోరవేటి, ముఖ్యపాత్రలో : తనికెళ్ళ భరణి, సుమన్, టార్జాన్, విజయ్ రంగరాజన్, చిల్లర వేణు, రామస్వామి, రజాక్, మల్లేశ్, రవిరెడ్డి, రమేష్ యాదవ్, శ్రీకర్, విగ్నేష్.

# వేసవిలో రానున్న 'ఒక బృందావనం'


**కంటెంట్ బాగుంటే** చిన్న సినిమా, పెద్ద సినిమా నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే ఒక బృందావనం' నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేఖ సుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్,ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్నికూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ప్రమోషన్స్‌ను కూడా మొదలుపెట్టి మీ ముందుకు ట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు, సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు, సంగీత దర్శకులు సన్నీ, సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు. చంద్రబోస్, రామజోగై శాస్త్రి, శ్యామ్ కాసర్ల, శ్రీనివాస మౌళి, కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యంతో, ఈ పాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.



## యువరాణి లుక్‌లో ఆకట్టుకుంటున్న
# వైష్ణవి చైతన్య

**వరుసగా** అగ్ర నిర్మాణ సంస్థల్లో సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్న తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య. తెలుగు సినీ పరిశ్రమలో తెలుగు అమ్మాయిలకి అవకాశాలు రావడమే పెద్ద విడ్డూరంగా భావిస్తుంటారు ప్రేక్షకులు. వాస్తవానికి అది నిజం కూడా. అందం, అభినయం ఉన్నప్పటికీ ఎందుకో చాలామంది తెలుగమ్మాయిలు హీరోయిన్లుగా రాణించలేకపోయారు. అయితే కొంతమంది తెలుగు అమ్మాయిలు కష్టపడి పనిచేసి అవకాశాలు పొందడమే కాకుండా తక్కువ సమయంలో స్టార్స్‌గా కూడా ఎదిగారు. అలాంటి అతి తక్కువ మంది హీరోయిన్లలో వైష్ణవి చైతన్య కూడా ఒకరు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కెరీర్ ప్రారంభంలో లవ్ ఇన్ 143 అవర్స్ ది సాఫ్ట్‌వేర్ డెవలపర్ అరెరె మానస మిస్సమ్మ వంటి షార్ట్ ఫిల్మ్స్‌తో నటిగా గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి... అటు తర్వాత 'అల వైకుంఠపురములో' 'వరుడు కావలెను' వంటి క్రేజీ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసే అవకాశం దక్కించుకున్నారు. ఆ సినిమాల్లో చేసినవి చిన్న పాత్రలే అయినప్పటికీ వాటితో కూడా యూత్‌ను మెప్పించారు. అందువల్ల 'బేబీ' సినిమాలో వైష్ణవికి మెయిన్ హీరోయిన్ ఛాన్స్ వరించింది.

బేబీలో ఇద్దరు హీరోలు ఉన్నప్పటికీ సినిమా కథ మొత్తం హీరోయిన్ వైష్ణవి పాత్ర చుట్టూనే తిరుగుతుంది. ఆమె నటన సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచింది. ఆ సినిమా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంలో వైష్ణవి పాత్ర ఎంతో ఉంది. 'బేబీ' తో యూత్ లోనే కాదు. ఫ్యామిలీ ఆడియన్స్‌లో కూడా బోలెడంత క్రేజ్ సంపాదించుకున్నారు వైష్ణవి. ఇప్పుడు ఆమె నటిస్తున్న 'జాక్' సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఇందులో ఆమె ద్విపాత్రాభినయంతో అలరించనున్నారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై అగ్ర నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దీంతో పాటు 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ వెబ్ సిరీస్‌కి సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో కూడా ఆనంద దేవరకొండ సరసన హీరోయిన్‌గా నటించనున్నారు వైష్ణవి. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ నాగవంశీ ఈ సినిమాని నిర్మించబోతున్నారు. ఇలా 2 పెద్ద బ్యానర్లలో మెయిన్ హీరోయిన్‌గా చేస్తూ బిజీగా గడుపుతున్నారు.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో వైష్ణవి చైతన్యకి బీభత్సమైన ఫాలోయింగ్ ఉంది అనేది అందరికీ తెలిసిన విషయమే. ఆమె ఏ ఫొటో షేర్ చేసినా ఇంటర్నెట్ షేక్ అవుతూ ఉంటుంది. అలా అని అందరి హీరోయిన్లలా స్కిన్ షోని నమ్ముకుని ఫొటో షూట్లు చేయరు వైష్ణవి. ట్రెడిషనల్ వేర్లోనే ఎక్కువగా కనిపిస్తూ అందానికి సరికొత్త డెఫినిషన్ చెబుతుంటారు. ఈమెకి ఫ్యామిలీ ఆడియన్స్‌లో క్రేజ్ ఏర్పడడానికి కారణంకూడా ఇదే అనిచెప్పొచ్చు. ఇప్పుడు కూడా ఆమె ఓ స్పెషల్ ఫొటో షూట్లో పాల్గొంది. ఇందులో ఆమె యువరాణిలా మెరిసిపోతూనే.... పవర్‌ఫుల్‌గా కూడా కనిపిస్తున్నారు. భవిష్యత్తులో ఈమె లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోకూడా నటించి మెప్పించే అవకాశాలు ఉన్నాయని ఈ ఫొటోలతో స్పష్టం చేసినట్లైంది.



31-3pg10.qxd:31-3pg10.qxd 1/1/02 5:46 AM Page 1



# క్లిష్ట పరిస్థితుల్లో రోహిత్

## ఐపీఎల్‌లో పేలవ ఫామ్.. 14 మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), ముంబయి ఇండియన్స్ అనగానే టక్కున గుర్తొచ్చే పేరు రోహిత్ శర్మనే. అతడే ఆ జట్టుకు మెయిన్ ఫేస్. ఒకప్పుడు నిలకడ ప్రదర్శనతో భారీగా పరుగులు చేస్తూ, జట్టుకు ఎన్నో విజయాలను అందించాడు. కెప్టెన్ గానూ జట్టుకు ఐదు టైటిళ్లు అందించిన ఘనత అతడిది. కానీ ఇప్పుడతడు గత కొన్ని సీజన్లుగా బ్యాటుతో అంతగా ప్రభావం చూపలేకపోతున్నాడు. ఐపీఎల్ 2025 అతడి పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. తొలి రెండు మ్యాచుల్లో 0,8 పరుగులు చేసి తీవ్రంగా నిరశపరిచాడు. పైగా ఈ రెండుమ్యాచుల్లో ముంబయి కూడా పరాజయాలను అందుకుంది. ఈ ఐపీఎల్‌లో రోహిత్ శర్మ పేలవ ఫామ్ గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మరో మ్యాచులోనూ ప్రభావంచూపలేకపోయాడు. 8పరుగులే చేసి బౌల్డయ్యాడు. అలా గత రెండు మ్యాచుల్లోనూ రోహిత్ విఫల మైన నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ తుది జట్టులో అతడి స్థానంపై ప్రశ్నలు మొదలయ్యాయి. రోహిత్ ఇలా పేలవ ప్రదర్శనతో కిందకు పడిపోవడం ఒక్క రాత్రిలో జరిగిందేదీ కాదు. లీగ్‌లో అత్యధిక పరుగులు సాధించిన మూడో ఆటగాడిగా నిలిచినప్పటికీ, గత కొద్ది సీజన్లుగా అతడి ఆట తీరులో స్థిరమైన తగ్గుదల కనిపిస్తోంది. ఐపీఎల్ 2024లో అతడు సెంచరీ చేయడంతో పాటు, గతం కన్నా మెరుగైన స్ట్రైక్ రేట్‌తో ఆడాడు. కానీ అతడి మొత్తం గణాంకాలు పరిశీలిస్తేనే అస్థిరత కనిపిస్తోంది. గత 14 మ్యాచ్‌ల్లో అతడు కేవలం ఒక్క హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. ప్లేయింగ్ 11లో అతడికి చోటు కల్పించాలా లేదా జట్టుకు మార్పు అవసరమా అంటూ ఆ ఫ్రాంచైజీ తర్జన భర్జన పడుతోంది. ఇతర బ్యాటర్లు అవకాశాల కోసం ఎదురుచూస్తోన్న వేళ, రోహిత్ నిలకడలేని ప్రదప్రర్శనతో అతడిని టాప్ ఆర్డర్‌లో పంపించడం సహా తుది జట్టులో అతడి స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జట్టులో అతడి స్థానం ప్రమాదంలో పడుతుందనే చర్చ కొనసాగుతోంది. పైగా ఇప్పటికే అతడు 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీంతో అతడి ఐపీఎల్ భవిష్యత్ పైకూడా కాస్త అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే మ్యాచ్‌ల్లో రోహిత్ మెరుగైన ప్రదర్శన చేస్తేనే ఆ తర్వాత మ్యాచుల్లో ముంబయి తుది జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉంటుందనే వ్యాఖ్యలు చోటు చేసుకుంటున్నాయి.

# ఓటమితో ముగిసిన శరత్ ఆట

## 3-0 తేడాతో స్నేహిత్ విజయం



**న్యూఢిల్లీ:** భారత్ టేబుల్ టెన్నిస్ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్ ఆచంట శరత్ కమల్ తన ఆటను ముగించాడు. వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కంటెండర్ టోర్నీ పురుల సింగిల్స్‌లో పరాజయంతో అతను రిటైర్ అయ్యాడు. ఈ టోర్నీ ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లో తెలంగాణకు చెందిన సూరావజ్జుల స్నేహిత్ చేతిలో శరత్ 0-3తో ఓటమిపాలయ్యాడు. 25 నిముషాల పాటు సాగిన ఈ పోరులో స్నేహిత్ 11-9, 11-8, 11-9తో విజయం సాధించాడు. శరత్ కమల్ చివరి మ్యాచ్ చూడటం కోసం చెన్నైలోని నెహ్రూ స్టేడియానికి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. మ్యాచ్ ముగిసిన తర్వాత వారందరికీ అభివాదం చేస్తూ అతను కృతజ్ఞతలు తెలిపాడు. అంతకు ముందే పురుషుల డబుల్స్ విభాగంలో స్నేహిత్‌లోనే కలిసి శరత్ డబుల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడాడు. ఈ పోరులో కొరియాకు చెందిన జోడి లిమ్ జాంగూన్-అన్ జీహున్ చేతిలో 11-9, 8-11, 6-11 స్కోరుతో శరత్-స్నేహిత్ ద్వయం పరాజయం చెందింది. కాగా 17 ఏళ్ల వయసులో చెన్నైలో నే జరిగిన ఆసియా జూనియర్స్ టోర్నమెంట్‌తో తొలిసారి ప్రొఫెషనల్ టేబుల్ టెన్నిస్ బరిలోకి దిగిన శరత్ రెండు దశాబ్దాలకు పైగా సాగిన కెరీర్‌లో ఎన్నో ఘనతలు సాధించాడు. అసాధారణ రీతిలో 10 సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచిన అతడు అంతర్జాతీయ మెగా ఈవెంట్లలో పెద్ద సంఖ్యలో పతకాలు గెలుచుకున్నాడు. ప్రధానంగా కామన్వెల్త్ క్రీడల్లో 7 స్వర్ణాలు, 3 రజతాలు, 3 కాంస్యాలు గెలిచిన శరత్ ఆసియా క్రీడల్లో 2 కాంస్యాలు సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కూడా అతని ఖాతాలో 4 కాంస్యాలు ఉన్నాయి. 2004 నుండి 2024 మధ్య ఐదు ఒలింపిక్స్‌లలో పాల్గొన్న శరత్ కమల్‌ను భారత్ ప్రభుత్వం పద్మశ్రీ ఖేల్‌రత్న పురస్కారాలతో గౌరవించింది.



## ఆస్ట్రేలియాకు షెఫీల్డ్ షీల్డ్ టైటిల్

**న్యూఢిల్లీ:** సౌత్ ఆస్ట్రేలియా 29 ఏండ్ల తర్వాత తొలిసారి షెఫీల్డ్ షీల్డ్ టైటిల్ను సొంతం చేసుకుంది. అడిలైడ్‌లో ముగిసిన ఫైనల్లో ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న సౌత్ ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో క్వీన్‌లాండ్‌పై గెలిచింది. క్వీన్‌లాండ్ నిర్దేశించిన 270 రన్స్ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సౌత్ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 69.1 ఓవర్లలో 270/6 స్కోరు చేసి నెగ్గింది. జాసన్ సంగా (126 నాటౌట్), అలెక్స్ క్యారీ (105) సెంచరీలతో దంచికొట్టారు. ఈ ఇద్దరు కలిసి నాలుగో వికెట్‌కు 202 రన్స్ పార్ట్‌నర్‌షిప్ నెలకొల్పారు. మార్క్ స్టెకీటీ 3 వికెట్లు తీశాడు. అంతకుముందు క్వీన్‌లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 136.2 ఓవర్లలో 445 రన్స్‌కు ఆలౌటైంది. జాక్ క్లైటాన్ (100), జాక్ విడెర్ముత్ (111) సెంచరీలు చేయగా, మార్నస్ లబుషేన్ (61), మార్క్ స్టెకీటీ (51) హాఫ్ సెంచరీలు సాధించారు. బ్రెండన్ డాగెట్ 5, నేథన్ మెక్అండ్రూ 3 వికెట్లు పడగొట్టారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ గ్రాండ్ విక్టరీ

## 7 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ చిత్తు

## పాయింట్ల పట్టికలో 6కు పడిపోయిన హైదరాబాద్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, 18వ సీజన్‌లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం సాధించింది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండో విజయాన్ని సాధించినట్లయింది. సన్ రైజర్స్ నిర్దేశించిన 164 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలో ఢిల్లీ 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వైజాగ్ వేదికగా ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ వ్యూహ్యాం విఫలమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ నిర్ణయం తప్పని తొలి ఓవర్‌లోనే నిరూపితమైంది. బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 18.4 ఓవర్లలో 163 పరుగులకు ఆలౌటైంది. పవర్ ప్లేలోనే హైదరాబాద్ జట్టు 4 వికెట్లు కోల్పోవడం గమనార్హం. అభిషేక్ శర్మ (0), నితీష్ కుమార్ రెడ్డి (0), ఇషాన్ కిషన్ (2 పరుగులు) సింగిల్‌డిజిట్ స్కోరుతో పెవిలియన్‌కు చేరారు. ఇలాంటి కష్ట సమయంలో అనికేత్ వర్మ స్కోరును 150కి దగ్గరగా తీసుకువచ్చాడు. అతను హెన్రిచ్ క్లాసెన్‌తో కలిసి 42 బంతుల్లో 77 పరుగుల భాగస్వామ్యాన్ని పంచు కున్నాడు. అనికేత్ 41 బంతుల్లో 74 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 6సిక్సర్లు ఉన్నాయి. అతనితోపాటు, హెన్రిచ్‌క్లాసెన్ 32 పరుగులు, ట్రావిస్ హెడ్ 22 పరుగులు చేశారు. దీంతో 18.4 ఓవర్లలో 163 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ 5 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్‌యాదవ్ 3వికెట్లు పడగొట్టాడు. మోహిత్‌శర్మ ఒక వికెట్ పడగొట్టాడు. ఒక బ్యాట్స్‌మన్ రనౌట్ అయ్యాడు. అనికేత్ వర్మ 41 బంతుల్లో 6 సిక్సర్లతో 74 పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ 5 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టాడు. ఇక 164 పరుగుల లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్లు ఆది నుండీ దూకుడును ప్రదర్శించి అలవోకగా ఛేజ్ చేశారు. ఈ క్రమంలో ఢిల్లీ ఓపెనర్ ఫాఫ్ డు ప్లెసిస్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జాక్‌ఫేజర్ మాగార్క్38 పరుగులు సాధించాడు. డుప్లెసిస్ 27 బంతుల్లో 50పరుగులుచేసి ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగా, ఫ్రేజర్-మెక్‌గుర్క్ 38 పరుగులు చేసి రాణించాడు. ఇలా ఈ ఇద్దరు ఓపెనర్లు డుప్లెసిస్, జేక్ ఫ్రేజర్-మెక్గుర్క్ తొలివికెట్‌కు 81పరుగులు జోడించి మ్యాచ్‌ను ఏకపక్షం చేశారు. అయితే స్వల్పవ్యవధిలో వీరిద్దరూఔటయ్యారు. ఆతర్వాత కాసేపటికే సిక్స్, ఫోర్ కొట్టి మంచి టచ్‌లో కనిపించిన రాహుల్ బౌల్డయ్యాడు. మూడు వికెట్లు జీషన్ అన్సారీ తీసుకోవడం విశేషం. తదుపరి క్రీజులోకి వచ్చిన అభిషేక్ పోరెల్ (34), స్టబ్స్ (21) ఎలాంటి ఒత్తిడి లేకుండా మ్యాచ్‌ను ముగించారు. దీంతో పాయింట్ల పట్టికలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మాత్రం వరుసగా రెండో ఓటమితో 6వ స్థానానికి పడిపోయింది.




## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్ రెజ్లర్లకు నిరాశ

**న్యూఢిల్లీ:** సీనియర్ ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025 ఫ్రీస్టైల్ రెజ్లింగ్ పోటీలో ఏ రెజ్లర్ కూడా పతక పోరుకు అర్హత సాధించకపోవడంతో భారత రెజ్లింగ్ బృందానికి దురదృష్టకరమైన రోజుగా నిరూపించబడింది. ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన భారత ఫ్రీస్టయిల్ టోర్నీలో రెజ్లర్లకు తీవ్ర నిరాశ ఎదురైంది. పురుషుల 65కిలోల విభాగంలో బరిలోకి దిగిన సుజిత్ కల్కాల్ పాలస్తీనా రెజ్లర్ అబ్దుల్లా అసఫ్‌పై గెలిచినా, తదుపరి కైజీ తనాబే (జపాన్) చేతిలో ఎదుర్కొవాల్సి వచ్చింది. తనాబే ఫైనల్ చేరినా గాయం కారణంగా సుజిత్ రెపిచేజ్‌లో ఆడే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. మిగతా విభాగాల్లో విశాల్ కాళీరామన్ (65 కిలోలు), చిరాగ్ (57 కిలోలు), చంద్రమోహన్ (79 కిలోలు) ప్రత్యర్థుల చేతుల్లో ఓటములు ఎదుర్కొన్నారు. 57 కిలోల విభాగంలో, 2024 యూ23 ప్రపంచ ఛాంపియన్ అయిన చిరాగ్, కిర్గిజ్ రెజ్లర్ చేతిలో తన మొదటి మ్యాచ్‌లో ఓడిపోవడంతో ముందుగానే నిష్క్రమించాడు. కిర్గిజ్ రెజ్లర్ మంగోలియన్ ప్రత్యర్థి చేతిలో ఓడిపోవడంతో చిరాగ్ పతకం సాధించే అవకాశాలకు గాను, రిపీచేజ్ రౌండ్‌లోకి ప్రవేశించాలనే అతని ఆశలు అడియాసలయ్యాయి. 65 కిలోల విభాగంలో, సుజిత్ తన తొలి పోటీలో విజయం సాధించడం ద్వారా ప్రారంభించాడు, భారతదేశం పతక ఆశలను సజీవంగా ఉంచుకున్నాడు. అయితే, అతను తదుపరి రౌండ్‌లో జపాన్ రెజ్లర్ చేతిలో ఓడిపోయాడు. ముఖ్యంగా గాయం కారణంగా అతను పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. ఇతర పోటీదారులలో, విశాల్ కలిరామన్ (70 కిలోలు), చంద్రమోహన్ (79 కిలోలు), మరియు జాంటీ (97 కిలోలు) కూడా వారి వారి పోటీలలో పరాజయాలను ఎదుర్కొని, వారి పతక ఆశలకు ముగింపు పలికారు.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్లో పసిడి వర్సెస్ సిల్వర్

**న్యూఢిల్లీ, మార్చి 30:** బంగారం, వెండి రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావచ్చు. అయితే, 5, 10, 15 సంవత్సరాల వ్యవధిలో ఏది మంచి రాబడిని ఇస్తుందనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత డేటా, మార్కెట్ ట్రెండ్‌లు, గోల్డ్‌సిల్వర్ రేషియో, రిస్క్ స్థాయిలను పరిశీలిస్తే ఈ నిర్ణయం స్పష్టమవుతుంది. బంగారం ధర ఔన్స్‌కు 3,030 (భారత్‌లో 10 గ్రాములకు రూ.88,500), వెండి ఔన్స్‌కు 33 (భారత్‌లో కిలోకు రూ.1 లక్ష). గత ఏడాది బంగారం 40శాతం పెరిగితే, వెండి 34శాతం పెరిగింది. రెండూఆకట్టుకునే రాబడిని ఇచ్చాయి, కానీ వెండి కొంత వెనుకబడింది. 2020 నుంచి 2025 వరకు బంగారం ధర 10గ్రాములకు రూ.48,000నుంచి రూ.88,500



కి పెరిగింది, అంటే సుమారు 84శాతం రాబడి (సంవత్సరానికి 13శాతం సీఏజీఆర్). వెండి ధర కిలోకు రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 100శాతం రాబడి (సంవత్సరానికి 15శాతం సీఏజీఆర్). ఈ వ్యవధిలో వెండి బంగారం కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది. 2015లో బంగారం ధర రూ.26,400 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 235శాతం రాబడి (సంవత్సరానికి 12శాతం సీఏజీఆర్). వెండి రూ.35,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 185శాతం రాబడి (సంవత్సరానికి 11శాతం సీఏజీఆర్). ఈ వ్యవధిలో బంగారం వెండి కంటే మెరుగ్గా రాబడి ఇచ్చింది. 2010లో బంగారం ధర రూ.18,500 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 378శాతం రాబడి (సంవత్సరానికి 11శాతం సీఏజీఆర్). వెండి రూ.27,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 270శాతం రాబడి (సంవత్సరానికి 9శాతం సీఏజీఆర్). ఈ వ్యవధిలో కూడా బంగారం వెండి కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది. ధరల పెరుగుదలకు కారణాలు బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించ బడుతుంది. ఇటీవల కేంద్ర బ్యాంకులు ఏటా 1,000 టన్నులకు పైగా బంగారం కొనుగోలు చేస్తున్నాయి. ట్రంప్ టారిఫ్ విధా నాలు, ఆర్థిక అనిశ్చితి, అమె రికాలో మాం ద్యం భయాలు బంగారం డిమాండ్‌ను పెంచాయి. యూఎస్ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తే డాలర్ బల హీనపడి బంగారం ధరలు మరింత పెరగవచ్చు. వెండి డిమాండ్ ఐదేళ్లగా సరఫరాను మించి పోతోంది. 2025 లో గ్లోబల్ డిమాండ్ 1.20 బిలియన్ ఔన్స్ లుగా, సరఫరా 1.05 బిలియన్ ఔన్స్‌లుగా అంచనా. పరిశ్రమల డిమాండ్ (ఎలక్ట్రానిక్స్, సోలార్‌ప్యానెల్స్, గ్రీన్ టెక్), పెట్టుబడి ఆసక్తి వెండి ధరలను పెంచుతున్నాయి. వెండి మార్కెట్ చిన్నది (30 బిలియన్ డాలర్ల టర్నోవర్), కాబట్టి సరఫరాలో చిన్నమార్పు కూడా ధరలపై పెద్ద ప్రభావం చూపుతుంది. వెండి బంగారం కంటేఎక్కువ అస్థిరతను కలిగి ఉంటుంది.

# రూ.78,213 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు!

**ముంబై, మార్చి 30:** భారతీయ బ్యాంకుల్లో రూ.78,213 కోట్లకుపైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. అంటే ఈ అకౌంట్ల ఎవరివో తెలియనివి. ఒకవిధంగా చెప్పాలంటే బ్యాంకులో డబ్బు జమ చేసి, దానిని విత్‌డ్రా చేసుకోలేక అలాగే ఉండిపోయింది. ఆఖాతాలకు ఎలాంటి వారసులు లేరు. అందుకు రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బును అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా ఉండిపోయాయి. ఇప్పుడు ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ దాని నిజమైన యజమానులకు మాత్రమే చెందుతుంది. ఈ డబ్బును తిరిగి పొందడానికి ఆర్బీఐ ఏప్రిల్ 1, 2025 నుండి కొత్త వ్యవస్థను అమలు చేస్తోంది. దీని కింద, బ్యాంకులు తమ వెబ్‌సైట్‌లో క్లెయిమ్ చేయని డిపాజిట్ల పూర్తి వివరాలను ఉంచాలి. ఇందులో ఖాతాదారుడి పేరు, పబ్లిక్ సెర్చ్ ఫీచర్ కూడా ఉంటాయి. ప్రామాణిక ఫార్మాట్: ఇప్పుడు అన్ని బ్యాంకులు ఒకే రకమైన దరఖాస్తు ఫారమ్, పత్రాలను అడుగుతాయి. 2026 నాటికి పూర్తిగా ఆన్‌లైన్ క్లెయిమ్ వ్యవస్థ ప్రారంభించబడు తుంది. ఫారమ్ నింపిన తర్వాత, బ్యాంక్ శాఖ స్వయంగా కస్టమర్‌ను సంప్రదించి డబ్బును బదిలీ చేస్తుంది. ఇప్పటివరకు క్లెయిమ్ చేయని డిపాజిట్లను తనిఖీ చేయడానికి కస్టమర్లు ఆర్‌బిఐ ఉద్గామ్ పోర్టల్‌కు వెళ్లి, ఆపై వాటిని క్లెయిమ్ చేయడానికి బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లాల్సి వచ్చేది. కొత్త వ్యవస్థలో ఈ ప్రక్రియ సులభతరం అవుతుంది. మార్చి 2024 వరకు ఉన్న డేటా ప్రకారం.. ఆర్బీఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ ఫండ్ (డిఇఎ)లో రూ.78,213 కోట్లు జమ అయ్యాయి. ఈ మొత్తం గత సంవత్సరం కంటే 26 శాతం ఎక్కువ. నిలిచిపోయిన ఈ మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులు, మ్యూచువల్ ఫండ్‌లు, బీమా కంపెనీలను ఆదేశించారు. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, 2024 ప్రకారం, ఇప్పుడు ఒక ఖాతాలో 4 మంది నామినీలను కలిగి ఉండవచ్చు (గతంలో 1 మాత్రమే ఉండేది). దీనివల్ల నిష్క్రియాత్మక ఖాతాల నుండి డబ్బును తిరిగి పొందడం సులభం అవుతుంది. బ్యాంక్ వెబ్‌సైట్‌లో "అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు" విభాగాన్ని తనిఖీ చేయండి. పేరు, మొబైల్ నంబర్, చిరునామాతో ఫారమ్ నింపండి. బ్యాంక్ ధృవీకరించి మీ ఖాతాకు డబ్బును బదిలీ చేస్తుంది.



# టర్మ్ లోన్స్‌తో జర జాగ్రత్త!

**ముంబై, మార్చి 30:** టర్మ్ లోన్ నిర్దిష్ట కాలానికి తీసుకునే రుణం. సాధారణంగా 1 నుంచి 10 సంవత్సరాలు, కొన్నిసార్లు ఎక్కువ కాల వ్యవధితో దీన్ని తీసుకుంటారు. రుణగ్రహీత నిర్దిష్ట వాయిదాల్లో అసలు, వడ్డీతో సహా రుణం తిరిగి చెల్లిస్తాడు. ఈ లోన్లు దీర్ఘకాల ఆర్థిక ప్రణాళిక కోసం ఉపయోగపడతాయి, సాధారణంగా ఆస్తిని హామీగా ఉంచాలి. ఒకేసారి మొత్తం రుణం పొందిన తర్వాత, నెలవారీ లేదా త్రైమాసిక వాయిదాల్లో చెల్లించాలి. వడ్డీ రేటు స్థిరంగా లేదా మారుతూ ఉండవచ్చు. రుణగ్రహీత క్రెడిట్ విశ్వసనీయత ఆధారంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఈ లోన్ అందిస్తాయి. సులభమైన దరఖాస్తు ప్రక్రియ, ముందస్తు నగదు చెల్లింపు, నిర్దిష్ట వాయిదాలు, తక్కువ వడ్డీ రేట్ల కారణంగా టర్మ్ లోన్లు ప్రజాదరణ పొందాయి. వ్యాపార విస్తరణ, సామగ్రి కొనుగోలు, ఆస్తి కొనుగోలు వంటి పెద్ద ఖర్చుల కోసం వ్యక్తులు, కంపెనీలు టర్మ్ లోన్ తీసుకుంటారు. ఉదాహరణకు, కంపెనీ కొత్త ఆఫీసు తెరవడానికి, వ్యాపారం విస్తరించడానికి, ఆధునిక సామగ్రి కొనడానికి టర్మ్ లోన్ తీసుకోవచ్చు. వ్యక్తులు 2030 సంవత్సరాల్లో తిరిగి చెల్లించే ఆస్తి కొనుగోలు లేదా 37సంవత్సరాల్లో చెల్లించే వాహన కొనుగోలు కోసం తీసుకుంటారు. విద్యార్థులు ట్యూషన్ ఫీజు కోసం కూడా ఈలోన్ తీసుకోవచ్చు, విద్య పూర్తయ్యాక చెల్లింపు ప్రారంభించవచ్చు. టర్మ్ లోన్ రకాలు.. కాలవ్యవధి, చెల్లింపు నిర్మాణం ఆధారంగా టర్మ్ లోన్లు మూడు రకాలు. సంవత్సరం లోపు తిరిగి చెల్లించాల్సిన లోన్. కొన్ని సందర్భాల్లో 18 నెలల వరకు కాలవ్యవధి ఉంటుంది. తక్షణ ఆర్థిక అవసరాల కోసం వ్యాపారాలు, వ్యక్తులు ఈ లోన్ తీసుకుంటారు. దీని వల్ల ఈ లోన్లు దీర్ఘకాల లోన్ల కంటే వేగంగా ఆమోదం పొందుతాయి. కాలవ్యవధి తక్కువ కావడంతో వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణలు: వర్కింగ్ క్యాపిటల్ లోన్లు, ట్రేడ్ క్రెడిట్, ఇన్వాయిస్ ఫైనాన్సింగ్, పేడే లోన్లు, వైద్య బిల్లులు. 1 నుంచి 5 సంవత్సరాల మధ్య తిరిగి చెల్లించే లోన్. నిర్దిష్ట ఈఎంఐల ద్వారా చెల్లింపు జరుగుతుంది. వడ్డీ రేటు షార్ట్ టర్మ్ కంటే తక్కువ, లాంగ్‌టర్మ్ కంటే ఎక్కువ. విస్తరణ, సామగ్రి కొనుగోలు, వ్యక్తిగత అవసరాల కోసం దీర్ఘకాల



ఆర్థిక బాధ్యత లేకుండా నిధులు కావాలనుకునే వారికి ఈ లోన్లు ఉపయోగపడతాయి. ఉదాహరణకు, రెస్టారెంట్ యజమాని కొత్త ఔట్‌లెట్ కోసం 4 సంవత్సరాలకు రూ.20 లక్షల లోన్ తీసుకోవచ్చు, లేదా ఫ్యాక్టరీ యజమాని రూ.10 లక్షల సామగ్రి కొనుగోలు కోసం 4 సంవత్సరాల ఈఎంఐ తీసుకోవచ్చు. ఇతర ఉదాహరణలు: వాహన లోన్లు, విద్యా లోన్లు, వివాహం, ఇంటి మరమ్మతుల కోసం వ్యక్తిగత లోన్లు. ఇది 5 సంవత్సరాల కంటే ఎక్కువ ఉంటుంది. 30 సంవత్సరాల వరకు తిరిగి చెల్లించ వచ్చు. వడ్డీ రేటు షార్ట్ టర్మ్, మిడ్‌టర్మ్ లోన్ల కంటే తక్కువ, కానీ దీర్ఘకాల చెల్లింపు బాధ్యత ఉంటుంది. ఇవి పెద్ద పెట్టు బడుల కోసం అధిక నిధులు అందిస్తాయి. రుణదాతలు క్రెడిట్ చరిత్ర, ఆదాయ స్థిరత్వం, చెల్లింపు సామర్థం తనిఖీ చేస్తారు.

# నగదు విషయంలో ఆ తప్పు చేస్తే అంతే..

**ముంబై, మార్చి 30:** ఇటీవల వెల్లడైన పలు నివేదికల ప్రకారం ఒక వ్యక్తి ఇంట్లో ఉంచుకోగల డబ్బుమొత్తంపై ఎటువంటి చట్టపరమైన పరిమితిలేదు. అయితే ఆనగదు చట్టబద్ధమైన వనరుల నుంచి వచ్చి ఆదాయపుపన్ను దాఖలులో ప్రకటించాల్సి ఉంటుంది. అయితే అంతపెద్ద మొత్తంలో నగదుకు చెల్లుబాటు అయ్యే వివరణ ఇవ్వడంలో విఫలమైతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పన్ను అధికారులు డబ్బును స్వాధీనం చేసుకునే అధికారం కలిగి ఉండటమే కాకుండా లెక్కకు రాని మొత్తంలో 137% వరకు జరిమానా కూడా విధించేఅవకాశం ఉంది. రసీదులు, బ్యాంక్ విత్‌డ్రా స్లిప్‌లు, లావాదేవీ రికార్డులతో సహా అన్ని నగదు నిల్వలకు సరైన డాక్యుమెంటేషన్‌ను నిర్వహించడం చాలా ముఖ్యం. 50,000 కంటే ఎక్కువ బ్యాంకు డిపాజిట్లు, ఉపసంహారణల కోసం, వ్యక్తులు తమ పాన్ వివరాలను అందించాలి. ఒక వ్యక్తి ఒక సంవత్సరంలోపు రూ. 20లక్షలు, అంతకంటే ఎక్కువ నగదుజమ చేస్తే, పాన్, ఆధార్ రెండింటినీ అధికారులకు అందిం చాలి. రూ.30 లక్షలకు మించి నగదు లావాదేవీల ద్వారా ఆస్తిని కొనడం లేదా అమ్మితే దర్యాప్తును ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఒకే లావాదేవీలో రూ.లక్ష దాటిన క్రెడిట్ కార్డ్ ఖర్చులు కూడా ఆదాయపు పన్ను అధికారులు పరిశీలిస్తారు. ఆదాయపు పన్ను చట్టం ఒకవ్యక్తి ఇంట్లో ఉంచుకోగల నగదు మొత్తాన్ని స్పష్టంగా పరిమితం చేయలేదు. చట్టంలోని సెక్షన్లు 68నుండి 69బీ వరకు వివరించినవిధంగా వివరించలేని ఆదాయంగా వర్గీకరించబడకుండా ఉండటానికి ఏదైనా గణనీయమైన మొత్తాన్ని సరిగ్గా నమోదు చేయాలి.



# మహిళా టెక్కీలకు సవాళ్లు

**ముంబై, మార్చి 30:** కాంట్రాక్టు ప్రాతిపదికన టెక్నాలజీ ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, వారు ఎక్కువగా ఎంట్రీ స్థాయికే పరిమితమవుతున్నారే తప్ప కెరీయర్‌లో పెద్దగా ముందుకెళ్లలేకపోతు న్నారు. అలాగే పురుషులతో పోలిస్తే వేతనా ల్లోనూ వ్యత్యాసాలు ఉంటున్నాయి. టీమ్‌లీజ్ డిజిటల్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యా యి. దీని ప్రకారం డిజిటల్ మౌలిక సదు పాయలు మెరుగుపడడం, రిమోట్ వర్క్ అవకాశాలు, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే (డిఇఐ' విధానాలు గత నాలుగేళ్లలో మహిళా టెకీల సంఖ్య పెరగడానికి దోహదపడ్డాయి. 2020లో కాంట్రాక్టు టెక్ ఉద్యోగాల్లో మహిళల సంఖ్య 9.51 శాతంగా ఉండగా, 2024లో ఇది 27.97శాతానికి పెరిగింది. ఐటి సర్వీసుల రంగంలో మహిళా సిబ్బంది వాటా 7.8శాతం నుంచి 21.2 శాతానికి పెరిగింది. అయితే ఇది చెప్పుకోదగ్గ స్థాయిలో కెరియర్ పురోగతికి దారితీయడంలేదు. మధ్యస్థాయి ఉద్యోగాల్లో మహిళల ప్రాతినిధ్యం 4.13శాతం నుంచి 8.93శాతానికి మాత్రమే పెరగడం ఇందుకు నిదర్శనం. ఎంట్రీ స్థాయిని దాటి పురోగమించేందుకు మహిళలకు గణనీయంగా అవరోధాలు ఉండడాన్ని ఈ గణాంకాలు సూచిస్తున్నట్లు నివేదిక వివరించింది. 2020-2024 మధ్య టీమ్‌లీజ్ డిజిట్ టెక్ కాంట్రాక్ట్ సిబ్బందిలోని 13వేల మంది అసోసియేట్స్ గణాంకాల విశ్లేషణ ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. వేతనాల విషయానికి వస్తే పురుషులు, మహిళల మధ్య ఎంట్రీ స్థాయి కొలువుల్లో 6శాతం, మధ్యస్థాయి ఉద్యోగాల్లో 19శాతం వరకు వ్యత్యాసం ఉంటోంది. అయితే సీనియర్ స్థాయిలో మాత్రం 13శాతంగా ఉంటోంది. 'కాంట్రాక్ట్ టెక్ ఉద్యోగాల్లో మహిళల సంఖ్య పెరుగుతుండడం హర్షణీయమే అయినప్పటికీ, లింగ సమానత సాధించాలంటే నియామకాల పరిధికి మించి బహుముఖ విధానాలను అమలు చేయాల్సిన అవసరంఉంది. లీడర్‌షిప్ స్థానాల్లో మహిళలకు ప్రాతినిధ్యం అంతగాలేకపోవడం, పురుషులతో పోలిస్తే వేతనాల మధ్య వ్యత్యాసాలు అలాగే కొనసాగుతుండడమనేది వ్యవస్థలో దీర్ఘకాలిక మార్పులను చేయాల్సిన ఆవశ్యకతను సూచిస్తుంది. మహిళలు ఉద్యోగాల్లో చేరడమే కాకుండా, కెరియర్‌లో పురోగమించేందుకు, సారథ్య బాధ్యతల్లో రాణించేందుకు అవసరమైన పరిస్థితులను కల్పించే దిశగా కంపెనీలు కృషి చేయాలి' అని టీమ్‌లీజ్ తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.